Published from Vijayawada
PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విజయవాడ VIJAYAWADA | సంపుటి : 15 Vol.No : 15 | సంచిక : 183 Issue No : 183 | బుధవారం Wednesday | అక్టోబర్ 28, 2026 28 OCTOBER 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## గొడ్డలి పార్టీది తీవ్రవాదుల్లా
# హిట్ అండ్ రన్ విధానం

- క్రిమినలైజేషన్, లిటిగేషన్, ఫాల్స్ ప్రాపగేషన్ వారి సిద్ధాంతం
- వైసీపీ హింసను వదిలి జనజీవన స్రవంతిలో కలవాలి
- ట్రిపుల్ ఇంజన్ సర్కారుతోనే అభివృద్ధిలో వేగం
- కూటమి ఉమ్మడి నిర్ణయంతోనే స్థానిక సీట్ల సర్దుబాటు
- కూటమి అగ్రనేతల మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గొడ్డలి పార్టీ సహించలేకపోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడ్డుకోవటం ద్వారా రాష్ట్రాభివృద్ధిని నిరోధించటమే ఆ పార్టీ వైఖరి అని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి చెడులను విశ్లేషించి ఓటు వేయాలని... గడచిన రెండున్నరేళ్లలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని గుర్తించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సీఎం క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ లతో కలిసి సంయుక్తంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. దీనిపై సీఎం మాట్లాడుతూ.."గత పాలకులు విధ్వంసంతోనే పాలన చేశారు.కూటమిగా ఏర్పడి గత ప్రజా కంటక పాలనను అంతమొందించాం. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించే బాధ్యతను ప్రజలు మాకు అప్పగించారు.




ఎల్ నినో కరువు పరిస్థితుల్లోనూ ఎక్కడా అభివృద్ధి ఆగిపోకుండా చర్యలు తీసుకున్నాం. ఇప్పుడు అర్నబ్ తుఫాను లాంటి ప్రకృతి విపత్తు వచ్చింది. సమర్ధంగా ఎదుర్కోనేలా యంత్రాంగాన్ని సిద్ధం చేశాం. రాష్ట్ర అభివృద్ధి కోసమే నిరంతరం తపన పడుతున్నాం. స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని రాష్ట్ర ప్రజలను కోరుతున్నాను. పట్టణ ప్రాంత స్థానిక సంస్థల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. బటన్ నొక్కుతున్నాం గుంతలు పూడ్చలేమని గత పాలకులు చెప్పారు. ఇప్పుడు మేం సంక్షేమం అందిస్తున్నాం...

2 పేజీలో..



# అర్ణబ్ ఎఫెక్ట్..

- ఉత్తరాంధ్రలో పూర్తిగా మారిన వాతావరణం
- పశ్చిమమధ్య బంగాళాఖాతంలో బలపడిన 'అర్ణబ్' తుపాను
- గంటకు 20 కి.మీ వేగంతో ఏపీ తీరం వైపు వేగంగా కదులుతున్న అతి తీవ్ర తుపాను
- నేడు ఉదయం బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే అవకాశం
- తీరం దాటే సమయంలో గంటకు 125-135 కి.మీ. వేగంతో గాలులు
- కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాల హెచ్చరిక

2 పేజీలో..



## నా వాళ్లపై చేయి వేస్తే నాపై వేసినట్లే - ఇక్కడే ఉంటా,
# ఎవరొస్తారో రండి

## వైఎస్ జగన్ హెచ్చరిక

- పులివెందులలోనే ఓటేస్తా, కాలర్ ఎగరేసి చెప్తున్నా ఖబర్దార్
- రిటైరై సప్త సముద్రాలు దాటినా వదిలిపెట్టను
- పులివెందులలో మోగించే మోత రాష్ట్రమంతా వినిపించాలి
- నాయకులకు,కార్యకర్తలకు జగన్ పిలుపు

ప్రజాభూమి, పులివెందుల :

పులివెందుల రెండు రోజుల పర్యటనలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం పులివెందులకు చేరుకున్నారు. హెలిప్యాడ్ నుండి ఆడిటోరియంకు చేరుకుని నాయకులు, కార్యకర్తల ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ - మీరు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు, నా వాళ్లపై చేయి వేస్తే నాపై వేసినట్లే, పులివెందులలోనే ఉంటా, ఎవరొస్తారో రండి తేల్చుకుందాం అంటూ సవాల్ విసిరారు. తన పార్టీ కార్యకర్తపై దెబ్బ పడితే చూస్తూ ఊరుకోనని, మీ మీద పడ్డ దెబ్బను మీ అన్న చూస్తూ ఊరుకోడని స్పష్టం చేశారు.

- మిగతా 2లో..



## దశరథ బాబుతోనే మంగళగిరి
# దశ మారనుందా..!

- ప్రజాసేవే అతని ఊపిరి
- పేద ప్రజలకు అండగా ఉండడమే అతని ఆశయం
- టీడీపీ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మకం
- ప్రతిపక్ష పార్టీల నుంచి పిలుపు ఉన్నా..
- శ్వాస ఉన్నంత వరకు టీడీపీ పార్టీతోనే అంటూ..
- టీడీపీ జెండానే అతని అజెండా అంటూ..
- రాజధాని ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలని ఆశతో..
- అధిష్టానం ఆశీస్సులే తరువాయి..
- అన్ని ప్రణాళికలు సిద్ధంగా ఉంచుకుని..
- ఎన్నికల గడువు కోసం గడియలు లెక్కిస్తూ..
- గుండెల్లో గుబులు లేకుండా..గెలుపుపై గురిపెట్టి..
- దశరధునికి దండ,అండ లభిస్తుందా..

ప్రజాభూమి ప్రతినిధి అమరావతి: దశరథ బాబు తోనే మంగళగిరి దిశ దశ తిరగబోతుందా అంటే అవుననే సంకేతాలు వినిపిస్తున్నాయి ఆ ప్రాంతంలో. నవ్యాంధ్ర ప్రదేశ్ రాజధాని ప్రాంతంకు అనుసంధానం గా ఉన్న మంగళగిరి కి జరగబోవు మున్సిపల్ ఎన్నికలలో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గా తెలుగు దేశం పార్టీ నుండి ఆశావాహుల్లో రామావత్ దశరథబాబు మొదటి స్థానం లో ఉన్నారు.

2 లో

## కూటమికి ఓటెందుకు
# వేయాలి?

- రెండున్నరేళ్ల వెన్నుపోటు పాలనతో ప్రజలను వంచించారు
- మాజీ మంత్రి పేర్ని నాని ధ్వజం




ప్రజాభూమి మచిలీపట్నం ప్రతినిధి : రెండున్నరేళ్ల కూటమి పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వంచించారని, ఇలాంటి పాలనను చూసిన తర్వాత కూడా ప్రజలు కూటమి పార్టీలకు ఎందుకు ఓటు వేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని నాని ప్రశ్నించారు.

- మిగతా 2లో..

# రసవత్తర పోటీలో 'రాణి' ఎవరో?







ప్రజాభూమి, కృష్ణా బ్యూరో : మచిలీపట్నం నగర పాలక సంస్థకు నవంబరు ఒకటవ తేదీన జరగబోయే మేయర్ పదవికోసం ఐదుగురు మహిళలు పోటీ పడుతున్నారు. మేయర్ పదవిని ఎన్నికల సంఘం బీసీ మహిళకు కేటాయించింది. మేయర్ పదవికోసం 12 మంది నామినేషన్లు వేయగా అందులో ఏడుగురు తమ నామినేషన్లను ఉపసంహరించుకోగా, పోటీలో ఐదుగురు ఉన్నారు. కూటమికి చెందిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు ఒక్కటై చివరకు తెలుగుదేశం పార్టీకి చెందిన అబ్దుల్ అబీదాను మేయర్ అభ్యర్థిగా పోటీ చేయడానికి ఎంపిక చేశారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిగా లంకా జ్యోతి, కాంగ్రెసు అభ్యర్థినిగా షేక్ రహీమున్నీసా, స్వతంత్ర అభ్యర్థినులుగా అక్తర్ జమానీబేగం, షేక్ ఫాయిజున్నీసా పోటీ చేస్తున్నారు. జనసేన, బీజేపీ పార్టీలు తెలుగుదేశం పార్టీ మేయర్ అభ్యర్థిని బలపరుస్తూ ముమ్మరంగా ప్రచారం చేస్తున్నాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇతర ఏ పార్టీలతోనూ పొత్తు పెట్టుకోలేదు. ఒంటరిగానే ప్రచారం చేస్తోంది. అలాగే కాంగ్రెస్ పార్టీ కూడా ఒంటరిగానే పోటీ చేస్తోంది.అర్ధబలం, అంగబలం వున్న కూటమికి చెందిన తెలుగుదేశం పార్టీ ఆ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో నగరంలో వున్న 60 డివిజన్లలో పోటీ చేస్తున్న డివిజన్ అభ్యర్థులతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తున్నారు. అరవై డివిజన్లలో వందలాది మంది జెండాలు చేబూని ప్రచారం చేస్తున్నారు. మైకుల హోరు ఒక పక్కన, మరో పక్కన ప్రచార నినాదాలతో నగరం మారుమ్రోగుతోంది. ఒక విధంగా ప్రచారంలో కూటమి ముందు వుంది. వాహనాలు, ఆటోలు, రిక్షాలకు ఫ్లెక్సీలు, బ్యానర్లను అలంకరించినవి ఇంటింటికీ తిరుగుతున్నాయి. తెలుగుదేశం పార్టీ మేయర్ అభ్యర్థి అయిన అబ్దుల్ అబీదాతోపాటు మంత్రి

2 పేజీలో..

## ఎన్నికల ఖర్చుకు
# 'తగ్గేదేలే!'

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం : నవంబర్ 1వ తేదీన మచిలీపట్నం నగరపాలక సంస్థకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలలో కూటమి మేయర్ అభ్యర్థినిగా తెలుగుదేశం పార్టీకి చెందిన అబ్దుల్ అబీదా బేగం పోటీ చేస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థినిగా లంకా జ్యోతి, కాంగ్రెస్ అభ్యర్థినిగా షేక్ రహీమున్నీసాతోపాటు మరో ఇద్దరు ఇండిపెండెంట్లు పోటీ చేస్తున్నారు. ఈసారి నగరంలో పోటీ రసవత్తరంగా సాగుతోంది. దీనితోపాటు కార్పొరేటర్లుగా కూటమి చెందిన అభ్యర్థులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు, కాంగ్రెస్ పార్టీకి చెందినవారు.

- విజయమే లక్ష్యం
- పోటాపోటీగా అభ్యర్థుల ప్రచారం







కార్పొరేటర్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న వారంతా తమ గెలుపుకోసం అవిశ్రాంతంగా ప్రచారం చేస్తున్నారు. 60 డివిజన్లలో ఉన్న ఓటర్ల లిస్టులను ఆయా డివిజన్లలో ఉన్న ఓటర్లు విస్తృతంగా పరిశీలిస్తున్నారు. అయితే పలువురు ఓటర్లు నగరంలో కాకుండా ఇతర ప్రాంతాలలో ఉంటున్నారని తెలుసుకుంటూ వారి చిరునామాలను, సెల్‌ఫోన్ నెంబర్లను సేకరిస్తున్నారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న వారిని పోటీ చేస్తున్న అభ్యర్థులు స్వయంగా ఫోన్లు చేసి తమని తాము పరిచయం చేసుకొని తాము ఫలానా డివిజన్ నుంచి పోటీ చేస్తున్నామని, ఆయా డివిజన్‌లలోని ఓటర్ల లిస్టులో మీ పేరు ఉంది కనుక ఎన్ని పనులు ఉన్నా ఎన్నికల రోజున అనగా నవంబర్ 1వ తేదీనాటికి మచిలీపట్నం వచ్చి తప్పక ఓటు వేయవలసిందిగా

2 పేజీలో..

## నా వాళ్లపై చేయి వేస్తే నాపై వేసినట్లే - ఇక్కడే ఉంటా, ఎవరొస్తారో రండి

**పోలీసులపై ఫైర్ అయిన జగన్ :** రక్షకులుగా ఉండాల్సిన పోలీసులే దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్లకు వెళ్తున్న వైకాపా నాయకులను అడ్డుకోవడం, లాఠీచార్జ్ చేయడం, భాష్పవాయువు ప్రయోగించడం, ఏకే-47తో 37 రౌండ్లు కాల్పులు జరపడం దారుణమన్నారు. ఈ కాల్పుల్లో రామిరెడ్డిపల్లెకు చెందిన వ్యక్తికి, హాఫీజ్ అనే వ్యక్తికి గాయాలయ్యాయన్నారు. 924 మందిపై 307 కేసులు పెట్టి ఎన్నికల రోజు ఊర్లో లేకుండా చేయాలని చూడటం ఏంటని ప్రశ్నించారు. టోపీపై ఉన్న మూడు సింహాలను చూసి డ్యూటీ చేయండి, మీరు డ్యూటీ చేసేది చంద్రబాబు కోసం కాదు, ప్రజాస్వామ్యం కోసం చేయండి అని పోలీసులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. అన్యాయం చేసిన ఏ అధికారినైనా రిటైరైనా, సప్త సముద్రాల అవతల ఉన్నా వదిలిపెట్టనని, మా సమయం వచ్చినప్పుడు వడ్డీతో సహా చెల్లిస్తానని హెచ్చరించారు.

**పులివెందులలోనే ఉంటా :** మున్సిపల్ ఎన్నికల రోజున ఓటు వేసేందుకు తాను పులివెందులలోనే ఉంటానని, చొక్కా మడత వేసి చెబుతున్నానని, ప్రజలు తమ ఓటును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పులివెందులలో కొట్టే దెబ్బకు రాష్ట్రమంతా సౌండ్ రావాలని, ఇక్కడ మోగించిన మోత రాష్ట్రమంతా వినిపించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పులివెం దుల చైర్మన్ అభ్యర్థిగా వైఎస్ ప్రమీలమ్మను, 20 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులను, జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినా కలెక్టర్, ఎస్పీలో మార్పు రాలేదని, వైకాపా పుట్టింది కష్టాల్లోనే, పెరిగింది కష్టాల్లోనేనని, మీరు తోడుగా నిలబడ్డారు కాబట్టే నేను సీఎం అయ్యానని జగన్ అన్నారు. వచ్చే ఏడాది సెప్టెంబర్లో తన పాదయాత్ర ప్రారంభమవుతుంద ని, 2029లో జగన్ 2.0 వస్తుందని, ఈ ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకలించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని జగన్ ధీమా వ్యక్తం చేశారు.

## కూటమికి ఓటెందుకు వేయాలి?

మచిలీపట్నంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 143 హామీల్లో ఎన్ని అమలు చేశారో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం, అందుకు విరుద్ధంగా ధరలు పెంచి సామాన్యులపై భారం మోపిందని పేర్ని నాని విమర్శించారు. బియ్యం, కందిపప్పు, చింతపండు వంటి నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరగడంతో పేద, మధ్యతరగతి ప్రజలు జీవనం సాగించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచలేదని చంద్రబాబు చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని ఆరోపించారు. విద్యుత్ ఛార్జీల విషయంలో ట్రూ అప్, ట్రూ డౌన్ పేర్లతో ప్రజలకు వాస్తవాలు తెలియకుండా చేస్తున్నారని విమర్శించారు. ఆడబిడ్డలకు నెలకు రూ. 1,500, 50 ఏళ్లు దాటిన బీసీ, మైనారిటీలకు నెలకు రూ. 4,000 పింఛన్, నిరుద్యోగులకు నెలకు రూ. 3,000 భృతి వంటి హామీలను ఎందుకు అమలు చేయలేదని పేర్ని నాని ప్రశ్నించారు. మత్స్యకారులకు ఇచ్చిన హామీల పరిస్థితి ఏమిటని నిలదీశారు. కొత్త పింఛన్లు మంజూరు చేయకపోగా, ఏడు లక్షల పింఛన్లను తొలగించారని ఆరోపించారు. సుమారు రూ. 4 లక్షల కోట్ల అప్పులు చేసిన ప్రభుత్వం, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఆక్సిజన్ అందించామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, వారికే విచక్షణ లేదని మాట్లాడటం సరికాదని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి రూ. 1.50 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెబుతున్న కూటమి ప్రభుత్వం, ఆ నిధులతో ఏ గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టిందో వివరించాలని పేర్ని నాని డిమాండ్ చేశారు. కనీసం జాతీయ పండుగల సందర్భంగా జెండా ఎగురవేయడానికి కూడా పంచాయతీలకు నిధులు అందించని పరిస్థితి నెలకొందని విమర్శించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు, రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి పంచాయతీలకు రావాల్సిన వాటాను ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. గ్రామాలకు నిధులు కేటాయించకుండా పల్లెలను ఎలా అభివృద్ధి చేస్తారని నిలదీశారు. చెత్త నిర్వహణ, చెత్త పన్ను, ఇంటి పన్నుల పేరుతో ప్రజలపై అదనపు భారం మోపుతున్నారని ఆరోపించారు. చెత్త నిర్వహణకు సంబంధించిన ఒప్పందాలు, కాంట్రాక్టులు, నిధుల వినియోగంపై ప్రభుత్వం పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మారిన తర్వాత ప్రజాధనం ఖర్చు చేసిన ప్రతి అంశంపై లెక్కలు తేలుస్తామని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ బలహీనంగా ఉందని ఒకవైపు చెబుతున్న కూటమి నాయకులు, మరోవైపు తమ పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడానికి వెళ్తే ఎందుకు అడ్డుకుంటున్నారని పేర్ని నాని ప్రశ్నించారు. అభ్యర్థులను బెదిరించడం, నామినేషన్ల ప్రక్రియకు ఆటంకాలు కలిగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ప్రతి అభ్యర్థికి ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉందని, ఆ హక్కును కాలరాసే ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరారు. నామినేషన్ల సందర్భంగా చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్న ఘటనలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహిస్తున్న ప్రభుత్వం, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లకు ప్రత్యక్ష ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత ఉండాలని, అన్ని పార్టీల అభ్యర్థులకు సమాన అవకాశాలు కల్పించాలని కోరారు. సీట్ల పంపకాల్లో జనసేన కార్యకర్తలే ప్రతిసారీ త్యాగాలు చేయాల్సి వస్తోందని పేర్ని నాని విమర్శించారు. పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు కల్పించడంలో పవన్ కళ్యాణ్ విఫలమయ్యారని ఆరోపించారు. అర్నాబ్ తుపాను కారణంగా అభ్యర్థులను సరిగ్గా ఎంపిక చేయలేకపోయానని పవన్ కళ్యాణ్ చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. అభ్యర్థుల ఎంపికలోనే సరైన నిర్ణయాలు తీసుకోలేకపోతే పార్టీని, కార్యకర్తలను ఎలా నడిపిస్తారని ప్రశ్నించారు. కూటమి ఎమ్మెల్యేల పనితీరు, వారి వ్యవహారశైలిపై కూడా ఆయన విమర్శలు చేశారు. రాష్ట్రంలో వైద్య సదుపాయాలు, ప్రజలకు అందుతున్న సేవలు, ప్రభుత్వ పాలనపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు.

**ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే**

రెండున్నరేళ్ల పాలనలో అమలు చేసిన హామీలు, చేపట్టిన అభివృద్ధి పనులు, ఖర్చు చేసిన నిధులపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మాధవ్ ప్రజలకు స్పష్టమైన వివరాలు వెల్లడించాలని పేర్ని నాని డిమాండ్ చేశారు. ధరల పెరుగుదల, సంక్షేమ పథకాల అమలు, పంచాయతీలకు నిధుల కేటాయింపు, స్థానిక సంస్థల ఎన్నికల్లో పారదర్శకత వంటి అంశాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, రాష్ట్రంలో అభివృద్ధి అద్భుతంగా జరుగుతోందని ప్రచారం చేసుకోవడం సమంజసం కాదని విమర్శించారు. కూటమి పాలనపై ప్రజలు తమ విజ్ఞతతో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని పేర్ని నాని విజ్ఞప్తి చేశారు.

## గొడ్డలి పార్టీది తీవ్రవాదుల్లా హిట్ అండ్ రన్ విధానం

అభివృద్ధి చేసి చూపిస్తున్నాం. సాగునీటి ప్రాజెక్టుల నుంచి డేటా సెంటర్ల వరకూ అభివృద్ధి కనిపిస్తోంది. విశాఖ ఎకనామిక్ రీజియన్, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లుగా 3 ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం. గ్రీన్ ఎనర్జీ కారిడార్ కింద రూ. 27 వేల కోట్లతో మరో ప్రాజెక్టు రాష్ట్రానికి వచ్చింది. గత పాలకులు గోదావరిలో ముంచేసిన పోలవరం ప్రాజెక్టును వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేస్తాం. రెండేళ్లలో ప్రతీ రంగంలోనూ మార్పు తీసుకువచ్చాం. ప్రతీ కుటుంబానికీ న్యాయం చేస్తున్నాం."అని ముఖ్యమంత్రి అన్నారు.

**లిటిగేషన్లే ఆ పార్టీ రాజకీయం**

స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ వ్యవహరిస్తున్న తీరుపై ముఖ్యమంత్రి తీవ్రస్థాయి విమర్శలు చేశారు. గొడ్డలి పార్టీ నేతలు హింసా విధానాన్ని విడనాడి జనజీవన స్రవంతిలో కలవాలని సూచించారు. సీఎం మాట్లాడుతూ.." రాష్ట్రాన్ని ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా గొడ్డలి పార్టీ వ్యవహరిస్తోంది. రాజకీయ పార్టీకి ఉండాల్సిన తీరుగా వైసీపీ వ్యవహరించటం లేదు. ఆ పార్టీ మంచిని చూడలేక పోతోంది. అభివృద్ధిని సహించలేకపోతోంది. ఎన్నికలు జరగటం ఆ పార్టీకి ఇష్టం లేదు. ఎట్టి పరిస్థితుల్లో ఈ ఎన్నికలు జరగనీయకుండా చూడాలనేది గొడ్డలి పార్టీ ఆలోచన. ఎన్నికలు ఆపడానికి 62 పిటిషన్లు దాఖలు చేశారు. సర్ పైనా, డీలిమిటేషన్, బీసీ రిజర్వేషన్లపైనా కోర్టులకు ఎక్కారు. ఇప్పుడు ఎన్నికలు జరగకపోతే ఆర్థిక సంఘం నిధులు ఆగిపోతాయి. స్థానిక సంస్థలు అభివృద్ధి కావటం ఆ పార్టీకి ఇష్టం లేదు. హింసాత్మక ఘటనలు సృష్టించారు. బెంగుళూరు నుంచి వచ్చి హిట్ అండ్ రన్ తరహాలో వ్యవహరిస్తున్నారు. తీవ్రవాదుల తరహాలో హిట్ అండ్ రన్ చేస్తున్నారు. గొడ్డలి పార్టీ సిద్ధాంతం క్రిమినలైజేషన్, లిటిగేషన్, ఫేక్ ప్రాపగాండా. మా సిద్ధాంతం సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన, సేవా భావం. మా ప్రభుత్వ సహనాన్ని, సంయమనాన్ని కూడా గొడ్డలి పార్టీ దుర్వినియోగం చేస్తోంది. వాళ్ల కుటుంబంలోనూ సంక్షోభాన్ని సృష్టించుకున్నారు. ఆస్తుల కోసం సొంత చెల్లెల్ని, తల్లిని మోసం చేస్తున్నారు. అతని



ఆలోచన ప్యాలస్ కోసం, మా ఆలోచన, మా తపన ప్రజలు పేదల కోసం. గొడ్డలి పార్టీ సృష్టించే అడ్డంకులు సమర్థంగా దాటుకుని ముందుకెళ్తాం."అని ముఖ్యమంత్రి వివరించారు.

**రెండున్నరేళ్ల కష్టాన్ని గుర్తించి గెలిపించండి**

"రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలయ్యాయి. ఎంపీటీసీలకు 46 వేల పైచిలుకు నామినేషన్లు, జెడ్పీటీసీలకు 4,700 పైచిలుకు నామినేషన్లు వచ్చాయి. కూటమిగా ఐక్యంగా కలిసి ముందుకు వెళ్తున్నాం. ప్రజల సంక్షేమం, అభివృద్ధి విషయంలో మేం ఎక్కడా రాజీ పడటం లేదు. అన్ని ప్రాంతాలు, ప్రజలందరికీ న్యాయం జరగాలన్నదే మా మూడు పార్టీల లక్ష్యం. 2024లో చారిత్రాత్మక మద్దతు ఇచ్చినట్టే... మా రెండున్నరేళ్ల కష్టాన్ని గుర్తించి ఆశీర్వదించాలని ప్రజల్ని కోరుతున్నాను. ప్రజల ఓటు మాకు నూతన శక్తిని, సంకల్పాన్ని ఇస్తుంది. స్థానిక సంస్థల్లో ప్రతీ అంశాన్ని బేరీజు వేసుకుని కూటమి సంకీర్ణ ధర్మాన్ని దృష్టిలో ఉంచుకునే సీట్లు ఇచ్చాం. బీఫాం ఇచ్చిన అభ్యర్థులకే కూటమి నేతలు సహకరించాలని అందరినీ కోరుతున్నాం. ఈ స్థాయిలో ఎన్నికల కసరత్తు గతంలో ఎప్పుడూ చేయలేదు. మూడు పార్టీలు సంయుక్తంగా తీసుకున్న నిర్ణయం ఇది. జనాభా దామాషా ప్రకారం సోషల్ రీ ఇంజనీరింగ్ ఆధారంగానే సీట్ల కేటాయింపు జరిగింది. సవాళ్లు, అడ్డంకులు దాటుకుని కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. సీట్ల సర్దుబాటుపై తాను, పవన్ కళ్యాణ్ ఎన్నడూ చేయనంత కసరత్తు చేశాం. ఎంపీటీసీల స్థాయిలో సీట్ల సర్దుబాటు... అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాం. ఇక స్థానిక సంస్థల్లోనూ కూటమి గెలుపు ద్వారా ట్రిపుల్ ఇంజన్ స్పీడ్ తో అభివృద్ధి చేస్తాం. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి మద్దతు పలికి ట్రెండ్ సెట్ చేయాలని ప్రజలను కోరుతున్నాను. ప్రస్తుతం స్థానిక సంస్థల్లో సీట్లు ఇవ్వలేని వాళ్లకు న్యాయం చేస్తాం. బీ-ఫాం ఇచ్చిన అభ్యర్థులనే గెలిపించాలి. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరించొద్దు."అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ఈవీఎంలపై ద్వంద్వ వైఖరి**

"రాజ్యాంగబద్ధమైన వ్యవస్థగా ఎన్నికల కమిషన్ ది ఎప్పుడూ ఒకే విధానం. సీఈసీ విషయంలో కొన్ని రాజకీయ పార్టీలు ద్వంద్వ వైఖరులు అనుసరిస్తున్నాయి. సర్ పై ఒకచోట ఒక వైఖరి, మరో చోట మరోవైఖరి అవలంభిస్తారా..? ఇప్పుడు ఆరోపణలు చేస్తున్న పార్టీలు... ఇదే ఈవీఎంలతోనే గెలిచాయి. కేంద్రంపైనా, రాష్ట్రాలపైనా బురద చల్లే ప్రయత్నం చేస్తారా..? దేశాభివృద్ధి కోసం రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏ నిరంతరం కృషి చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ గెలిచినప్పుడు ఈవీఎంలు కరెక్ట్... ఓడినప్పుడు అవి రాంగ్ అనడం... సరైనదేనా..? ఇదెక్కడి వైఖరి..? జాతీయ స్థాయిలో కొన్ని పార్టీలు వ్యవహరిస్తున్నట్టే... గొడ్డలి పార్టీ నేత తనకు అనుకూలంగా ఉన్నప్పుడు ఒకలా లేనప్పుడు మరోలా వ్యవహరిస్తున్నారు. ఒక వ్యక్తి వైఖరి వల్ల రాష్ట్రం ఎందుకు నష్టపోవాలి. రప్పరప్పా రాజకీయాలు చేసి ప్రజల్ని ఇబ్బందులు పెడతారా..? గతంలో రాజకీయాల్లోకి రౌడీలు వస్తే ప్రజలు గమనించే వారు. ఇప్పుడు రౌడీలే రాజకీయం చేస్తున్నారు. రాష్ట్రాన్ని, దేశాన్ని నిర్మించాలంటే మంచి సమర్థ నాయకత్వమే కావాలి. గత పాలకులు చేసిన అవకతవకల్ని సరిదిద్దటానికి మూడేళ్ల సమయం పట్టింది. ప్రజల పట్ల, రాష్ట్రాభివృద్ధి పట్ల మాది భయం కాదు బాధ్యత." అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

## రసవత్తర పోటీలో 'రాణి' ఎవరో?

కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, కొనకళ్ల జగన్నాథరావు, బండి రామకృష్ణ, ఎంపీ బాలశౌరి, పంతం వెంకట గజేంద్రరావులతోపాటు గోపు సత్యనారాయణ, కుంచే నానితోపాటు నగరానికి చెందిన నాయకులు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఆ ప్రచారంలో ఏ డివిజన్‌కు వెడితే ఆ డివిజన్‌కు చెందిన పోటీ చేసే తమ అభ్యర్థితోపాటు ప్రచారం చేస్తున్నారు. ఇక వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ మేయర్ అభ్యర్థి అయిన లంకా జ్యోతి సూరిబాబుతోపాటు ఆమె భర్త సూరిబాబు, మాజీ మంత్రి పేర్ని నాని, ఆయన కుమారుడు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)తోపాటు పలువురు మాజీ నాయకులు కూటమి ప్రచారానికి ఏ మాత్రం తగ్గకుండా నగరంలోని అన్ని డివిజన్లలో తమ డివిజన్ అభ్యర్థులతో కలిసి ఇంటింటికీ తిరిగి ఓట్లు తమకు వేసి ఆశీర్వదించవలసిందిగా ముకుళిత హస్తాలతో కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థినిగా షేక్ రహిమున్నీసా పోటీ చేస్తున్నా ఆమె ప్రచారం అంతంత మాత్రంగానే వుంది. ఆమె పోటీలో వున్నా ఎన్ని ఓట్లు రాబట్టుకుంటుందో చూడాలి? వాస్తవంగా మచిలీపట్నం నగరంలో కాంగ్రెస్ పార్టీకి బలం వుంది. కార్యకర్తలు, అభిమానులు వున్నారు. జిల్లాలో ఆ పార్టీని బలోపేతం చేసే నాయకత్వం అంతగా లేదు. ముఖ్యంగా ఆ పార్టీకి నిధుల కొరత వుంది. ఎన్నికల ఖర్చును భరించగలిగే స్తోమత వున్నట్లయితే గట్టి పోటీనే ఇవ్వగలదు.

మేయర్ అభ్యర్థులుగా మరో ఇద్దరు స్వతంత్రులుగా పోటీ చేస్తున్నారు. అక్తర్ జమానీబేగం, షేక్ ఫాయిజున్నీసా కూడా ముస్లింలు కావటం విశేషం. ఈ ఎన్నికలకు మేయర్‌గా నలుగురు ముస్లిం మహిళలు పోటీ చేస్తున్నారు. గనుక, కూటమి మేయర్ అభ్యర్థిగా ఉన్న తెలుగుదేశం పార్టీకి చెందిన అబ్దుల్ అబీదాకు ముస్లింలు ఏ మేరకు ఓటు వేస్తారో చూడాలి. ముస్లీం ఓట్లలో కొంత మేర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వున్నట్లు తెలుస్తున్నది! మచిలీపట్నం నగర పాలక సంస్థకు 60 డివిజన్లు వున్నాయి. ఆ డివిజన్లలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 60 మంది పోటీ చేస్తున్నారు. కూటమిలో మాత్రం తెలుగుదేశం పార్టీకి చెందిన వారు కార్పొరేటర్లుగా 40 మంది, జనసేనకు చెందిన వారు 18 మంది, బీజేపీకి చెందిన వారు ఇద్దరు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు 8 మంది, స్వతంత్రులు 13 మంది పోటీ చేస్తున్నారు. పోటీలో కూటమికి చెందిన వారు 7గురు రెబల్స్‌గా పోటీ చేస్తున్నట్లు తెలుస్తున్నది.

## అర్ణబ్ ఎఫెక్ట్..

**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** - పశ్చిమమధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్ణబ్' అతి తీవ్ర తుపాను ఆంధ్రప్రదేశ్ తీరం వైపు వేగంగా దూసుకొస్తోంది. గడిచిన 6 గంటల్లో గంటకు 20 కిలోమీటర్ల వేగంతో కదులుతున్న ఈ తుపాను, ప్రస్తుతం విశాఖపట్నానికి 170 కి.మీ., కాకినాడకు 180 కి.మీ., మచిలీపట్నానికి 270 కి.మీ., బాపట్లకు 350 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది. దీని ప్రభావంతో ఉత్తర కోస్తా జిల్లాల్లో వాతావరణం పూర్తిగా మారిపోయింది. 'అర్నబ్' ప్రభావంతో ఇప్పటికే శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, విశాఖ, అనకాపల్లి, కోనసీమ జిల్లాల్లో వర్షాలు ప్రారంభమయ్యాయి. ఈరోజు సాయంత్రం నుంచి పోలవరం, కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. తుపాను నేడు (బుధవారం) ఉదయానికి బాపట్ల-విశాఖపట్నం మధ్య, యానాంకు సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 125 నుంచి 135 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ మాట్లాడుతూ, "తుపాను తీరం దాటే సమయంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలి" అని సూచించారు. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. అధికార యంత్రాంగం సహాయక చర్యల కోసం సర్వసన్నద్ధంగా ఉంది.



## ఎన్నికల ఖర్చుకు 'తగ్గేదేలే!'


**మొదటి పేజీ తరువాయి**


అభ్యర్థిస్తున్నారు. అలా వచ్చినట్లయితే మీకు రైలు లేదా బస్సు టిక్కెట్లను రాను పోను బుక్‌చేసి రవాణా ఖర్చులతోపాటు ఇతర ఖర్చులు కూడా చెల్లిస్తామని లేదా ముందుగానే ఫోన్ పే ద్వారా పంపుతామని హామీ ఇస్తున్నారు. నగరంలో ఇది విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఆయా పార్టీలకు చెందిన పలువురు ప్రచారకర్తలు తమకు ఓటు వేస్తే ఇంత మొత్తం ఇస్తామని ప్రచారం చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఏది ఎలా వున్నా ఈ నగర పాలక సంస్థ ఎన్నికలలో ఒక్కొక్క డివిజన్‌లో 2,000 నుంచి 2,500 మంది వరకూ ఓటర్లు ఉన్నారు. గెలుపుపై దృష్టిపెట్టుకున్న పలువురు ఓటర్లను ఆకట్టుకోవడానికి ఓటుకు ఇంత అని ఘనంగా తాంబూలాలు ఇవ్వనున్నట్లు జోరుగా ప్రచారం కొనసాగుతోంది. అదే జరిగితే ఒక్కొక్క డివిజన్‌కి పోటీ చేస్తున్న ఆయా పార్టీల అభ్యర్థులకు ప్రచార ఖర్చులతోను, ఇతర ఖర్చులతోను 'అమ్యామ్యా' ఖర్చులు కలిపి దాదాపు 20 లక్షల రూపాయల పై వరకూ ఖర్చు అవుతుందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

మేయర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వారు ఆయా డివిజన్లలో పోటీ చేస్తున్న తమ పార్టీకి చెందిన కార్పొరేటర్ అభ్యర్థులకు ఎన్నికల ఖర్చు నిమిత్తం కనీసం 10 లక్షల రూపాయల వరకూ సాయం అందిస్తారని ప్రచారం జరుగుతోంది. కాగా పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ సామాజిక వర్గంలో ఆర్థికంగా స్థిరపడిన వారిదగ్గర నుంచే కాక తమకు అత్యంత సన్నిహితుల దగ్గర కూడా విరాళాల రూపంలో వసూలు చేస్తున్నారని వినికిడి. ఏది ఏమైనా పోటా పోటీగా జరుగుతున్న మచిలీపట్నం నగర పాలక సంస్థ ఎన్నికల్లో కూటమికి చెందిన, వైఎస్సార్‌సీపీకి చెందిన పార్టీలు ఎవరు అధికారంలోకి వస్తారో వేచి చూడాలి.!

## దశరథ బాబుతోనే మంగళగిరి దశ మారనుందా..!

ఉన్నత విద్యావంతుడు ఉపాధ్యాయ వృత్తి నుంచి గ్రూప్1లో మెరిట్ సాధించి ట్రెజరీ , రాష్ట్ర పోలీస్ కార్యాలయం,నేడు సమాచార ,పౌర సంబంధాల శాఖ లో అకౌంట్స్ డిపార్ట్ మెంట్ లో విశేష సేవలు అందిస్తున్న దశరథ బాబు ప్రజా సేవ కోసం,తన ఆశ శ్వాస,ద్యాస,తన పార్టీ టిడిపి యే ఊపిరి గా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని ఆదర్శంగా తీసుకుని యువ నాయకుడు భావి ముఖ్యమంత్రి నారా లోకేష్ ఆశయ సాధనలో అడుగులో అడుగులు వేస్తూ అన్ని వర్గాల ప్రజలే అభివృద్ధే నినాదంగా ముందుకు సాగుతున్న దశరథ బాబు ప్రజా సేవకు ఇక తన జీవితాన్ని అంకితం చేయాలని అనేక రకాల ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవడం జరుగుతుంది.

సమాజం లో నానాటికి పెరుగుతున్న ఆర్థిక అసమానతలపై చక్కటి భవిష్యత్ కార్యాచరణ కలిగి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఏమి చేస్తే బావి భారత పౌరులుగా, వెనుకబడిన తరగతులు ముందు కి దూసుకెళ్లి ఈ సమాజంలో అన్నింటిలో రాణిస్తారన్న విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉన్నారు రామావత్ దశరథ బాబు.తన రాజకీయ ప్రస్థానాన్ని ఎంతో ఉన్నతంగా ఉండాలని అనుకున్నా మొదట గా అంతర్జాతీయ స్థాయిలో నిర్మితం అవుతున్న రాజధాని అమరావతి లో తన తొలి అడుగు వేసి అమరావతి అభివృద్ధి లో భాగస్వామ్యం అయితే అదొక మైలురాయి గా చరిత్ర పుటల్లో లిఖించబడుతుందని ఆ తర్వాత వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే గా నిలబడి ఆపై లోకేష్ మంత్రివర్గంలో చోటు దక్కించుకుని రాష్ట్ర స్థాయిలో తన విశేష అనుభవంతో పేద ప్రజల ముఖ చిత్రాన్ని మార్చే అబ్దుతమైన వ్యూహ రచనలు చేసి పేదరికం లేని సమ సమాజ స్థాపన చేసి తన ఊపిరి ఉన్నంత వరకు టీడీపీ పార్టీతోనే ఉంటూ తుది శ్వాస విడవాలని దశరథ బాబు దృఢంగా నిశ్చయించుకున్నట్టు ఆయన అభిమాన సంఘం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.చూడాలి మరి దశరథ బాబు దశ ఎటు వైపు అడుగులు వేస్తుందో.



# ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు

**❖ ప్రజలు అధికారుల సూచనలు పాటించి జాగ్రత్తగా ఉండాలి**

**❖ కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ: అర్నబ్ తుపాను ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. తుపాను పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో కమాండ్ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మంగళవారం అర్నబ్ తుపాను ప్రభావంపై గౌరవ ముఖ్యమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన అనంతరం కలెక్టర్ లక్ష్మీశ సమన్వయ శాఖల అధికారులతో మాట్లాడారు. జిల్లా కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ సేవలందిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా విజయవాడ డివిజన్ (7569008425), తిరువూరు డివిజన్ (08673-251235), నందిగామ డివిజన్ (78930 53534)లోనూ కమాండ్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మండలస్థాయిలోనూ ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నంబర్లపై అవగాహన కల్పించాలని సూచించారు. తుపాను పరిస్థితులపై నిరంతరం నిఘా ఉంచుతూ, క్షేత్రస్థా యిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ చర్యలు తీసుకునేలా దిశానిర్దేశం చేశారు.



వర్షాలు, గాలుల ప్రభావంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుండా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకు న్నామని.. అయినా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలన్నారు. జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ తక్షణ స్పందనకు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.

# తుపాను నేపథ్యంలో ఎల్పీజీ గ్యాస్ సరఫరాపై ప్రత్యేక దృష్టి



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం అర్నబ్ తుపాను నేపథ్యంలో ప్రజలకు నిత్యావ సర సరుకులు, వంటగ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా సంబంధిత అధికా రులు ముం దస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా జిల్లా పౌరసరఫరాల అధికారి టి శివరామప్రసాద్ ఆధ్వర్యంలో ఎల్పీజీ గ్యాస్ డీలర్లు, పెట్రోల్ బంకుల యజమానులు, నిర్వాహకులతో సమీక్ష నిర్వహించారు.తుపాను ప్రభావంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా ఎల్పీజీ గ్యాస్ సరఫరా నిరంతరాయంగా కొనసాగించేలా చర్యలు చేపట్టాలని, వినియోగదారులకు అవసరమైన నిల్వలు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు.పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ నిల్వలు తగినంతగా ఉండేలా చూసుకోవాలని, ప్రజల అవసరాలకు అనుగు ణంగా నిరంతర సరఫరా జరిగేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. తుపాను కారణంగా సరఫరాలో అంతరాయం కలగకుండా ప్రత్యా మ్నాయ ఏర్పాట్లపై కూడా దృష్టి సారించాలని సూచించారు.అలాగే తుపాను సమయంలో ప్రజలకు నిత్యావసర సరుకుల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్యాస్ సరఫరా, పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడకుండా సంబంధిత సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచిం చారు. ఎల్పీజీ గ్యాస్ సరఫరాకు సంబంధించి ప్రజల్లో అనవసర ఆందోళనలు నెలకొనకుండా వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులకు సూచిం చారు.తుపాను నేపథ్యం లో రేషన్ బియ్యం పంపిణీకి కూడా ఆటంకం కలగకుండా చూడాల ని అధికారులు ఆదేశిం చారు. అవసరమైన మేరకు బియ్యం నిల్వలను అందుబాటులో ఉంచుతూ, ప్రజలకు సకాలంలో సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచిం చారు. జిల్లాలోని చౌకధరల దుకాణాలకు బియ్యం సరఫరా చేసే కేంద్రాలు, నిల్వ కేంద్రాల ద్వారా సరిపడా నిల్వలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశిం చారు. ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువులు, వంటగ్యాస్, ఇంధనం, రేషన్ బియ్యం అందుబాటులో ఉండేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# గెలుపే లక్ష్యంగా టీడీపీ ఎన్నికల ప్రచారం

## యర్రారెడ్డిపాలెంలో జోరుగా ప్రచారం.. సైకిల్ గుర్తుపై ఓటేయాలని అభ్యర్థుల విజ్ఞప్తి

అవనిగడ్డ కోడూరు, ప్రజాభూమి ప్రతినిధి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా మంగళవారం కోడూరు నాలుగో సెగ్మెంట్ పరిధిలోని యర్రారెడ్డిపాలెం గ్రామంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ప్రచారం నిర్వహించారు.టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి బొలిశెట్టి అరుణశ్రీ, ఎంపీటీసీ అభ్యర్థి పొనమాల లక్ష్మి గ్రామంలో పర్యటిస్తూ ఓటర్లను కలిసి తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు తమ అమూల్యమైన రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు.ఈ ప్రచార కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు అపికట్ల రవీంద్ర, కాగిత ప్రసాద్, పుతబోయిన శ్రీనివాసరావు, గోగినేని సోమశేఖర రావుతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ అభ్యర్థుల విజయానికి కృషి చేశారు.



# అనారోగ్యంతో ఉన్న ఉపాధ్యాయులను ఎన్నికల విధుల నుంచి మినహాయించాలి

**రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్.టి.యు)**

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం : ఎన్నికల విధుల్లో 60 ఏళ్లు దాటిన తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్న ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు కల్పించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్.టి.యు) కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి యు.వి. కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు కొమ్ము ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. ఎస్.టి.యు నాయకులు కలెక్టర్ డి.కె. బాలాజీని కలసి అనారోగ్యంతో ఉన్న ఉపాధ్యాయులను, 60 ఏళ్లు దాటిన ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.టి.యు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల శిక్షణా తరగతుల్లోనే వృద్ధులు, తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్న ఉపాధ్యాయుల నుంచి వినతులు స్వీకరించి మిన హా యింపు ఇవ్వాలన్నారు. ఎన్నికల విధుల్లో ఉపాధ్యాయులు, సిబ్బంది రెండు రాత్రుళ్లు, రెండు పగళ్లు కలసి పనిచేయాల్సి వస్తుందని పేర్కొన్నారు. నిరంతరాయంగా 48 గంటలు పని చేయడం 60 సంవత్సరములు దాటిన ఉపాధ్యాయులకు కష్టతరంగా ఉంటుందన్నారు.

పంచాయతీ ఎన్ని కల కౌంటింగ్ పూర్తయి ఎన్నికల సామగ్రిని అప్పగించి ఉపాధ్యాయులు ఇంటికి చేరేసరికి మరుస టి రోజు తెల్లవారుజాము అవుతుందన్నారు. కొన్ని సందర్భాల్లో మరుసటి రోజు మధ్యాహ్నం ఇంటికి చేరుతారన్నారు. ఎన్నికలు ముగిసిన మరుసటి రోజుకూడా ఎన్నికల విధుల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలని కోరారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బం దికి, ముఖ్యంగా మహిళా సిబ్బందికి కనీస వసతులు, టాయిలెట్ సౌకర్యం, విశ్రాంతి సౌకర్యం, అల్పాహారం, భోజన సౌకర్యాలు కల్పించేలా స్థానిక అధికారులకు ఆదేశాలివ్వాలని కోరారు. ఎన్నికల విధుల రెమ్యునరేషన్ చెల్లింపులో అసమానతలను తొలగించి జిల్లా ఎన్నికల సంఘం ఉత్తర్వుల ప్రకారం ఒకే విధంగా ఎన్నికల టి.ఏ డి.ఏలు చెల్లించేలా స్పష్టమైన ఆదేశాలు జారీచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.టి.యు రాష్ట్ర కౌన్సిలర్ కే.సతీష్‌బాబు, మచిలీపట్నం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.కిరణ్‌బాబు, ఎం.వీరబాబు, జిల్లా కౌన్సిలర్ జి. వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



# జోరుగా బీజేపీ నాయకుల ఇంటింటి ప్రచారం



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం: మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కూటమి తరపున 31వ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని యామిని శర్మ, బీజేపి జిల్లా అధ్యక్షులు తాతినేని శ్రీరామ్, జిల్లా/పట్టణ బీజేపీ నాయకులు పంతం వెంక ట గజేంద్రరావులు పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పోటీలో ఉన్న కూటమి అభ్యర్థులు మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబిదా, 31వ డివిజన్ బిజెపి (కూటమి) అభ్యర్థి పంతం వెంకట మహా లక్ష్మి గెలుపుకోసం 31వ డివిజన్‌లోని ప్రతి వీధి, ఇల్లు తిరుగుతూ స్థానిక ప్రజలను కలిసి, వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం మరి యు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకా లు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధే ధ్యేయంగా కూటమి అభ్యర్థులైన పంతం వెంకట మహాలక్ష్మి గారికి, మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబిదా కి ఓటు వేసి గెలిపించాలని నాయకులు ప్రజలను అభ్యర్థించారు.

## కూటమి తరపున ఇంటింటి ప్రచారంలో గోపు సత్యనారాయణ



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం: మ చిలీప ట్నం 20వ డివిజన్‌లో డోర్ టు డోర్ ప్రచారంలో కృష్ణ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ పాల్గొ న్నారు. మచిలీపట్నం నగరంలో కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ 20వ డివిజన్‌లో డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబీదా విజయాన్ని కాంక్షి స్తూ, 20వ డివిజన్ కూటమి కార్పొరేటర్ అభ్యర్థి లోగిశెట్టి భార్గవి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లోగిశెట్టి వెంకటస్వామితో పాటు పలువురు కూటమి నాయకులు పాల్గొని ప్రజలను కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఇరువురు అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు.

# ఆర్టీసీ పార్శిల్ బుకింగ్‌లో క్యూఆర్ కోడ్ సేవలు ప్రారంభం

**వేగవంతమైన సేవలందించేందుకు నూతన విధానం**




మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి ఆర్టీసీ లాజిస్టిక్స్ పార్శిల్, కొరియర్ సేవలను మరింత వేగవంతంగా, సులభతరంగా అందించేందుకు మచిలీపట్నం ఆర్టీసీ డిపోలోని పార్శిల్ కౌంటర్ వద్ద క్యూఆర్ కోడ్ సేవలను ప్రారంభించారు. కృష్ణా జిల్లా ప్రజా రవాణా అధికారి కె. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు, సూపరింటెండెంట్ జి. గోపాల్ ఆధ్వర్యంలో ఈ నూతన విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా వినియోగదారులకు క్యూఆర్ కోడ్ వినియోగ విధానంపై అవగాహన కల్పించారు. పార్శిల్ కౌంటర్ వద్ద ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ను తమ మొబైల్ ఫోన్‌తో స్కాన్ చేసి, పార్శిల్ పంపేవారి పేరు, చిరునామా, ఫోన్ నంబర్‌తో పాటు స్వీకరించేవారి వివరాలను స్వయంగా నమోదు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.వివరాల నమోదు పూర్తయిన అనంతరం 'కన్ఫర్మ్ బిజినెస్ బుకింగ్' బటన్‌ను నొక్కితే, నమోదు చేసిన వివరాలతో కూడిన కోడ్ నంబర్ వస్తుందని వివరించారు. పార్శిల్ బుకింగ్ కోసం కౌంటర్‌కు వచ్చినప్పుడు ఆ కోడ్ నంబర్‌ను చూపిస్తే, వివరాలను మళ్లీ నమోదు చేయాల్సిన అవసరం లేకుండా తక్కువ సమయంలో బుకింగ్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఈ విధానం ద్వారా వినియోగదారుల సమయం ఆదా కావడంతో పాటు పార్శిల్, కొరియర్ బుకింగ్ సేవలు మరింత సులభతరం కానున్నాయని అధికారులు తెలిపారు. ఆర్టీసీ అందిస్తున్న ఈ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విజయ క్రాంతి జూనియర్ కాలేజీ విద్యార్థికి ఉమ్మడి కృష్ణాజిల్లా హామ్మర్ త్రో క్రీడా విభాగం లో మొదటి స్థానం




ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఎస్ జి ఎఫ్ ఐ 19 ఇయర్స్ బాయ్స్ విభాగంలో హామ్మర్ త్రో క్రీడా విభాగం నందు ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయిలో మొదటి స్థానం లో విజయ క్రాంతి జూనియర్ కాలేజీ విద్యార్థి ధనికొండ దశరథ్ ఎంపిక అయ్యాడని కళాశాల ప్రిన్సిపాల్ దుట్టా శివ రామ ప్రసాద్ మరియు పి డి బెనర్జీ తెలియచేసారు. కాగా పశ్చిమ గోదావరి జిల్లా పెదవేగి లో స్టేట్ మీట్ లో పాల్గొనబోతున్న ధనికొండ దశరథ్ కు కళాశాల ప్రిన్సిపాల్ దుట్టా శివ రామ ప్రసాద్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లితండ్రులు శుభాకాంక్షలు తెలియచేసారు.

# కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా విక్కుర్తి జయలక్ష్మి ప్రచారం



ప్రజా భూమి ప్రతినిధి అవనిగడ్డ అవనిగడ్డ ఒకటో వార్డు, నాలుగో వార్డుల్లో మంగళ వారం అవనిగడ్డ మండల ఎన్డీఏ కూటమి పార్టీలు బలపరిచిన తెలు గు దేశం పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థిని విక్కుర్తి జయలక్ష్మి, ఆయా వార్డుల ఎంపీటీసీ అభ్యర్థులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వార్డుల్లోని పలు ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని, కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు. కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోకిరీలపై బ్రహ్మాస్త్రం పోక్సో చట్టం.. తస్మాత్ జాగ్రత్త!



**మైనర్లపై వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవు**

**మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ**

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి 18 ఏళ్లలోపు బాలికలను ఎలాంటి రూపంలో వేధించినా, లైంగిక నేరాల కు పాల్పడినా కఠిన చర్యలు తీసుకునేందుకు పోక్సో చట్టం (POCSO Act) ఒక శక్తివంతమైన చట్టమని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, న్యాయ వాది లంకిశెట్టి బాలాజీ అన్నారు. ఈ చట్టం కింద నేరం రుజువైతే నేర తీవ్రతను బట్టి కఠిన కారాగార శిక్షలు, జరిమానాలు విధించే అవకా శం ఉందని తెలిపారు. బాలికలపై లైంగిక నేరా లకు సంబంధించిన కేసుల విచారణ కోసం ప్రత్యేక న్యాయస్థానాలు, ప్రత్యేక పబ్లిక్ ప్రాసి క్యూటర్ల నియామకం వంటి ఏర్పాట్లు ఉన్నా యని వివరించారు. బాలికల భద్రత పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు.



వేమూరి వెంకటసుబ్బయ్య, కుదర వ ల్లి సీతారామయ్య, వేమూరి వెంకట రమేష్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం మచిలీపట్నంలోని షార్కీ బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు సుమారు రూ.40 వేల విలువైన నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ, తల్లిదండ్రుల ఆదరణకు దూరమైనవారు, నిరుపేద కుటుంబాలకు చెంది న విద్యార్థినులు అధికంగా ఉన్న వసతి గృహానికి ట్రస్ట్ తరపున దుస్తులు అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.వసతి గృహంలోని ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ఓ విద్యార్థినికి అవనిగడ్డ ఫైర్ ఆఫీసర్ సుధాకర్ తన జీతం నుంచి ఖర్చు చేస్తూ విద్యాభ్యాసానికి సహకారం అందించడం ప్రశంసనీయమని బాలాజీ పేర్కొన్నారు. విద్యా ర్థినులు అప్రమత్తంగా ఉం డాలని, ఎవరైనా వేధింపులకు పాల్పడినా, ఇతర ఇబ్బందులు ఎదురైనా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందిం చాలని సూచించారు. అపరిచితుల పట్ల జాగ్ర త్తగా ఉండటంతో పాటు సెల్‌ఫోన్లు, టెలివిజన్ వినియోగంలో సమయపాలన పాటిస్తూ చదువుపై దృష్టి సారించాలని హితవు పలికారు.

## పేద విద్యార్థులకు అండగా ట్రస్ట్

వేమూరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వేమూరి రమేష్ మాట్లాడుతూ, గాంధీ విద్యాలయం, మద ర్సా పాఠశాల, షార్కీ బాలికల వసతి గృహం లోని విద్యార్థులకు సుమారు రూ.40 వేల విలు వైన నూతన దుస్తులను అందజేస్తున్నట్లు తెలి పారు. ముఖ్యంగా పేద విద్యార్థుల చదువుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ, వారి అభ్యున్నతికి తమ ట్రస్ట్ కృషి చేస్తుందని వెల్లడించారు.వెలుగు ఫౌండేషన్ అధ్యక్షుడు చందమామ బాబు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి రోజూ దినపత్రిక చదవడాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. పుస్తక పఠనం, పత్రికల అధ్యయనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వేమూరి రత్నగిరి, మాజీ కౌన్సిలర్ బొక్క నాంచారయ్య, న్యాయవాది మాటూరి రాజేష్, నాగేశ్వరస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ధర్మరాజు, వసతి గృహ వార్డెన్ మణి మార్టిన్, కరస్పాండెంట్ మార్టిన్ లూథర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. తమకు నూతన దుస్తులు అంద జేసిన వేమూరి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులకు విద్యార్థినులు కృతజ్ఞతలు తెలిపారు.



# అక్టోబర్ 31న మోహన గుప్త దంపతులకు ఘన సన్మానం

ప్రజాభూమి ఏలూరు

గుప్తా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సాంస్కృతిక, సేవా, ఆధ్యాత్మిక, విద్యా రంగాల్లో విశేష సేవలందిస్తున్న మడుపల్లి మోహన గుప్త (ఎం.ఎం.గుప్తా) 82వ జన్మదినం సందర్భంగా ఆయనకు, ఆయనభార్య మల్లేశ్వరికి ఘన ఆత్మీయ సన్మానం నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమం అక్టోబర్ 31 ఏలూరులోని వై.ఎం.హెచ్.ఎ.(ఏసీ) హాలులో జరగనుంది. ఈ సందర్భంగా సన్మాన నిర్వహణ కమిటీ, భాగస్వామ్య సంస్థల ప్రతినిధుల



సమక్షంలో ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో 40కి పైగా కళా, సేవా, ఆధ్యాత్మిక, విద్యా సంస్థలు, వ్యాపార వాణిజ్య సంఘాల ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై చర్చించారు. ఈ సన్మాన మహోత్సవానికి ఏలూరు, పరిసర ప్రాంతాల ప్రజలు, కళాభిమానులు, వివిధ సంస్థల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వై.ఎం.హెచ్.ఏ.మేనేజ్మెంట్ కమిటీ ప్రధాన కార్యదర్శి కె.వి.సత్యనారాయణ, అధ్యక్షులు యర్రా సోమలింగేశ్వరరావు, కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షులు యిరదల ముద్దుకృష్ణ, గౌరవ అధ్యక్షులు వేణుగోపాల్ లునాని కోరారు.



కూటమి ఐక్యతే లక్ష్యంగా

## 22వ డివిజన్‌లో ఆత్మీయ సమావేశం

ప్రజాభూమి ఏలూరు

నగర అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే, జిల్లా టీడీపీ అధ్యక్షుడు బడేటి చంటి పిలుపునిచ్చారు. మంగళవారం ఏలూరులోని 22వ డివిజన్‌లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఆయన, జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడుకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. 22వ డివిజన్‌లో జనసేన పార్టీ తరఫున పోటీ చేస్తున్న ఈపిజర్ల గంగతో పాటు, నగర మేయర్ అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడు, 62 డివిజన్లలోని కూటమి అభ్యర్థులను గెలిపించాలని నాయకులు ప్రజలను కోరారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజా బాధ్యత, పారదర్శకత, సేవాభావంతో ఏలూరు నగర అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెదవేగి జెడ్పీటీసీ అభ్యర్థిగా

## చింతమనేని నవ్యశ్రీకి తొలి బి-ఫాం



ప్రజాభూమి ఏలూరు

జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ పెదవేగి జెడ్పీటీసీ కూటమి అభ్యర్థి చింతమనేని సాయి నవ్యశ్రీకి తొలి బి-ఫాం అందజేశారు. ఏలూరు ఎమ్మెల్యే, జిల్లా టీడీపీ అధ్యక్షుడు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) చేతుల మీదుగా ఆమె అధికారిక పత్రాన్ని స్వీకరించారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కుమార్తె అయిన నవ్యశ్రీకి ఈ సందర్భంగా బడేటి చంటి అభినందనలు తెలిపారు. పెదవేగి మండలంలో ఇప్పటికే ప్రచారం నిర్వహిస్తున్న ఆమెకు బి-ఫాం అందడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## వీరమ్మకుంట ఎంపీటీసీ స్థానం టీడీపీ కైవసం

- కర్రే ఆదిలక్ష్మి ఎన్నిక ఏకగ్రీవం



ప్రజాభూమి ప్రతినిధి పెదపాడు

ఏలూరు జిల్లా పెదపాడు మండలం వీరమ్మకుంట ఎంపీటీసీ స్థానం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కర్రే ఆదిలక్ష్మికి ఏకగ్రీవమైంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థితో పాటు, స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన మరో అభ్యర్థి కూడా తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో కర్రే ఆదిలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరమ్మకుంటలో టీడీపీకి ఏకగ్రీవ విజయం లభించింద. దీంతో తెలుగుదేశం వర్గీయులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## పెదవేగి జెడ్పీటీసీగా చింతమనేని నవ్యశ్రీ ఏకగ్రీవ ఎన్నిక



ప్రజాభూమి ఏలూరు

జిల్లా పెదవేగి జెడ్పీటీసీగా చింతమనేని నవ్య శ్రీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు అధికారిక డిక్లరేషన్ పత్రాన్ని జారీ చేశారు.

ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ చేతుల మీదుగా నవ్య శ్రీ ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు.

ఈ సందర్భంగా నవ్యశ్రీ వెంట ఆమె భర్త వంకినేని పృధ్వీ, సోదరుడు చింతమనేని ప్రేమ్‌తో పాటు కుటుంబ సభ్యులు, సన్నిహితులు, కూటమి నాయకులు ఉన్నారు. ప్రత్యర్థులు పోటీ నుంచి తప్పుకోవడంతో కూటమి అభ్యర్థిగా బరిలో నిలిచిన నవ్యశ్రీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

చింతమనేని కుటుంబానికి చెందిన మూడో తరం వారసురాలిగా నవ్యశ్రీ ఏకగ్రీవ ఎన్నిక కావడంతో కూటమి శ్రేణుల్లో సందడి నెలకొంది. ఈ పరిణామం ఏలూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పీఠం దిశగా మరో ముందడుగుగా రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది.

## జడ్పీటీసీ, 41 ఎంపీటీసీ కూటమి అభ్యర్థులను గెలిపించండి

- పాలకొల్లులో కూటమి అభ్యర్థులకు బి ఫారంలను అందజేసిన మంత్రి నిమ్మల, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు షరీఫ్

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు

జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలకొల్లు నియోజకవర్గంలోని 3 జడ్పీటీసీ, 41 ఎంపీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థులను ఏకపక్షంగా గెలిపించాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రజలను కోరారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలే ఎన్నికల్లో తమ అభ్యర్థుల విజయానికి బలమని ఆయన పేర్కొన్నారు. పాలకొల్లులోని మంత్రి కార్యాలయంలో సోమవారం టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎంఏ షరీఫ్‌తో కలిసి 3 జడ్పీటీసీ, 41 ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేయనున్న కూటమి అభ్యర్థులకు పార్టీ బీఫారాలను మంత్రి రామానాయుడు అందజేశారు. పాలకొల్లు మండలం నుంచి మేడిది ఉషారాణి, యలమంచిలి మండలం నుంచి కొడవటి నాగలక్ష్మి, పోడూరు మండలం నుంచి దాసరి మిస్సమ్మ, పాలకొల్లు ఎంపీపీగా అంగర వీరభద్ర కుమార్ (చిన్న), యలమంచిలి ఎంపీపీగా పీతల శ్రీనివాస్, తాళ్ల నాగరాజు, పోడూరు ఎంపీపీగా దొంగ ప్రసాద్ ల పేర్లను ప్రకటించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. పాలకొల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలిపేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టడంతోపాటు ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామని వివరించారు. వైసీపీ రఫా రఫ్ఫా అంటూ రక్తపాతం, రౌడీయిజం, కక్ష సాధింపులు, ప్రజలను భయపెట్టడం, అడ్డదారుల్లో అధికారంలోకి రావాలనుకోవడం గొడ్డలి పార్టీ జెండా, అజెండా అని తెలిపారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమి డబుల్ ఇంజన్ సర్కారు నడుస్తోందనీ, స్థానిక ఎన్నికల్లో కూడా కూటమి అభ్యర్థులను గెలిపించడం వల్ల ట్రిబుల్ ఇంజిన్ సర్కారు అవుతుందని మంత్రి తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గ అభివృద్ధి కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్నామని మంత్రి తెలిపారు. విశ్రాంతి తీసుకోకుండా ప్రభుత్వపరంగా నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. గత రెండేళ్లలో నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ. 1,245 కోట్ల నిధులు తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలంటే స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులనే గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షరీఫ్ తో టిడిపి నర్సాపురం ఇన్చార్జి పొత్తూరి రామరాజు, కూటమి నాయకులు పాముల రజిని కుమార్, కలిదిండి రామచంద్ర రాజు, మామిడి శెట్టి పెద్దిరాజు, శ్రీనివాసు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, బోనం చినబాబు, తులా రామలింగేశ్వరరావు, ఉన్నమట్ల కబర్ధి, ఎర్రంశెట్టి పద్మారావు , మేడిది డేవిడ్ జాన్ రాజు, కొడవటి వరబాబు, జడ్పిటిసి కూటమి అభ్యర్థులు ఉషారాణి, నాగలక్ష్మి, మిస్సమ్మ తదితరులు మాట్లాడారు.



## బీఫార్మ్ అందుకున్న ఎంపీపీ అభ్యర్థి తాళ్ల నాగరాజు

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం మేడపాడు ఎంపీటీసీ, కూటమి ఎంపీపీ అభ్యర్థి తాళ్ల నాగరాజు మంగళవారం రిటర్నింగ్ ఆఫీసర్ బి వెంకటరమణ నుంచి బీఫార్మ్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మామిడిశెట్టి పెద్దిరాజు, టిడిపి నాయకులు కడలి గోపాలరావు, ఆరుమెల్లి రామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తాను పెదలంక సర్పంచిగా మూడు పర్యాయములు సేవలందించానని తెలిపారు. ఎంపీటీసీ, ఎంపీపీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించిన మంత్రి నిమ్మల రామానాయుడుకు, కూటమి నాయకులందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీటీసీగా ఎంపీపీగా గెలిపించాలని కూటమి నాయకులను, కార్యకర్తలు ను , ప్రజలను నాగరాజు కోరారు.

## కండ్రికపేట పాఠశాలకు మరో ఉపాధ్యాయుడిని కేటాయించాలి

- విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు చేపట్టాలి
- ఎంఈఓకు వినతిపత్రం అందజేసిన పాఠశాల సభ్యుడు గుత్తుల కిరణ్



ప్రజాభూమిప్రతినిధి - కొత్తపేట

లఆలమూరు మండలం కండ్రికపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు అదనంగా మరో ఉపాధ్యాయుడిని కేటాయించాలని కోరుతూ పాఠశాల సభ్యుడు గుత్తుల కిరణ్ మంగళవారం మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ--1) బి.అప్పాజీకి వినతిపత్రం అందజేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న పిల్లి రాంబాబు ఇటీవల ఆకస్మికంగా మృతి చెందడంతో బోధనా సిబ్బంది కొరత ఏర్పడిందని కిరణ్ తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలో 33 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, ఉపాధ్యాయుల కొరత కారణంగా వారి విద్యాభ్యాసానికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. విద్యార్థుల విద్యకు ఎలాంటి ఆటంకం కలగకుండా తక్షణమే మరో ఉపాధ్యాయుడిని కేటాయించాలని ఆయన కోరారు.

మండలంలోని కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు--ఉపాధ్యా యుల నిష్పత్తి ఆధారంగా అదనపు ఉపాధ్యాయులు ఉన్నట్లు తెలిసిందని, అటువంటి పాఠశాలల నుంచి ఒక ఉపాధ్యాయుడిని కండ్రికపేట పాఠశాలకు కేటాయిస్తే విద్యార్థులకు మెరుగైన బోధన అందించే అవకాశం ఉంటుందని వివరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎంఈఓ తక్షణమే స్పందించి, కండ్రికపేట పాఠశాలకు మరో ఉపాధ్యాయుడిని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని గుత్తుల కిరణ్ వినతిపత్రంలో కోరారు.

## మాధవరం ఎంపీటీసీ అభ్యర్థి సోడే బాలరాజు గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

ప్రజాభూమి కుకునూరు



మాధవరం ఎంపీటీసీ స్థానానికి పోటీ చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి సోడే బాలరాజు గెలుపు కోసం సిపిఎం నాయకులు, కార్యకర్తలు గ్రామంలో మూడు రోజులుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజలను కలుస్తూ ప్రజా సమస్యలు, గ్రామ అభివృద్ధి, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను వివరిస్తూ సోడే బాలరాజుకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎర్రంశెట్టి నాగేంద్రరావు మాట్లాడుతూ.. కొత్తూరు, కౌండిన్యముక్తి, మర్రిపాడు, మాధవరం గ్రామాల నిర్వాసితులకు కాంటూరుతో సంబంధం లేకుండా పరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ నిరంతరం పోరాటం చేస్తోందని అన్నారు. నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. మర్రిపాడు ఆర్‌అఆర్ కాలనీలో నివాసం ఉంటున్న కొత్తూరు, మాధవరం, మర్రిపాడు గ్రామాల నిర్వాసితులకు కేటాయించిన ఇళ్లను చింతూరు నిర్వాసితులకు ఇవ్వాలని చూస్తున్న ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయా గ్రామాల నిర్వాసితులకు కేటాయించిన ఇళ్లలో వారినే కొనసాగించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని స్పష్టం చేశారు. ప్రజలు తమకు ఇచ్చే ఓటుతో పదవి లభిస్తే ప్రజా సమస్యలపై మరింత అధికంగా పోరాడి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. పదవులు ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల వెన్నంటే ఉంటూ వారికి అండగా నిలుస్తున్న పార్టీ సిపిఎం అని పేర్కొన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణ, గ్రామాల అభివృద్ధి, నిర్వాసితులకు న్యాయం కోసం నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థి సోడే బాలరాజును సుత్తి--కొడవలి--నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం అభ్యర్థి సోడే బాలరాజు, నాయకులు మేడిపల్లి బాబు, కోట మోహన్ రావు, షేక్ వలీ పాషా, సరియ హరినాథ్, భవాని, సోడే సత్యవతి, పులదాసు రమేష్, ఊకె ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆత్రేయపురం జెడ్పీటీసీ టీడీపీ అభ్యర్థిగా గూడపాటి శ్రీనివాసరావు

- సేవా కార్యక్రమాలు, పార్టీ పట్ల నిబద్ధత, నాయకులతో సత్సంబంధాలు ఆయనకు బలం
- ర్యాలి గ్రామానికి చెందిన శ్రీనివాసరావుకు కూటమి అవకాశం పార్టీ శ్రేణుల్లో హర్షం

ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట

ఆత్రేయపురం: జిల్లా పరిషత్ ఎన్నికల్లో ఆత్రేయపురం మండల జెడ్పీటీసీ స్థానానికి కూటమి పక్షాల మద్దతుతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ర్యాలి గ్రామానికి చెందిన గూడపాటి శ్రీనివాసరావు బరిలో నిలిచారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువైన ఆయనకు కూటమి అభ్యర్థిగా అవకాశం దక్కడంతో స్థానిక రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. విద్యావంతుడిగా, సౌమ్య స్వభావం కలిగిన వ్యక్తిగా శ్రీనివాసరావుకు స్థానికంగా గుర్తింపు ఉంది. వివాదాలకు దూరంగా ఉంటూ అన్ని వర్గాల వారితో సత్సంబంధాలు కొనసాగించడం, కార్యకర్తలకు అందుబాటులో ఉండటం ఆయనకు అనుకూల అంశాలుగా పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం అమలాపురం పార్లమెంటరీ తెలుగు యువత కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నాయకత్వంలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న శ్రీనివాసరావు, జనసేన పార్టీ ఇన్‌చార్జి బండారు శ్రీనివాస్‌తోనూ సత్సంబంధాలు కొనసాగిస్తున్నారు. నియోజకవర్గంలోని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో సమన్వయంతో వ్యవహరిస్తూ కూటమి శ్రేణులతో సన్నిహితంగా ఉండటం ఆయనకు బలంగా మారింది. పార్టీ పట్ల నిబద్ధత, నాయకులతో సమన్వయం, సౌమ్యమైన వ్యవహారశైలి ఆయన రాజకీయ ప్రస్థానంలో కీలకంగా నిలుస్తున్నాయి.

### సేవా కార్యక్రమాల్లో ప్రత్యేక గుర్తింపు

రాజకీయాలతో పాటు సామాజిక సేవపై ఆసక్తి కలిగిన శ్రీనివాసరావు అనుశ్రీ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా పేద, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు అండగా నిలుస్తూ వారి విద్యాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తున్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడంతో పాటు చదువుకు అవసరమైన ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన వర్గాలు చెబుతున్నాయి.

### కరోనా సమయంలోనూ సేవలు

కరోనా మహమ్మారి సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భంలోనూ శ్రీనివాసరావు సేవా కార్యక్రమాలను కొనసాగించారు. తన మిత్రబృందంతో కలిసి పేదలకు నిత్యావసర సరుకులు, మందులు పంపిణీ చేసి ఆపద సమయంలో అండగా నిలిచారు. విపత్కర పరిస్థితుల్లో బాధితుల అవసరాలను గుర్తించి సహాయం అందించడం ద్వారా సామాజిక బాధ్యతను చాటుకున్నారు.



ఉన్నత విద్య, రాజకీయ అనుభవం

గూడపాటి శ్రీనివాసరావు బీకాం, ఎంబీఏ విద్యను అభ్యసించారు. ఉన్నత విద్యతో పాటు రాజకీయ, సామాజిక రంగాల్లో అనుభవాన్ని పెంపొందించుకుంటూ ప్రజా సేవ దిశగా ముందుకు సాగుతున్నారు. యువతలో రాజకీయ చైతన్యం పెంపొందించడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాల్లో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. ఆత్రేయపురం జెడ్పీటీసీ స్థానానికి కూటమి అభ్యర్థిగా శ్రీనివాసరావుకు అవకాశం కల్పించడంపై టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేయడం, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువ కావడం, వివాదరహితుడిగా గుర్తింపు పొందడం ఆయన అభ్యర్థిత్వానికి అనుకూల అంశాలుగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ర్యాలి గ్రామానికి చెందిన శ్రీనివాసరావు అభ్యర్థిత్వంతో ఆత్రేయపురం మండల జెడ్పీటీసీ ఎన్నికలపై రాజకీయ ఆసక్తి మరింత పెరిగింది. ప్రజా సేవ, స్థానిక సమస్యల పరిష్కారం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ఎన్నికల బరిలో ముందుకు సాగేందుకు ఆయన సిద్ధమవుతున్నారు.

# అర్ణబ్ తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్

**పాలకొల్లు, ప్రజాభూమి ప్రతినిధి**

పాలకొల్లు పురపాలక సంఘం నందు అర్నాబ్ తుఫాను కారణంగా రహదారులపై నీరు నిలిచినా, చెట్లు పడిపోయినా, పారిశుధ్యం, తాగునీరు అత్యవసర సమస్యలపై ఫిర్యాదులు చేసేందుకు 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు ఏవైనా సమస్యలు ఎదుర్కొన్నట్లయితే వెంటనే "08814-228125" నంబరు ఫోన్ చేసి సమాచారం అందజేయవలసినదిగా మున్సిపల్ కమీషనర్ డి కిరణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటన లో కోరారు.

తుఫాను ముందస్తు చర్యల్లో భాగంగా పురపాలక సంఘం అన్ని అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టుట జరిగినది. తుఫాను ప్రభావం 2026 అక్టోబర్ 27, 28 మరియు 29 తేదీలలో తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి అధికారుల సూచనలు పాటించాలని అవసరమైనప్పుడు తప్పితే ఇళ్ల నుంచి బయటకు రావద్దని,



ఈదురుగాలులు వీచే సమయంలో ప్రయాణాలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడమైనది. ఈదురుగాలుల సమయంలో చెట్ల కింద నిలబడరాదని, చెట్ల సమీపంలో వాహనాలను నిలపరాదని ప్రజలకు తెలియజేయడమైనది. అలాగే ప్రమాదకరమైన విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలు మరియు శిథిలావస్థలో ఉన్న నిర్మాణాలకు దూరంగా ఉండాలని కోరడమైనది. ముఖ్యంగా, పురాతన భవనాలలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాలు మరియు ఈదురుగాలుల కారణంగా ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నందున అటువంటి భవనాలలో నివసించే వారు ముందస్తు జాగ్రత్తగా పాలకొల్లు పురపాలక సంఘం వారు బి.వి.ఆర్.ఎం. హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలివెళ్లాలని తెలియజేయడమైనది. లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలు కూడా అధికారుల సూచనల మేరకు సురక్షిత ప్రాంతాలకు లేదా పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించడమైనది. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పురపాలక సంఘం సంబంధిత విభాగాల ద్వారా అవసరమైన చర్యలు చేపడుతోంది. ప్రజలు అధికారులకు సహకరించి, అప్రమత్తంగా ఉండి, తగిన జాగ్రత్తలు తీసుకొనవలసినదిగా కమిషనర్ కిరాణకుమార్ విజ్ఞప్తి చేశారు.



## వృద్ధాశ్రమానికి గ్రైండర్, బియ్యం బస్తా విరాళం

**ప్రజాభూమి ప్రతినిధి పాలకొల్లు**

పాలకొల్లు యునైటెడ్ కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో వేడంగిపాలెంలోని విశ్వ మానవ వేదిక వృద్ధాశ్రమానికి సేవా కార్యక్రమంలో భాగంగా గ్రైండర్, బియ్యం బస్తాను విరాళంగా అందించారు. వృద్ధాశ్రమంలోని వృద్ధుల భోజన అవసరాల నిమిత్తం రూ.10,000 విలువైన గ్రైండర్తో పాటు 25 కిలోల బియ్యం బస్తాను అందజేశారు. రంగనీడి లక్ష్మీనారాయణరావు, విజయలక్ష్మి దంపతుల కుమారుడు రంగనీడి నరేంద్ర ప్రదీప్ అందించిన ఆర్థిక సహకారంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. వృద్ధాశ్రమం నిర్వాహకులు మల్లుల సురేష్‌కు క్లబ్ ప్రతినిధులు ఈ వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు దేవరపు కాంచనమాల, కార్యదర్శి సిద్ధిరెడ్డి శైలజారాణి, కోశాధికారి తోట గాయత్రి, రీజినల్ చైర్‌పర్సన్ మంగిన అరుణ, క్లబ్ సభ్యులు మోర్తా కుసుమ, వర్ధినీడి సుజాత, కానూరి ప్రభావతి దేవి తదితరులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి మండల పరిషత్ ఎన్నికలలో 28 మంది అభ్యర్థులు పోటీ



**ప్రజాభూమి ప్రతినిధి, జీలుగుమిల్లి**

జీలుగుమిల్లి మండలం లోని తొమ్మిది ఎంపిటిసి స్థానాలకు గాను 54 నామినేషన్లు దాఖలు చేయగా నేడు జరిగిన ఉపసంహరణ ప్రక్రియ లో వివిధ పార్టీల అభ్యర్థులు 23 మంది తో పాటు ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు గా బరిలో నిలవగా మొత్తం 28 మంది అభ్యర్థులు బరి లో నిలిచినట్లు రిటర్నింగ్ అధికారి సాయి బుచ్చారావు, సహాయ రిటర్నింగ్ అధికారులు చెప్పారు. దర్భ గూడెం ఎంపీటీసీలో జనసేన, బిజెపి, వైఎస్ఆర్సిపిలు ఉన్నట్లు చెప్పారు. రాచన్న గూడెం ఎంపిటిసిలో జనసేన టిడిపి వైఎస్ఆర్ పార్టీలు ఉన్నాయి. తాటి ఆకులగూడెం ఎంపీటీసీలో టిడిపి, వైఎస్ఆర్సిపి, ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు చెప్పారు. వంక వారి గూడెం లో ఎంపీటీసీ స్థానానికి జనసేన, వైఎస్ఆర్సిపి సిపిఐ ఎం, సిపిఐ పార్టీలు పోటీలో ఉన్నాయి. ములగలంపల్లి ఎంపీటీసీ స్థానానికి టిడిపి, వైఎస్ఆర్సిపి, ఇండిపెండెంట్ అభ్యర్థి రంగంలో ఉన్నారు. అంకన్న గూడెం ఎంపీటీసీ స్థానానికి జనసేన, వైఎస్ఆర్సిపి, సిపిఐ ఎం రంగంలో ఉన్నాయి. జీలుగుమిల్లి ఎంపీటీసీ స్థానానికి జనసేన, వైఎస్ఆర్సిపి, స్వతంత్ర అభ్యర్థులు రంగంలో ఉన్నారు. పి అంకంపాలెం ఎంపీటీసీకి టిడిపి, వైఎస్ఆర్సిపి, సిపిఐ అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కామయ్యపాలెం ఎంపీటీసీలు జనసేన, వైఎస్ఆర్సిపి, సిపిఐ పార్టీలు ఉన్నాయి. ఆయా పార్టీల అభ్యర్థుల బీఫారాలు అందజేసినట్లు చెప్పారు.

## ఓటు హక్కు తొలగింపుపై కాంగ్రెస్ ఆందోళన

- సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ

**ప్రజాభూమి ఏలూరు**

జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఓట్ బచావో - దేశ్ బచావో" కార్యక్రమంలో భాగంగా ఏఐ సీసీ పరిశీలకులు సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ ఏలూరు జిల్లా కాంగ్రెస్ కార్యాలయాన్ని సందర్శించి ప్రెస్‌మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమ భవిష్యత్ కార్యాచరణను వివరించారు.ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు పునాది అని, పౌరుల ఓటు హక్కును తొలగించడం దారుణమని ఆయన పేర్కొన్నారు.బీజేపీకి ఓటు వేయని వారి పేర్లను ప్రక్రియ పేరుతో ఓటరు జాబితా నుంచి తొలగిస్తున్నారని ఆరోపిస్తూ,ఇది ప్రజాస్వామ్యానికి ద్రోహం చేయడమేనని విమర్శించారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాజనాల రామ్మోహనరావు, చింతలపూడి కోఆర్డినేటర్ ఉన్నమట్ల ఎలిజా, పీసీసీ ప్రతి



నిధి హర్షద్, జిల్లా అధికార ప్రతినిధి కవులూరు చంద్రశేఖర్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రతాప సుబ్రమణ్యం శర్మ, దండుబోయిన చంద్రశేఖర్, మేయర్ అభ్యర్థి బురదగుంట లివిన్ క్రిస్టియన్,34వ డివిజన్ అభ్యర్థి బురదగుంట హేమంత్, బురదగుంట క్రాంతి,సేవాదళ్ సుబ్బారావు,కేవిఎస్ఎన్ మూర్తి పాల్గొన్నారు.

## తుపాను సహాయక చర్యల్లో హోంమంత్రి

- ఎస్పీ ఆదేశాలతో పోలీసుల ముమ్మర పర్యవేక్షణ

**ప్రజా భూమి ప్రతినిధి,అనకాపల్లి**

'అర్నబ్' తుపాను ప్రభావం నేపథ్యంలో అనకాపల్లి జిల్లా యంత్రాంగం, పోలీసు విభాగం అప్రమత్తమై సహాయక చర్యలను వేగవంతం చేశాయి. జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు.

**బాధిత ప్రజలకు అండగా**

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత గారు సహాయక చర్యల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు.లి బోయపాడు తుపాను పునరావాస కేంద్రాన్ని స్వయంగా సందర్శించి, అక్కడ ఆశ్రయం పొందుతున్న బాధితులతో మాట్లాడారు. వారికి అందుతున్న భోజన, వసతి, వైద్య సదుపాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని అక్కడే ఉన్న రెవెన్యూ అధికారులు, నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు, అడ్డురోడ్డు ఆర్డీవోలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**జిల్లా వ్యాప్తంగా పోలీసు యంత్రాంగం ముందస్తు రక్షణ చర్యలు:**

**వరద ముప్పు ప్రాంతాల పరిశీలన**

గత అనుభవాల దృష్ట్యా వరద ముంపునకు గురయ్యే అనకాపల్లి రూరల్ పరిధిలోని వెంకుపాలెం, కుంచంగి గ్రామాలను అనకాపల్లి ఎస్డీపీవో (డీఎస్పీ) పి.వి.వి.నంసింహారావు, రూరల్ సీఐ అశోక్ కుమార్, ఎస్సై రవికుమార్ పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితి ప్రశాంతంగా ఉందని, ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు.

**కాజ్‌వేల పర్యవేక్షణ:** బుచ్చెయ్యపేట మండలంలోని విజయరామరాజుపేట, వడ్డాది కాజ్‌వేలను ఎస్డీపీవో పి.వి.వి. నరసింహారావు, బుచ్చెయ్యపేట ఎస్సై మనోజ్ కుమార్ పరిశీలించి, నీటి ప్రవాహం పెరిగితే రాకపోకలను వెంటనే నియంత్రించేలా సిబ్బందికి



ఆదేశాలు ఇచ్చారు.

**తీర ప్రాంత గ్రామాల్లో అప్రమత్తత:** నర్సీపట్నం ఎస్డీపీవో పి.శ్రీనివాసరావు, నక్కపల్లి రూరల్ సీఐ రామకృష్ణ, ఎస్.రాయవరం ఎస్సై రమేష్ రేవుపోలవరం గ్రామాన్ని సందర్శించి తుపాను రక్షణ చర్యలపై స్థానికులకు, మత్స్యకారులకు సూచనలు చేశారు. బాధితుల తరలింపు

అత్యవసర యంత్రాల మోహరింపు: భారీ వర్షాల కారణంగా లంకెలపాలెంలో గుడిసెల్లో నివసిస్తున్న 20 మందిని పరవాడ ఎస్సైలు భీమరాజు, మహాలక్ష్మి సహాయంతో గంగిరెడ్ల కాలనీలోని ఎంపీపీ పాఠశాల పునరావాస కేంద్రానికి తరలించారు. రెవెన్యూ శాఖ సహకారంతో వారికి ఆహారం, నిత్యావసరాలు అందించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు లంకెలపాలెం, రాంకీ జంక్షన్, పరవాడ సబ్‌స్టేషన్ ప్రాంతాల్లో జేసీబీలు, క్రేన్లు, చెట్ల కట్టర్లు, టిప్పర్లను పరవాడ డీఎస్పీ బి.మోహన్ రావు, సీఐ భాస్కరరావు పర్యవేక్షణలో సిద్ధంగా ఉంచారు.

**తక్షణ స్పందన - ట్రాఫిక్ పునరుద్ధరణ:** ఎలమంచిలి పట్టణ ప్రధాన రహదారిపై భారీ వృక్షం కొమ్మ విరిగిపడటంతో ఎలమంచిలి సీఐ ధనుంజయరావు, టౌన్ ఎస్సై సావిత్రి వెంటనే స్పందించి సిబ్బందితో కలిసి తొలగించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా రాకపోకలను పునరుద్ధరించారు. తుపాను తీవ్రత తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అధికారుల సూచనలు పాటించి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కోరారు.

## తుఫాన్ వల్ల ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా యంత్రాంగం సిద్ధంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ కె.వెట్రీ సెల్వి

**ప్రజాభూమి బ్యూరో ఏలూరు జిల్లా**

ఏలూరు జిల్లాలో 'అర్నబ్' తుఫాన్ కారణంగా జిల్లాలో ఎటువంటి ఆస్థి, ప్రాణ నష్టాలు కల్గకుండా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో మంగళవారం 'అర్నబ్' తుఫాన్ తీవ్రత, నష్టాలను నివారించేందుకు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యలపై కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ తుఫాన్ తీరం దాటే సమయంలో గంటకు 120 కిలోమీటర్లకు పైగా వేగంతో పెనుగాలులు వీచే అవకాశం ఉన్నందున ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని, ఎత్తైన హోర్డింగ్ లు తొలగించాలని,శిధిల భవనాలు,రేకుల షెడ్లలోని ప్రజలను తరలించాలన్నారు. వర్షాల సమయంలో ప్రజలు బయటకు రాకుండా అప్రమత్తం చేయాలన్నారు. నదులు, చెరువులు, కాలువలలోనికి ప్రజలు వెళ్లకుండా చూడాలని, వాటికి గండ్లు పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాన్ కారణంగా ఆకస్మిక వరదలు వచ్చే ప్రమాదం ఉందని, కల్వర్టులు, కాజ్ వే లు దాటాకుండా ప్రమాద హెచ్చరికలు, బారికేడ్లు ఏర్పాటుచేసి సిబ్బందిని



నియమించాలన్నారు. వరద తీవ్రత పరిస్థితిపై గ్రామాలలో ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ లో 18002331077, 08812-224519 , 9491041419 ఫోన్ నంబర్లతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా మండల స్థాయిలలో కూడా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమస్యాత్మక మండలాల్లో తుఫాన్ పరిస్థితిని పరిశీలించి సహాయక చర్యలు వేగవంతం చేసేందుకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. చెట్లు, స్తంభాలను తొలగించడం వంటి వరద సహాయక చర్యల నిమిత్తం క్రేన్లు, జేసీబీలతో ఆయా శాఖల అధికారులు మండలస్థాయిలో సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే వెంటనే విద్యుత్ కంట్రోల్ రూమ్ లు 9440902926, 9440904037, 9491030712, విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్ 1912 లకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ, అసిస్టెంట్ కలెక్టర్ సిహెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, ఇంచార్జ్ డిఆర్ఓ ఎం. ముక్కంటి, విద్యుత్ సమస్యల పర్యవేక్షణ ప్రత్యేక అధికారి అశోక్ కుమార్,, డిపిఓ మల్లికార్జునరావు, సెట్ వెల్ సీఈఓ ప్రభాకర్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ట్రాన్స్కో ఎస్ఈ లు జెడ్. రమేష్, విజయరత్నం, అంబేద్కర్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి జితేంద్రబాబు స్వర్ణగ్రామ, స్వర్ణ వార్డ్ సచివాలయాల జిల్లా అధికారి జి. వెంకటనాయుడు, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, ఆర్టీఓ శేఖర్, ఎస్డీసీ దేవకీదేవి, మెప్మా పీడీ రాజబాబు, ప్రభృతులు పాల్గొన్నారు.



## తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- పెదపాడు ఎస్సై ఆర్ శ్రీను

**ప్రజా భూమి ప్రతినిధి పెదపాడు**

పెదపాడు మండలం, గొగుంట గ్రామంలో 'అర్నాబ్' తుఫాను హెచ్చరికలు జారీ చేసిన పెదపాడు పోలీసులు. గ్రామంలో మైక్ ద్వారా ప్రచారం. రానున్న 'అర్నాబ్' తుఫాను నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఏలూరు జిల్లా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఆదేశాల మేరకు, పెదవేగి ఇన్‌స్పెక్టర్ సి.హెచ్. రాజశేఖర్ ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం గ్రామంలో నిర్వహించారు. పెదపాడు ఎస్.ఐ. ఆర్. శ్రీను పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.పెదపాడు మండలంలోని గొగుంట గ్రామంలోని లోతట్టు ప్రాంతాలలో పోలీసులు మైక్ అనౌన్స్‌మెంట్ నిర్వహించారు. తుఫాను ప్రభావం, భారీ వర్షాల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను మైక్ ద్వారా వివరించారు.ఎవరూ కూడా అనవసరంగా బయటికి రావద్దని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎక్కడైనా ప్రమాదకర పరిస్థితులు ఎదురైతే వెంటనే పోలీసులకు లేదా డయల్ 112 వాట్సాప్ యాప్ ద్వారా 9550351100 గాని సమాచారం అందించాలని ప్రజలకు భరోసా కల్పించారు.

## కుక్కునూరు జడ్పీటీసీ అభ్యర్థిగా బొంతు కోమలాదేవికి బీ-ఫారం అందజేత



**ప్రజాభూమి - కుకునూరు**

ఏలూరు జిల్లా కుక్కునూరు మండల కూటమి జడ్పీటీసీ అభ్యర్థిగా బొంతు కోమలాదేవికి తెలుగుదేశం పార్టీ తరఫున బీ-ఫారం అందజేశారు. బుట్టాయిగూడెంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏపీ ట్రైకార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి బొరగం శ్రీనివాసరావు కుక్కునూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ములిశెట్టి నాగు చేతుల మీదుగా బీ-ఫారం అందజేయడం జరిగింది. కుక్కునూరు మండలంలో కూటమి అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న బొంతు కోమలాదేవి విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంత్రి పార్థసారథి సమక్షంలో టీడీపీలో చేరిన వైఎస్సార్‌సీపీ కుటుంబాలు



**ప్రజాభూమి ప్రతినిధి, ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జె. కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పి. రాంబాబు, జె. రాంబాబు, పి. వెంకటనారాయణ తదితరుల నేతృత్వంలో వైఎస్సార్‌సీపీకి చెందిన సుమారు 40 కుటుంబాలు నూజివీడులో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా మంత్రి వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం సంతోషకరమని మంత్రి పేర్కొనగా, నియోజకవర్గ అభివృద్ధికి, టీడీపీ బలోపేతానికి కృషి చేస్తామని కృష్ణమూర్తి, రాంబాబు తదితరులు తెలిపారు.

## కుకునూరు మండలంలో టిడిపికి -1 జడ్పిటిసి 9 ఎంపీటీసీ స్థానాలు కేటాయింపు

**ప్రజాభూమి కుక్కునూరు**



కుక్కునూరు మండలంలో కూటమి ప్రభుత్వం తరఫున ఎంపీటీసీ పది స్థానాలకు గాను టిడిపికి 9 స్థానాలు మరియు జడ్పిటిసి ఒక స్థానం ఇచ్చినట్లు జిల్లా అధ్యక్షుడు బడేటి రాధాకృష్ణయ్య, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీను ఆధ్వర్యంలో తెలిపారు. ట్రై కార్ చైర్మన్ ఆధ్వర్యంలో ఈ కేటాయింపులు జరగడం వల్ల టిడిపి శ్రేణుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది కూటమి పార్టీల మధ్య సమన్వయం ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగేందుకు ఈ నిర్ణయం దోహద పడుతుందని అన్నారు.కుకునూరు మండలంలో కూటమిని మరింత బలోపేతం చేస్తూ ప్రజల మద్దతుతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని కోరారు.

## పుట్లూరు మండలం అగ్రిగోల్డ్ బాధితులు బాండ్ల వెరిఫికేషన్‌ను సద్వినియోగం చేసుకోండి.

### అక్టోబర్ 28, 29 తేదీల్లో అనంతపురంలో వెరిఫికేషన్

ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండల పరిధిలోని అగ్రిగోల్డ్ బాధిత కస్టమర్లు, ఏజెంట్లు తమ బాండ్ల వెరిఫికేషన్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు వి.టి. రామాంజనేయులు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అగ్రిగోల్డ్ బాధితుల బాండ్ల వెరిఫికేషన్ అనంతపురం జిల్లా ఎస్పీ కార్యాలయం సమీపంలోని షాదీ ఖాన్ మహల్‌లో అక్టోబర్ 28, 29 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.పుట్లూరు మండల పరిధిలోని అగ్రిగోల్డ్ బాధిత కస్టమర్లు, ఏజెంట్లు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, తమకు సంబంధించిన బాండ్లతో పాటు అవసరమైన పత్రాలను తీసుకెళ్లి సీఐడీ అధికారులకు అందజేసి వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అగ్రిగోల్డ్‌లో డబ్బులు పెట్టుబడి పెట్టి నష్టపోయిన బాధితులు తమకు న్యాయం జరుగుతుందనే ఆశతో ఎదురుచూస్తున్నారని, ఈ నేపథ్యంలో అధికారులు నిర్వహిస్తున్న వెరిఫికేషన్ ప్రక్రియను బాధితులు నిర్లక్ష్యం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పుట్లూరు మండల అధ్యక్షులు ఎన్. గోపాలకృష్ణ, మండల కార్యదర్శి సత్తార్ గోపాల్ యాదవ్, గౌరవ అధ్యక్షులు బుసగాని చిన్ని కృష్ణుడు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ. చిన్న కుల్లాయప్ప, సంగటి అంకిరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 11ఎంపిటిసి స్థానాలకు 26 మంది పోటీ

ప్రజాభూమి, పుట్లూరు.



పుట్లూరుమండలంలో నిర్వహిస్తున్న 11 ఎంపీటీ సి స్థానాలకు గాను చివరి రోజు 47 మంది నిలవగా వారిలో 21 మంది నామినేషన్లను మంగళవారం ఉపసంహరించుకున్నారు. మిగతా 26 మంది బరిలో నిలిచారు . మండలంలో కూటమి అభ్యర్థులు ఎవరికివారు పోటీలో నిలిచారు. పుట్లూరు, సి. వెంగన్న పల్లి, మడ్డిపల్లి, కుమ్మనమల, దోస లేదు, కడవకల్లు, అరకటి వేముల, కోమటికుంట్ల, ఎంపీటీసీ స్థానాలకు టిడిపి వైఎస్ఆర్ సిపి బరిలో ఉండగా ఎల్లుట్ల ఎంపీటీసీ స్థానా నికి వైఎస్ఆర్సిపి, టిడిపి, బిజెపి పార్టీలు పోటీలో ఉన్నాయి, సూరేపల్లె ఎంపీటీ స్థానానికి వైఎస్ ఆర్ సి పి, టిడిపి, జనసేన, కాంగ్రెస్ పార్టీలు పోటీలో ఉన్నాయి. ఎస్ గూడూరు ఎంపిటిసి స్థానానికి టిడిపి, జనసేన, వైయస్సార్ సిపి పార్టీలు బరిలో నిలిచినట్లు ఆర్వో నాగరాజు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ వంశీకృష్ణ, ఎస్సై సురేంద్రబాబు, పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రశాంత వాతావరణంలో నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం జరిగింది.

## రాయదుర్గం మున్సిపాలిటీలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రచారం!

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం



అనంతపురం జిల్లా రాయదుర్గం మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ పదవికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టెంకశాల హనుమంతుని, 8వ వార్డు వరలక్ష్మి రోడ్డు కౌన్సిలర్ అభ్యర్థి దబిడి శివన్నని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులుతో కలిసి పాల్గొన్నారు. రాయలసీమ అభివృద్ధే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాయలసీమలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనతో పాటు ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు. రాయదుర్గం ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే స్థానిక సంస్థల్లోనూ కూటమి అభ్యర్థులను గెలిపించి, అభివృద్ధి ప్రస్థానానికి ప్రజలు సహకరించాలని కోరుతున్నాన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం ఎన్నికల పరిశీలకులు గురప్ప పాల్గొన్నారు. అలాగే స్థానిక నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లికార్జున, శివపుత్ర తదితరులు పాల్గొన్నారు. ప్రజల ఆశీస్సులతో రాయదుర్గం అభివృద్ధికి, కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, స్థానిక సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తాం. కూటమి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి అండగా నిలవాలని ప్రజలను కోరుతున్నాన్నారు.

## మార్వాడి సోదరులను కలిసిన మేయర్ అభ్యర్థి సి.రమేష్

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం





అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థి సి.రమేష్ కృష్ణకళా మందిర్లో జరిగిన మార్వాడి ఆత్మీయ కలయిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్వాడి సోదరులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మార్వాడి సమాజ ప్రముఖులు సి.రమేష్తో ఆత్మీయంగా మాట్లాడి, ఆయన మేయర్ పదవికి పోటీ చేస్తున్న సందర్భంగా తమ పూర్తి సహకారం, మద్దతు ఉంటుందని తెలిపారు. నగర అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి వైసీపీ మేయర్ అభ్యర్థి సి.రమేష్ కృషి చేస్తారని వారు నమ్మకం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేయర్ అభ్యర్థి సి.రమేష్ మాట్లాడుతూ.. మార్వాడి సోదరులు చూపిన ఆత్మీయతకు, విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సహకారంతోనే అనంతపురం నగరాన్ని అభివృద్ధి చేయాలని, ప్రజల కోరికలకు అనుగుణంగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతపురం మేయర్ ఎన్నికల నేపథ్యంలో వివిధ సంఘాలు, సమాజాల నుంచి సి. రమేష్కు మద్దతు వ్యక్తమవుతున్న సందర్భంగా, మార్వాడి సోదరుల సానుకూల స్పందన పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని పెంచింది. వైసీపీ మేయర్ అభ్యర్థిగా సి. రమేష్ను పార్టీ అధిష్టానం ఎంపిక చేసిన తర్వాత ఆయన వివిధ వర్గాలతో సమన్వయం కొనసాగిస్తున్నారు.

## 32వ వార్డు వైకాపా అభ్యర్థి ఇంటింటా ప్రచారం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మున్సిపల్ పరిధిలోని 32 వ వార్డులో వైకాపా అభ్యర్థి కే.పరిమళ మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గత వైకాపా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఓటర్లను అభ్యర్థించారు. వార్డు పరిధిలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కేబీ శంకరయ్య, కొత్తపల్లి హనుమంతరాయప్ప, కరణం వేణుగోపాలరావు, మొలోజ్ హనుమంతప్ప, మారుతి, సుహేల్, సుధా, యోగి, బెల్బాటం బాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి పట్టం కట్టండి.. -టీడీపీ అభ్యర్థులను గెలిపించండి

### -హిందూపురంలో వసుంధర దేవి రోడ్‌షో.. -మంజునాథ్ విజయంపై ధీమా





ప్రజాభూమి, హిందూపురం టౌన్

గమున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించి, హిందూపురం అభివృద్ధికి మరింత బాటలు వేయాలని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి పట్టణ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ చైర్మన్ అభ్యర్థి పురిడి మంజునాథ్, ఆయన సతీమణి యుక్తశ్రీ, వివిధ వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు, పార్టీ నాయకులతో కలిసి ఆమె విస్తృతంగా రోడ్‌షో నిర్వహించారు. తొలుత సూగూరు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం టీడీపీ చైర్మన్ అభ్యర్థి మంజునాథ్‌కు అడ్వాన్స్ కంగ్రాట్యులేషన్స్ చెబుతూ ఆయన విజయంపై ధీమా వ్యక్తం చేశారు. వసుంధర దేవి ప్రచారానికి విచ్చేయడంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బాలయ్య అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి గజమాలలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయం నుంచి రోడ్‌షో ప్రారంభమైంది. టీచర్స్ కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ, వాల్మీకి సర్కిల్, విద్యానగర్, ఎం.ఎఫ్. రోడ్డు, రహమత్‌పురం సర్కిల్, రహమత్‌పురం, సీపీఐ కాలనీ తదితర ప్రాంతాల్లో రోడ్‌షో కొనసాగింది. ఆయా ప్రాంతాల్లో ప్రజలు, పార్టీ శ్రేణులు ఆమెకు స్వాగతం పలికారు. పలుచోట్ల నేరుగా ఓటర్లను కలుసుకున్న వసుంధర దేవి, చైర్మన్ అభ్యర్థి మంజునాథ్‌తో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నాయకత్వంలో హిందూపురం పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని పేర్కొన్నారు. పట్టణంలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. అభివృద్ధి పనులను దృష్టిలో ఉంచుకుని పట్టణ ప్రజలు టీడీపీ అభ్యర్థులకు మద్దతుగా నిలవాలని కోరారు. చైర్మన్ అభ్యర్థి మంజునాథ్‌తో పాటు అన్ని వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించి ప్రజాసేవకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు అనిల్‌కుమార్, రావిళ్ల లక్ష్మి, టీడీపీ పట్టణ అధ్యక్షులు వెంకటేశ్, లేపాక్షి ఆలయ చైర్మన్ వేణుగోపాల్ రావు, ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ చంద్రశేఖర్, ప్యారుసాబ్, కౌన్సిలర్ అభ్యర్థి ఇందాద్‌తో పాటు పలువురు టీడీపీ నాయకులు, వివిధ వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు, కార్యకర్తలు, బాలయ్య అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 614 పోస్టల్ బ్యాలెట్లు -చైర్మన్‌కు 314 -కౌన్సిలర్లకు 300 దరఖాస్తు -ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ

ప్రజాభూమి, హిందూపురం టౌన్





మున్సిపల్ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ మంగళవారం హిందూపురం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 614 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో మున్సిపల్ చైర్మన్ 314 మంది దరఖాస్తు చేసుకోగా, 50 వార్డుల్లో కౌన్సిలర్ అభ్యర్థుల కోసం 300 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు మున్సిపల్ కమిషనర్, ఎన్నికల అధికారి ఎం.మల్లికార్జున తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ ప్రక్రియలో ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉపాధ్యాయులు, పోలీసులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన ఉద్యోగులు తమకు కేటాయించిన కౌంటర్ల వద్ద పోస్టల్ బ్యాలెట్ పత్రాలను స్వీకరించి, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బ్యాలెట్ బాక్సుల్లో ఓట్లు వేశారు. పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ కోసం ప్రతి నాలుగు వార్డులకు ఒక కౌంటర్‌తోపాటు మున్సిపల్ చైర్మన్ స్థానానికి ప్రత్యేకంగా మరో కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. మొత్తం తొమ్మిది కౌంటర్ల ద్వారా ఓటింగ్ ప్రక్రియను నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉద్యోగులు తమ విధులకు అనుగుణంగా వచ్చి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను మున్సిపల్ కమిషనర్ చాంబర్‌లో భద్రపరిచారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మల్లికార్జున మాట్లాడుతూ, హిందూపురం మున్సిపాలిటీలోని మొత్తం 52 వార్డులకు సంబంధించి కౌన్సిలర్ అభ్యర్థులకు 300 పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ చైర్మన్ స్థానానికి 314 పోస్టల్ బ్యాలెట్ కోసం నమోదు చేసుకున్నట్లు వివరించారు. ఏడవ, పదకొండవ వార్డుల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవం కావడంతో ఆయా వార్డుల కౌన్సిలర్ స్థానాలకు పోస్టల్ బ్యాలెట్ పత్రాలను జారీ చేయలేదని పేర్కొన్నారు. అయితే చైర్మన్ స్థానానికి మాత్రం పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించడంతో కౌన్సిలర్ స్థానాలతో పోలిస్తే చైర్మన్ స్థానానికి 14 ఓట్లు అధికంగా నమోదయ్యాయని వివరించారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. పట్టణ సీఐలు ప్రసాద్‌బాబు, అబ్దుల్ కరీం ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఉద్యోగులు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టారు.

# హామీల అమలు విస్మరించిన టీడీపీ

### -40 ఏళ్లుగా టీడీపీకి పట్టం కడుతున్నా కానరాని అభివృద్ధి -రైల్వే రోడ్డు పనుల క్రెడిట్ చోరీ-వైకాపా రోడ్ షోలో దీపికా వేణురెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మున్సిపల్ ఎన్నికల వేళ అధికార టీడీపీపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దీపిక వేణు రెడ్డి విమర్శలు గుప్పించారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయని టీడీపీకి మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక అర్హత లేదని పేర్కొన్నారు. గత 40 ఏళుగా ఈ ప్రాంత ప్రజలు టీడీపీకి అవకాశమిస్తున్నప్పటికీ పట్టణం ఏ మేరకు అభివృద్ధి చెందిందో చెప్పాలని ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చైర్‌పర్సన్ అభ్యర్థి షాజియాతో కలిసి ఆమె పలు వార్డుల్లో రోడ్‌షో నిర్వహించి, ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా దీపిక వేణు రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికార టీడీపీ ప్రభుత్వం ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. అమలు చేసినట్లు చెబుతున్న హామీల్లోనూ కొన్ని తూతూమంత్రంగా మాత్రమే అమలు చేశారని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, పట్టణాభివృద్ధి విషయంలో అధికార పార్టీ తన పనితీరును ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని టీడీపీ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని, అయితే ఆ పనుల వెనుక ఉన్న వాస్తవాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ముఖ్యంగా రైల్వే రోడ్డు విస్తరణ పనుల విషయంలో అధికార పార్టీ తీరును ఆమె ప్రశ్నించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే ఈ పనులు జరిగాయని పేర్కొన్నారు. అనంతరం ఎన్నికలు సమీపించిన నేపథ్యంలో మిగిలిన కొద్దిపాటి పనులను పూర్తి చేసి, వాటి ఘనతను తమ ఖాతాలో వేసుకునేందుకు టీడీపీ నాయకులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గతంలో జరిగిన అభివృద్ధి పనులకు ప్రస్తుత ప్రభుత్వం క్రెడిట్ తీసుకోవడం సరికాదన్నారు. పట్టణ ప్రజలు రాజకీయ పార్టీల హామీలను, నాయకుల మాటలను నిశితంగా పరిశీలిస్తున్నారని దీపిక పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలకంటే వాటి అమలు, ప్రజలకు అందించిన సేవలు, పట్టణాభివృద్ధికి చేసిన కృషినే ఓటర్లు పరిగణనలోకి తీసుకుంటారని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బలరామిరెడ్డితో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చిలమత్తూరు జడ్పీటీసీ బరిలో వైఎస్సార్‌సీపీ నేత

### -బి-ఫారం అందజేత

ప్రజాభూమి, హిందూపురం టౌన్



చిలమత్తూరు మండల జడ్పీటీసీ అభ్యర్థిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున వి.ఎస్. పురుషోత్తమ రెడ్డి బరిలో నిలిచారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ ముఖ్య నేత వేణురెడ్డి చేతుల మీదుగా ఆయన బి-ఫారం అందుకున్నారు. ఈ సందర్భంగా పురుషోత్తమ రెడ్డి మాట్లాడుతూ, తనకు జడ్పీటీసీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణురెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో పార్టీ తరఫున పోటీ చేసే అవకాశం కల్పించిన నాయకులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ చిలమత్తూరు మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకుడు అమర్నాథ్ రెడ్డి, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## చామలూరులో టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థుల ముమ్మర ప్రచారం

### ఆలం వెంకట నరసానాయుడు, ఆలం శిరీష ఇంటింటా ప్రచారం.. సైకిల్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థన

ప్రజా భూమి నార్పల



నార్పల మండలంలోని హెచ్. శోధనపల్లి, చామలూరు గ్రామ పంచాయతీల పరిధిలో తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. చామలూరు ప్రాంతంలో టీడీపీ అభ్యర్థులు ఆలం వెంకట నరసానాయుడు, ఆలం శిరీష ఓటర్లను కలుస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని చెబుతూ ఓటర్లతో మమేకమవుతున్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని అభ్యర్థులు హామీ ఇస్తున్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారాన్ని విస్తృతం చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమయ్య 7

బుధవారం 28 అక్టోబరు 2026

# జన సంద్రమైన పులివెందుల - జగనన్న రాకతో ఉత్సాహంలో పార్టీ శ్రేణులు

## హెలిప్యాడ్ నుండి ఆడిటోరియం వరకు బ్రహ్మరథం పట్టిన నాయకులు కార్యకర్తలు

## కౌన్సిలర్ అభ్యర్థులను ఆప్యాయంగా పలకరించి భరోసా ఇచ్చిన వైఎస్ జగన్

ప్రజాభూమి, పులివెందుల:
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి రెండు రోజుల పులివెందుల పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం పులివెందులకు చేరుకున్నారు.పులివెందుల గడ్డపై జగనన్న అడుగుపెట్టగానే పట్టణమంతా పండగ వాతావరణం నెలకొంది. హెలిప్యాడ్ నుండి భాకరాపురంలోని మాజీ సీఎం ఆడిటోరియం వరకు రోడ్డుకు ఇరువైపులా వేలాదిగా తరలివచ్చిన వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. జై జగన్ నినాదాలతో పులివెందుల దద్దరిల్లింది. హెలిప్యాడ్ వద్ద యువకులు జగన్ ను చూడగానే ఉత్సాహంగా కేరింతలు కొడుతూ ఆయనతో సెల్ఫీలు, ఫోటోలు దిగేందుకు పోటీపడ్డారు. జగన్ కూడా చిరునవ్వుతో వారిని పలకరిస్తూ ముందుకు సాగారు. భారీ కాన్వాయ్ తో ఆడిటోరియంకు చేరుకున్న జగన్ కు అక్కడ కూడా ఘన స్వాగతం లభించింది.

కౌన్సిలర్ అభ్యర్థులకు భరోసా:

అనంతరం ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో



మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి, కౌన్సిలర్ అభ్యర్థులు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు, ముఖ్య నాయకులు జగన్మోహన్ రెడ్డిని కలిశారు. వారందరినీ వైఎస్ జగన్ పేరుపేరునా ఆప్యాయంగా పలకరించి, భుజం తట్టి ధైర్యం చెప్పారు. ఎన్నికల్లో ధైర్యంగా ముందుకు సాగాలని, ప్రజల్లోకి వెళ్లాలని దిశా నిర్దేశం చేశారు.అనంతరం నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి జగన్ ప్రసంగించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కార్యకర్తలకు సూచనలు చేశారు.జగన్ రాకతో పులివెందులలో వైకాపా శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

# అర్నబ్ తుఫాన్ నేపథ్యంలో అంబులెన్సుల సంసిద్ధతపై సమీక్షా సమావేశం

### - డి ఎం హెచ్ ఓ డాక్టర్ యుగంధర్




ప్రజా భూమి, కడప సిటీ :
వై.ఎస్.ఆర్. కడప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పి.యుగంధర్ ఆధ్వర్యంలో అర్నబ్ తుఫాన్ నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, అత్యవసర వైద్య సేవల సంసిద్ధతపై27.10.2 026వ తేదీన డా.ఎన్టీఆర్ వైద్యసేవ,రవాణా శాఖ, అం బులెన్స్ యూనియన్ల ప్రతి నిధులతో జిల్లా వైద్య ఆరో గ్య శాఖాధికారి ఛాంబర్ నశీ దు సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. తుఫా న్ ప్రభావం దృష్ట్యా జిల్లాలో ని అంబులెన్సులన్నీ పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉండ లని,అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ఎలాంటి అంతరా యం లేకుండా వైద్య సేవలు అందించాలని, అంబులెన్స్ ల పనితీరు,ఇంధన లభ్యత వాహనాల సాంకేతిక స్థితి, ఆక్సిజన్ సిలిండర్లు, అత్య వసర వైద్య పరికరాలు అశీ దుబాటులో ఉండేలా ముం దస్తు చర్యలుతీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో స మన్వయంతో పని చేస్తూ అవసరమైన ప్రాంతాలకు అంబులెన్సులను తక్షణమే పంపించే విధంగా సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచిం చారు.సంబంధిత శాఖల అ ధికారులు పరస్పర సమన్వ యంతో పనిచేస్తూ,ప్రజల ప్రాణ రక్షణకు ప్రాధాన్యతని స్తూ, తుఫాన్ సమయంలో ఎటువంటి పరిస్థితినైనా ఎ దుర్కొనేందుకు అత్యవసర వైద్యసేవలను సిద్ధంగా ఉం చాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పి. యుగంధర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారు లు డాక్టర్ మహమ్మద్ తహ, డాక్టర్ ఆరిఫుల్లా,డాక్టర్ బా లంజనేయులు,డాక్టర్ వెంక ట చంద్రారెడ్డి,డెమో భారతి, ఖాజా ఎపిడమా లాజిస్ట్, ట్రాన్స్పోర్టషన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, 108, 104, 102 వాహన సేవల జిల్లా మేనేజర్లు , ప్రైవేట్ అంబులెన్సు ల మేనేజర్లు పాల్గొన్నారు.

# పులివెందుల 19వ వార్డులో కూటమి జోరు - ఇంటింటికీ తిరిగి ఓట్ల అభ్యర్థన

### సైకిల్ గుర్తుకు రెండు ఓట్లు వేసి గెలిపించండి -కూటమి నాయకులు



ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కూటమి అభ్యర్థుల ప్రచారం జోరుగా సాగుతోంది. మంగళవారం 19వ వార్డులో కూటమి అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పులివెందుల మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి తూగుట్ల గీతా కుమారికి, కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా బీజేపీ పులివెందుల మండల అధ్యక్షుడు వై. నవీన్, కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల పరిష్కారం కోసం కూటమి అభ్యర్థులు పని చేస్తారని వివరించారు. గతంలో జరగని అభివృద్ధిని కూటమి హయాంలో చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు.జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ అభ్యర్థికి, కౌన్సిలర్ అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పులివెందులలో నియోజకవర్గంలో జడ్పీటీసీ , ఎంపీటీసీ ల ఏకగ్రీవాలు

ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల నియోజకవర్గంలోని 7 జడ్పీటీసీ స్థానాలకుగాను 3 ఏకగ్రీవం చక్రాయపేట జడ్పీటీసీగా లోమడ రేణుకాదేవి (టీడీపీ) తొండూరు జడ్పీటీసీగా శివమోహన్‌రెడ్డి (టీడీపీ)సింహాద్రిపురం జడ్పీటీసీగా మారెడ్డి భరత్‌రెడ్డి (టీడీపీ) పులివెందుల నియోజకవ ర్గంలోని 65 ఎంపీటీసీ స్థానాలకుగాను 64 ఏకగ్రీవం వేంపల్లి మండలం లో 18 ఎంపీటీసీలకు గాను 17 ఏకగ్రీవం ,వేంపల్లి మండలంలో 15 టీడీపీ, బీజేపీ 1, జనసేన 1 స్థానంలో ఏకగ్రీవం - వేంపల్లి మండలంలో అల్లిరెడ్డిపల్లె ఎంపీటీసీ స్థానానికి మాత్రమే ఎన్నిక జరగనుంది. వేముల మండలంలోని 8 ఎంపీటీసీల్లో టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవం చక్రాయపేట మండలంలోని 9 ఎంపీటీసీల్లోనూ టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవం అయ్యారు.తొండూరు మండలంలోని 8 ఎంపీటీసీల్లోనూ టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవం అయ్యారు.సింహాద్రిపురం మండలంలోని 8 ఎంపీటీసీల్లోనూ టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవం అయ్యారు.లింగాల మండలంలోని 9 ఎంపీటీసీల్లోనూ టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవం అయ్యారు.పులివెందుల మండలంలోని 5 ఎంపీటీసీల్లోనూ టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవం అయ్యారు.

# వేముల మండలంలో టీడీపీకి పూర్వవైభవం

### ఎనిమిదికి ఎనిమిది ఎంపీటీసీ స్థానాలు టీడీపీ ఖాతాలోకి..

### పార్థ సోదరుల పట్టు పదిలం




ప్రజాభూమి,వేముల:
వేముల మండల రాజకీయాల్లో పేర్ల పార్థసారథి రెడ్డి కుటుంబం మరోసారి తనదైన ముద్ర వేసింది. ప్రతికూల పరిస్థితుల్లోనూ పార్టీని, కార్యకర్తలను అంటిపెట్టుకుని సాగిన పార్థసారథి రెడ్డి కుటుంబానికి తాజా ఎన్నికల ఫలితాలు మరింత బలాన్ని చేకూర్చాయి.మండలంలోని ఎనిమిదికి ఎనిమిది ఎంపీటీసీ స్థానాలను టీడీపీ కైవసం చేసుకోవడం ఆ కుటుంబ రాజకీయ ప్రాబల్యానికి నిదర్శనంగా నిలిచింది.తెలుగుదేశం పార్టీతో సుదీర్ఘ అనుబంధం కలిగిన పార్థసారథి రెడ్డి కుటుంబం రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నప్పటికీ పార్టీ పట్ల తన నిబద్ధతను కొనసాగించింది. ముఖ్యంగా 2019లో టీడీపీ అధికారానికి దూరమైన సమయంలోనూ కార్యకర్తలకు అండగా నిలుస్తూ, వారి కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ పార్టీ శ్రేణుల్లో ధైర్యాన్ని నింపింది. అధికారం ఉన్నా లేకున్నా కార్యకర్తలతో కలిసి నడవడమే తమ రాజకీయ బలమని ఆ కుటుంబం చాటిచెప్పింది. రాజకీయాల్లో పదవులు, అధికారం తాత్కాలికమని, కార్యకర్తల అభిమానం, ప్రజలతో ఉన్న అనుబంధమే శాశ్వతమని నిరూపించేలా పార్థ సోదరుల రాజకీయ ప్రస్థానం సాగుతోందని స్థానిక టీడీపీ శ్రేణులు పేర్కొంటున్నాయి. కష్టకాలంలో కార్యకర్తలను కాపాడుకుంటూ, పార్టీ పునాదులను బలోపేతం చేసేందుకు చేసిన కృషి ఇప్పుడు సానుకూల ఫలితాలను అందించిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.తాజా స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని ఎనిమిది ఎంపీటీసీ స్థానాలనూ టీడీపీ కైవసం చేసుకోవడం ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ విజయంతో వేముల మండలంలో టీడీపీ తన పట్టును మరింత బలోపేతం చేసుకుంది. పార్థసారథి రెడ్డి కుటుంబం పట్ల పార్టీ కార్యకర్తల్లో ఉన్న నమ్మకం, సోదరుల మధ్య సమన్వయం, పార్టీ కోసం నిరంతరం పనిచేసే తత్వం ఈ రాజకీయ విజయానికి ప్రధాన బలంగా నిలిచాయని పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అధికారం లేని సమయంలోనూ కార్యకర్తలకు అండగా నిలిచి.. ప్రతికూల పరిస్థితుల్లోనూ పార్టీ జెండాను వదలకుండా ముందుకు సాగిన పార్థసారథి రెడ్డి కుటుంబానికి ఎనిమిదికి ఎనిమిది ఎంపీటీసీ స్థానాల విజయం రాజకీయంగా ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. వేముల మండలంలో టీడీపీకి పూర్వవైభవం తీసుకురావడంలో పార్థ సోదరుల పాత్ర మరోసారి చర్చనీయాంశంగా మారింది.

# కూటమి విజయమే లక్ష్యం - రెండు ఓట్లు సైకిల్ గుర్తుకే వేసి గెలింపించండి

### 23వ వార్డులో దూసుకుపోతున్న కూటమి ప్రచారం

### - మారెడ్డి లతా రెడ్డి ఇంటింటి ప్రచారం



ప్రజాభూమి, పులివెందుల:
పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా మాజీ జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి మంగళవారం 23వ వార్డులో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పులివెందుల మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి తూగుట్ల గీతా కుమారి, 23వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బాచే కమలమ్మలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మారెడ్డి లతా రెడ్డి కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. పులివెందుల అభివృద్ధి, మహిళా సాధికారత, స్థానిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి పని చేస్తుందని, కూటమి అభ్యర్థులను గెలిపిస్తే వార్డులో పెండింగ్లో ఉన్న సమస్యలన్నీ పరిష్కారమవుతాయని ఓటర్లకు వివరించారు. సైకిల్ గుర్తుకు మీ అమూల్యమైన రెండు ఓట్లు వేసి కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో తరుణ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ పోరుమామిళ్ల మండలం కార్యదర్శిగా దూళ్ల మోహన్ రెడ్డి రాజీనామా



ప్రజాభూమి పోరుమామిళ్ల :
కడప జిల్లా పోరుమామిళ్ల మండలం రంగసంద్రం గ్రామపంచాయతీకి చెందిన పోరుమామిళ్ల మండల పార్టీ కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నట్లు దుర్ల మోహన్ రెడ్డి చేసినట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి ఏ విషయం మాట్లాడిన డబ్బు మీదనే ఆధారపడి మాట్లాడుచుండగా ఈ పోకడలు నాకు నచ్చక పార్టీ పదవికి రాజీనామా చేస్తూ పార్టీ సాధారణ కార్యకర్తగా కొనసాగుతానని తెలియజేస్తూ నా రాజీనామా ఆమోదించవలసిందిగా మండల పార్టీ జిల్లా పార్టీ రాష్ట్ర పార్టీ నాయకత్వాలకు కోరారు.

# కాశి నాయన మండల పరిషత్ అధ్యక్షుడిగా కర్నాటి వెంకటరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

### యువకుడు, విద్యావంతుడి నాయకత్వంపై మండల ప్రజల్లో ఆశలు



ప్రజాభూమి పోరుమామిళ్ల :
కాశినాయన మండల పరిషత్ అధ్యక్షుడిగా కర్నాటి వెంకటరెడ్డి ఎంపీటీసీ ఏకగ్రీవంగా యువకుడు, విద్యావంతుడైన మండల పరిషత్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో మండల అభివృద్ధిపై ప్రజల్లో ఆశలు నెలకొన్నాయి. ఆయన తన నాయకత్వంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తారని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని ఆకాంక్షిస్తున్నారు.

# బిజెపి పార్టీలో తమ పదవులకు రాజీనామా చేసిన పల్లంశెట్టి పందరి , పల్లంశెట్టి అరుణ



ప్రజాభూమి పోరుమామిళ్ల : భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డికి పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీలో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి , మాజీ అసెంబ్లీ కో కన్వీనర్ పల్లంశెట్టి పందరి మరియు భారతీయ జనతా పార్టీ మండల కార్యదర్శి పల్లంశెట్టి అరుణ మేము గత 25 సంవత్సరాలుగా పార్టీ కోసం నిరంతరం పని చేస్తూ పార్టీనే నమ్ముకొని ఉన్న మాకు ఎంపీటీసీ టికెట్ ఇవ్వమని జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డిని కోరగా వారు 30 లక్షల రూపాయలు డబ్బులు డిమాండ్ చేశారని పల్లంశెట్టి పందరి తెలిపారు. ఇలా పార్టీ కోసం కష్టపడిన వారికి టికెట్ ఇవ్వకుండా డబ్బులు ఎవరైతే ఇస్తారో వారికి జిల్లా అధ్యక్షులు టికెట్టు అమ్ముకోవడం జరిగిందని, దీనివలన పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదనకు గురయ్యారు. పార్టీలో కష్టపడిన వారికి సరైన గుర్తింపు లేకపోవడంతో వారు పార్టీ పదవికి రాజీనామా చేస్తూ పార్టీలో సాధారణ కార్యకర్తలుగా కొనసాగుతామని తెలియజేస్తూ ఇంతవరకు ఆదరించిన పార్టీకి ధన్యవాదాలు తెలుపుతూ.. పల్లంశెట్టి పందరి, పల్లంశెట్టి అరుణ రాజీనామా లేఖను జిల్లా పార్టీ అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డికి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుకి, రాష్ట్ర పార్టీ అధ్యక్షులుకి తెలియజేస్తూ నా రాజీనామాను ఆదరించవలసిందిగా కోరడమైనది అని పల్లంశెట్టి పందరి తెలిపారు.

# టీడీపీ గెలుపుతో కార్యకర్తలల్లో నూతనోత్సహం: టీడీపీ నాయకులు కొత్తపల్లి స్వామిరంగారెడ్డి,



ప్రజాభూమి పోరుమామిళ్ల :
కలసాపాడు మండలంలో ఎంపీపీ స్థానాన్ని టీడీపీ క్షైవశం చేసుకోవడంతో టీడీపీ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాదని టీడీపీ నాయకులు కొత్తపల్లి స్వామిరంగారెడ్డి పేర్కొన్నారు. కలసపాడు మండలంలో మండల పరిషద్ అధ్యక్ష పీఠం టీడీపీ క్షైవశం చేసుకోవడం జరిగింది. ఈ సందర్బంగా టీడీపీ నాయకులు కొత్తపల్లి స్వామి రంగారెడ్డి మీడియాతో మాట్లాడుతు విద్యావంతుడైన ముట్టే చెన్నయ్యను ఎంపీపీ గా ఎన్నుకోవడంతో కలసపాడు మండలంలో అభివృద్ధికి తొలి అడుగు పడిందని భావిస్తున్నట్లు అయన పేర్కొన్నారు. యువకులు రాజకీయాల్లోకి రావాలనే దిశగా పార్టీ అడుగులు వేస్తుందని అందులో భాగంగా యువకుడైన ముట్టే చెన్నయ్యను, కాశినాయన మండలంలో ఎంపీపీగా కర్నాటి వెంకటరెడ్డిని నియోజకవర్గ ఇంచార్జి మంచూరి సూర్యనారాయణ రెడ్డి ఎంపికచేయడం హర్షించదగ్గ విషయమన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు శ్రీ వైష్ణవి పాఠశాల విద్యార్థుల ఎంపిక



ప్రజా భూమి పోరుమామిళ్ల :
కడప జిల్లా పోరుమామిళ్ల శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. పాఠశాలకు చెందిన అండర్-14 బాలికల విభాగంలో రోషిని హైజంప్, లాంగ్ జంప్ పోటీలకు ఎంపిక కాగా, అండర్-17 బాలుర విభాగంలో రమణ 400 మీటర్ల పరుగు పందెం పోటీకి ఎంపికయ్యాడు. వీరు కర్నూలులో జరగనున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొననున్నారు. అదేవిధంగా, బాస్కెట్‌బాల్ విభాగంలో అండర్-14 క్రీడాకారుడు ఈశ్వర్, అండర్-17 క్రీడాకారుడు మన్విత ఎంపికై తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. రామకృష్ణ కళ్యాణి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను, వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థుల విజయాల పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# వృద్ధులకు అన్నదానం



ప్రజాభూమి, లింగాల:
లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలోని లీలావతి వృద్ధాశ్రమంలో మంగళవారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.చంచల సుబ్బరాయుడు 29వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన కుమారుడు చంచల సుబ్రహ్మణ్యం, వారి కుటుంబ సభ్యులు వృద్ధాశ్ర మంలోని వృద్ధులకు మాంసాహారంతో కూడిన భోజనాన్ని వడ్డించారు. అనంతరం వారికి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, వృద్ధులు పాల్గొన్నారు.

# ఎర్రిపల్లిలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం




ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల మండలంలోని ఎర్రిపల్లి గ్రామంలో మంగళవారం పులివెందుల వ్యవసాయ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సి. ప్రత్యూష, డాక్టర్ డి.వి. శ్రీనివాసులు గ్రామ ప్రజలకు రక్తపోటు పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. అవసరమైన వారికి వైద్య సిబ్బంది సూచనల మేరకు మందులు అందించారు. వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, రక్తపోటు నియంత్రణపై అవగాహన కల్పించారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, సమస్యలు ఎదురైతే వైద్యులను సంప్రదించాలని సూచించారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంతోపాటు, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది కృష్ణవేణి, పి. మాధవీదేవి, ఎస్. శివసౌజన్య, సి. సరస్వతి, జి.వి. సుబ్బమ్మ, ఏఎన్ఎం లక్ష్మీ భార్గవి, ఆశా కార్యకర్తలు వ్యవసాయ కళాశాల తుది సంవత్సరం విద్యార్థులు కూడా శిబిరంలో పాల్గొన్నారు.

ప్రజాభూమి



బుధవారం 28 అక్టోబరు 2026

# కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను సట్టా సభలకు పంపించండి సి.పి.ఐ

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మించల శివకుమార్ పిలుపు??

ప్రజా భూమి ప్రతినిధి
శ్రీ కాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి తిరుపతి జిల్లా లో ఎంపీటీసీ మున్సిపాలిటీ సర్పంచులు స్థానిక సంస్థలలో పేదల కోసం రాజీలేని పోరాటాలు చేస్తున్నటువంటి ఎర్ర జెండా బిడ్డలను చట్టసభలకు వెళితే పట్టణాలు గ్రామాలలో అభివృద్ధి చేస్తారని ఈరోజు తిరుపతి మూడో వార్డు లో పోటీ చేస్తున్నటువంటి రామకృష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్మికులకు శ్రామికులకు వ్యాపారస్తులకు రైతులకు ఉపాధి కూలీలకు పిలుపునివ్వడం జరిగింది ఆయన మాట్లాడుతూ ఎర్ర జెండా పోరాట ఫలితంగా ఎన్నో చట్టాలు తీసుకువచ్చి యువకులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు చట్టాలు తీసుకురావడం జరిగింది అని ప్రజావ్యతిరేక విధానాలపై ప్రతిరోజు ప్రజలతో నిమగ్నమై వారి సమస్యలపై పోరాడుతున్నటువంటి ఎర్రజెండా బిడ్డలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు నిత్యం ప్రజల కోసం ప్రజల సమస్యల కోసం గ్రామాల కోసం వార్డుల కోసం పెరిగిన నిత్యవసర సరుకులు ధరలు తగ్గించాలని పెట్రోలు డిజలు గ్యాస్ విద్యుత్తు ధరలు తగ్గించాలని పోరాటం చేస్తున్నటువంటి ఎర్ర జెండా ముద్దు బిడ్డలను అదే విధంగా భూమి కోసం భుక్తి కోసం పేదలకు ఇంటి స్థలాలపై సాగు భూములకై పోరాడి పంచిన ఘనత ఒక ఎర్రజెండాకే ఉందనిగుర్తు చేశారు 100 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటంలో ఎంతో మంది పేదల కోసం అశువులు అయ్యారని కొనియాడారు రైతులు కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు ఉపాధి హామీ కూలీలు కార్మికులు కర్షకులు వ్యాపారస్తులు సన్నా చిన్నకార రైతులు ఎర్ర జెండా అభ్యర్థులను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో అభ్యర్థి రామకృష్ణ రాజ శివ జనార్ధన్ ఆటో యువిడియన్ నాయకులు బిల్డింగ్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీ దళిత నాయకుడిని పరామర్శించిన శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు

ప్రజా భూమి ప్రతినిధి
శ్రీకాళహస్తి రూరల్



మండలంలోని జగరాజుపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ దళిత నాయకుడు కండువా గురవయ్య ను శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మంగళవారం పరామ ర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, కాలు విరగడంతో గురువయ్య తిరుపతిలోని రుయా ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న అంజూరు శ్రీనివాసులు ఆసుపత్రికి వెళ్ళి ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు.అనంతరం గురువయ్యకు అందిస్తున్న వైద్యం వివరాలను, ఆయన ఆరోగ్య పరిస్థితిని సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో నాయకులు పగడాల రాజు, వేలూరు రమేష్, ప్రసాద్, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పొత్తులో జనసేనకు వరదయ్యపాలెం జడ్పీటీసీ బీఫామ్.. అభ్యర్థిగా తడ శ్రీనివాసులు!

ప్రజా భూమి ప్రతినిధి:
వరదయ్యపాలెం



తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూటమి పార్టీల మధ్య సీట్ల కేటాయింపు ప్రక్రియలో భాగంగా జడ్పీటీసీ స్థానాన్ని జనసేన పార్టీకి కేటాయించారుఈ మేరకు జనసేన పార్టీ తరఫున తడ శ్రీనివాసులు జడ్పీటీసీ అభ్యర్థిగా బీఫామ్ అందుకున్నారు. కూటమి పొత్తులో భాగంగా వరదయ్యపాలెం మండల జడ్పీటీసీ స్థానాన్ని జనసేనకు కేటాయించడంతో ఆ పార్టీ తరఫున తడ శ్రీనివాసులు అభ్యర్థిత్వం ఖరారైంది. పార్టీ తరఫున బీఫామ్ అందుకున్న ఆయన ఎన్నికల బరిలో నిలిచేందుకు సిద్ధమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటులో భాగంగా జరిగిన ఈ కేటాయింపు వరదయ్యపాలెం మండల రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. జనసేన పార్టీ అభ్యర్థిగా తడ శ్రీనివాసులు బరిలోకి దిగనుండటంతో మండలంలో జడ్పీటీసీ ఎన్నికలపై రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది.

# బొమ్మ, బొరుసుతో అనుపల్లె టిడిపి ఎంపిటిసి అభ్యర్థి కౌసల్య కుమ్మర ఎంపిక

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం.



రామచంద్రపురం మండలంలో పరిషత్ ఎన్నికలలో అనుపల్లి టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి ఎంపిక కోసం బొమ్మ బొరుసు వేసి కుమ్మర కౌసల్యను టిడిపి ఎంపీటీసీ అభ్యర్థిగా ఎంపిక చేశారు. సోమవారం ఎంపీటీసీ అభ్యర్థి ఎంపికలో తీవ్ర పోటీ నెలకుంది. నామినేషన్ల ప్రక్రియలో టిడిపి నుండి ఐదు మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. అందులో ముగ్గురు అభ్యర్థులు పోటీలో నుండి తప్పుకోవడంతో చివరగా కుమ్మర కౌసల్య, జల్లా సౌందర్యాలు పోటీ పడుతుండగా ఎంపీటీసీ పరిధిలోని టిడిపి నాయకులు అందరూ సమావేశమై బొమ్మ....బొరుసు వేస్తాం అభ్యర్థుల అదృష్టాన్ని పరీక్షించుకోండని తీర్మానించారు. దీంతో కుమ్మర కౌసల్య బొమ్మ.ను కోరుకోగా.. జల్లా సౌందర్య బొరుసు కోరుకుంది. బొమ్మ.... బొరుసు వేయగా బొమ్మ పడి టిడిపి ఎంపిటిసి అభ్యర్థిగా కుమ్మరి కౌసల్యాను వరించింది. దీంతో టిడిపి అధిష్టానం, ఎమ్మెల్యే పులివర్తి నాని కుమ్మరి కౌసల్యకు టిడిపి బీఫారం అందజేసి పోటీలో నిలిచారు. మిగిలిన అభ్యర్థులు కే జయంతి, జల్లా సౌందర్యలు తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారు. అనుపల్లి లో అందరం కలిసికట్టుగా పనిచేసి టిడిపి ఎంపిటిసి అభ్యర్థి కుమ్మరి కౌసల్యాను అఖండ మెజారిటీతో గెలిపిస్తామని టిడిపి నాయకులు తెలిపారు.

# పార్లపల్లిలో ఇరువర్గాల మధ్య ఘర్షణ.. కత్తులు, కర్రలతో దాడి

## పలువురికి రక్తగాయాలు.. • ఘటనాస్థలాన్ని పరిశీలించి, క్షతగాత్రులను విచారించిన ఎస్ఐ హరిప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి:
బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలం పార్లపల్లి గ్రామంలోని అరుంధతి వాడలో సోమవారం సాయంత్రం ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. గతంలో జరిగిన వివాదాల నేపథ్యంలో ఇరువర్గాల మధ్య మరోసారి గొడవ చెలరేగినట్లు సమాచారం. ఈ ఘర్షణలో కర్రలు, కత్తులతో దాడులు జరగడంతో పలువురికి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన సుబ్రహ్మణ్యంను మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించారు.

**గత వివాదాలే ఘర్షణకు కారణమా?**

గ్రామస్థుల సమాచారం ప్రకారం.. సుమారు నాలుగు నెలల క్రితం గ్రామంలో జరిగిన మాతమ్మ కొలుపుల సందర్భంగా బద్రి, జగదీష్ కుటుంబ సభ్యులకు, బాలాజీ, హరి, సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులకు మధ్య చిన్నపాటి గొడవ జరిగింది. అప్పట్లో గ్రామ పెద్దలు జోక్యం చేసుకొని ఇరువర్గాలకు సర్దిచెప్పి రాజీ కుదిర్చారు. అలాగే నెల రోజుల క్రితం తొట్టంబేడు మండలం తంగెళ్లపల్లి క్రాస్ వద్ద బద్రి, సుబ్రహ్మణ్యం మధ్య మద్యం సేవించిన అనంతరం గొడవ జరగగా,

**ఆ వివాదాన్ని కూడా గ్రామ పెద్దలు పరిష్కరించినట్లు తెలిసింది.**

ప్రశ్నించడంతో ఘర్షణ జరిగినట్లు సమాచారం ఈ నేపథ్యంలో సోమవారం సుబ్రహ్మణ్యం మామ మరణించడంతో అంత్యక్రియలు పూర్తయిన అనంతరం బద్రి, జగదీష్ మరో ఇద్దరితో కలిసి బాలాజీ ఇంటి సమీపంలో తిరుగుతున్నట్లు సమాచారం. దీనిని గమనించిన బాలాజీ కుటుంబ సభ్యులు వారు అక్కడ ఎందుకు తిరుగుతున్నారని ప్రశ్నించడంతో వాగ్వాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో బద్రి, జగదీష్‌తో పాటు వారితో వచ్చిన మరో ఇద్దరు వ్యక్తులు బాలాజీ, సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులపై కర్రలతో దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అనంతరం శ్రీకాళహస్తి పట్టణంలోని ఎం.ఎం. వాడకు చెందిన చెట్టోడు అలియాస్ మునికుమార్, సాయి కత్తులతో దాడికి పాల్పడినట్లు సమాచారం.

**సుబ్రహ్మణ్యంకు తీవ్ర గాయాలు**

ఈ దాడిలో సుబ్రహ్మణ్యం ఎడమ కన్ను పైన నుదుటి భాగంలో గాయమవడంతో పాటు ముక్కుకు తీవ్ర గాయమైంది. బాలాజీ తలపై కూడా రక్తగాయాలయ్యాయి. వైద్యులు బాలాజీ తలకు ఐదు కుట్లు వేయగా, సుబ్రహ్మణ్యం నుదుటిపై నాలుగు కుట్లు, మరోచోట మూడు కుట్లు వేసినట్లు తెలిసింది. సుబ్రహ్మణ్యం ముక్కుకు తీవ్ర గాయం కావడంతో శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించినట్లు సమాచారం. దీంతో మెరుగైన చికిత్స కోసం ఆయనను తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘర్షణలో బద్రి కుడికాలి మడమ వద్ద గాయమవడంతో పాటు కాలు బెణికినట్లు తెలిసింది. బాలాజీ భార్య, మేనకోడలు సహా మరో ఇద్దరు మహిళలకు కూడా స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని



శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ ఘటనకు సంబంధించి వైద్య-న్యాయ కేసులు (ఎంఎల్‌సీ) నమోదైనట్లు సమాచారం. బద్రి, జగదీష్‌లకు కూడా గాయాలు కావడంతో వారు ఆసుపత్రిలో చేరినట్లు తెలిసింది. ఘటనాస్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ హరిప్రసాద్ పార్లపల్లిలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగినట్లు సమాచారం అందిన వెంటనే బి.ఎన్. కండ్రిగ ఎస్ఐ హరిప్రసాద్ ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఘర్షణకు దారితీసిన కారణాలు, ఇరువర్గాల మధ్య గతంలో జరిగిన వివాదాలు, తాజా ఘటనలో పాల్గొన్న వారి వివరాలపై ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కలిసి, వారి నుంచి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇరువర్గాల మధ్య అసలు ఏం జరిగింది? ఘర్షణకు దారితీసిన పరిస్థితులు ఏమిటి? దాడిలో ఎవరెవరు పాల్గొన్నారు? అనే అంశాలపై ఎస్ఐ హరిప్రసాద్ విచారణ చేపట్టి, అందుబాటులో ఉన్న వివరాలు, బాధితుల వాంగ్మూలాలు, వైద్య నివేదికల ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నారు. విచారణలో వెల్లడయ్యే అంశాల ఆధారంగా చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

గతంలోనూ కేసు నమోదైనట్లు సమాచారం పోలీసు నివేదికలో పేర్కొన్న వివరాల ప్రకారం.. బద్రి, జగదీష్‌లపై గతంలో పార్లపల్లి గ్రామంలోని క్రికెట్ మైదానం వద్ద జరిగిన గొడవకు సంబంధించి కేసు నమోదైంది. ఆ ఘటనలో జగదీష్ క్రికెట్ బ్యాట్‌తో ఓ బాలుడి తలపై కొట్టినట్లు సమాచారం. ఈ కేసు న్యాయస్థానంలో విచారణకు రావాల్సి ఉన్నట్లు తెలుస్తోంది.గతంలో వీరిపై బైండోవర్ చర్యలు కూడా తీసుకున్నట్లు సమాచారం. అయితే, ఆ గడువు ముగియడంతో పాత రికార్డులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

**పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి రానున్న పూర్తి వివరాలు**

పార్లపల్లిలో జరిగిన ఈ ఘర్షణకు సంబంధించి ఇరువర్గాల వాదనలు, క్షతగాత్రుల వాంగ్మూలాలు, వైద్య నివేదికలు, ఘటనలో పాల్గొన్న వ్యక్తుల పాత్రపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. విచారణ పూర్తయిన అనంతరం ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి -పీవో, ఏపీవోలకు తొలి దశ శిక్షణలో ఎంపీడీవో వెంకటరత్నమ్మ

ప్రజా భూమి ప్రతినిధి: బుచ్చినాయుడు కండ్రిగ త్వరలో జరగనున్న మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (ఎంపీటీసీ), జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (జెడ్పీటీసీ) ఎన్నికల విధులను ప్రతి అధికారి బాధ్యతాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని మండల అభివృద్ధి అధికారి వెంకటరత్నమ్మ సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ఎన్నికల సంఘం నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ విధులు నిర్వర్తించాలని ఆమె పేర్కొన్నారు. బుచ్చినాయుడు కండ్రిగ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎన్నికల విధులకు కేటాయించిన ప్రిసైడింగ్ అధికారులు సహాయ ప్రిసైడింగ్ అధికారులు కు తొలి దశ శిక్షణ కార్యక్రమం నిర్వహించారుమండల విద్యాశాఖ అధికారులు రవీంద్రనాథ్, ముని సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటరత్నమ్మ మాట్లాడుతూ, ఎన్నికల విధులకు సంబంధించి



రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలను అధికారులు క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సూచించారు. ఎన్నికల విధుల కరదీపికను పూర్తిగా చదివి, అందులో పొందుపరిచిన అంశాలపై స్పష్టమైన అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి అధికారి అప్రమత్తంగా వ్యవహరిస్తూ, తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో నిబంధనల ఉల్లంఘనలకు తావులేకుండా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని, పోలింగ్ ప్రక్రి యలో ఎదురయ్యే సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు అధికారులు ముందస్తు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎన్నిక ల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు.

**ఎన్నికల విధులపై అవగాహన కల్పించిన విషయ నిపుణులు**

శిక్షణ కార్యక్రమంలో విషయ నిపుణులు యువశ్రీ మురళి, నల్లపాటి సురేష్, లీలా కృష్ణ పాల్గొని పీవోలు, ఏపీవోలకు ఎన్నికల విధులు, బాధ్యతలు, పోలింగ్ నిర్వహణలో పాటించాల్సిన నియమ నిబంధనలు, పోలింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రక్రియలో అనుసరించాల్సిన విధానాలను వివరించి, అధికారులు తమ విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ శిక్షణ ద్వారా ఎన్నికల విధులకు కేటాయించిన అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఎన్నికల విధులకు కేటాయించిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 3వ వార్డులో"గ్యాస్ సిలిండర్" పై ఓటు వేసి గెలిపించాలి -కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థి శ్రీనివాస్ జెమిని

- 3వ వార్డులో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేపట్టిన శ్రీనివాస్ జెమిని.
- ఇంటింటికి తిరుగుతూ,స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రచారం.

ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట.

నాయుడుపేట మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 3వ వార్డులో హరాహోరీగా ప్రచారశీ జరుగుతుంది.. ఈ క్రమంలో మంగళవారం స్వతంత్ర అభ్యర్థి కౌన్సిలర్ గా పోటీ చేసిన ఎన్.శ్రీనివాస్ జెమిని ఎన్నికల ప్రచారం చేపడుతూ "గ్యాస్ సిలిండర్ "గుర్తుపై మీ ఓటును ముద్రించి అఖండ విజయం చేకూర్చాలని స్థానిక ప్రజలను కోరారు. అనంతరం 3వ వార్డులో ప్రతి ఇంటింటికి తిరుగుతూ నేరుగా ప్రజలను కలుస్తూ, స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు..... అనంతరం ఓటర్ల కు కరపత్రాలను పంపిణీ చేస్తూ "3వ వార్డులో ఉన్న ఎన్. ఎస్.ఆర్ కాలనీ,భరత్ నగర్, విన్నమాల రోడ్డు,ప్రాంత ప్రజలు ఒక్కసారి ఆలోచించి యువకుడు శ్రీనివాస్ జెమినీ కి "గ్యాస్ సిలిండర్"గుర్తు



పై మీ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం శ్రీనివాస్ జెమిని మాట్లాడుతూ స్థానిక 3వ వార్డులో ఉన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామని ప్రజలకు వివరించారు. స్థానిక ప్రజలు స్థానికంగా ఉండే వ్యక్తి నాకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి,3వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని



ఈ సందర్భంగా శ్రీనివాస్ జెమిని పేర్కొన్నారు. అనంతరం వార్డు అభివృద్ధి, త్రాగునీరు,డ్రైనేజీ మౌలిక సదుపాయాల కల్పన పై ప్రజలకు అవగాహన కల్పించారు..ప్రజలతో నేరుగా మాట్లాడి 3వ వార్డు ప్రజలు మద్దతు పలికి "గ్యాస్ సిలిండర్" పై మీ ఓటును వేసి శ్రీనివాస్ జెమిని అనే నన్ను గెలిపించాలని కోరారు...ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మంగళపూరి వేణుమాధవ్, శ్రీపతి వెంకటకృష్ణ,ఏబీవీపీ నాయకులు తడుకు చందు, మహిళలు చెంగమ్మ ఉన్నారు.

# ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించాలి -కమిషనర్ ఎం.జయకృష్ణ

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి నగరపాలక సంస్థకు జరగనున్న 2వ సాధారణ ఎన్నికలు - 2026 నేపథ్యంలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించాలని కమిషనర్ ఎం. జయకృష్ణ తెలిపారు. సోమవారం కచ్చపి ఆడిటోరియంలో ఎన్నికల విధులపై ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, సహాయక సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణకు నగరపాలక పరిధిలో విధులు నిర్వహించనున్న ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, సహాయక సిబ్బంది హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రిటర్నింగ్



ఆఫీసర్ భరత్ నాయక్ హాజరయ్యారు.

శిక్షణలో బోధించిన ప్రధాన అంశాలు:

1.మాక్ పోలింగ్ ఆవశ్యకత: పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు బ్యాలెట్ బాక్స్ ఖాళీగా ఉందని పోలింగ్ ఏజెంట్లకు చూపించి మాక్ పోలింగ్ నిర్వహించాలి.

2.సీలింగ్ విధానం: బ్యాలెట్ బాక్స్, గ్రీన్ పేపర్ సీల్ పై ఉన్న సీరియల్ నంబర్లను నమోదు చేసుకుని సీల్ చేయాల్సిన విధానం.

3.ఓటరు గుర్తింపు: మార్క్ కాపీ ఆఫ్ ఎలక్టోరల్ రోల్, ఓటరు గుర్తింపు పత్రాల పరిశీలన.

4.నిష్పక్షపాతంగా విధులు:ఏ పార్టీకి అనుకూలంగా వ్యవహరించకుండా, ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని సూచించారు.

కమిషనర్ జయకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల విధులు అత్యంత బాధ్యతాయుతమైనవి. ప్రతి ప్రిసైడింగ్ అధికారి అప్రమత్తంగా ఉండి, ఎలాంటి చిన్న పొరపాటుకు తావులేకుండా ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలి. వచ్చిన ఓటర్ల పట్ల మర్యాదగా వ్యవహరించాలని ఆదేశించారు. అడిషనల్ కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, లా అండ్ ఆర్డర్ అంశాలపై దిశానిర్దేశం చేశారు. రిటర్నింగ్ ఆఫీసర్ భరత్ ఫారాల నిర్వహణపై, సాంకేతిక అంశాలపై శిక్షణ ఇచ్చారు.

# చిత్తూరులోని స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్లను పరిశీలించిన చిత్తూరు సబ్ డివిజన్ డీఎస్పీ జె. వెంకటనారాయణ





ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించడంతో పాటు, ఓట్ల లెక్కింపు ప్రక్రియకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు కల్పించాలనే లక్ష్యంతో చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ ఆదేశాల మేరకు చిత్తూరు సబ్ డివిజన్ డీఎస్పీ జె. వెంకటనారాయణ చిత్తూరులోని ఎస్ వి సెట్ కళాశాల, ఇంజినీరింగ్ కళాశాల, పివికేఎన్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్లను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతా ఏర్పాట్లు, కౌంటింగ్ కేంద్రాల పరిసరాలు, పోలీసు బందోబస్తు, సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ, రాకపోకల నియంత్రణ తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా డీఎస్పీ జె. వెంకటనారాయణ మాట్లాడుతూ... ఎన్నికలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతర నిఘా కొనసాగించాలని, భద్రతా విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని పోలీసు సిబ్బందికి సూచించారు. ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ప్రజలకు, ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని డీఎస్పీ స్పష్టం చేశారు.

# ఎంబీయూ మొట్టమొదటి పీహెచ్‌డీ కుప్పిరెడ్డి గిరీష్ కుమార్'కు ప్రధానం..!

## ఇన్ఫెక్షన్లకు చెక్ పెట్టేలా 'రీట్రాక్టబుల్ సిరింజ్' రూపకల్పన



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి..

చంద్రగిరి మండలం, ఏ.రంగంపేట సమీపంలోని మోహన్ బాబు విద్యాసంస్థలు 2022లో యూనివర్సిటీగా రూపాంతరం చెందింది. యూనివర్సిటీ మొట్టమొదటి పి.హెచ్.డి'ని స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ కె. సారథి పర్యవేక్షణలో పీ.హెచ్.డీ స్కాలర్ కుప్పిరెడ్డి గిరీశ్ కుమార్ కి ఓపెన్ డిఫెన్స్ ఎగ్జామినేషన్ ను అక్టోబర్ 26, 2026 పూర్తి చేసి పి.హెడ్.డి పట్టాని పొందడానికి అర్హునిగా ప్రకటించారు. ఈ పరిశోధనలో రక్తం ద్వారా సోకే ఇన్ఫెక్షన్లను అరికట్టడానికి, నీడిల్-స్టిక్ గాయాలను నివారించడానికి, సిరింజ్ పునరుపయోగం అడ్డుకోవడానికి ఒక స్వదేశీ 'రీట్రాక్టబుల్ నీడిల్ సేఫ్టీ సిరింజ్'ను ఆవిష్కరించారు. ఈ ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణకు పేటెంట్ లభించడమే కాకుండా, వాణిజ్య ఉత్పత్తి కోసం హెర్విక్ హెల్త్‌కేర్ సంస్థ లైసెన్స్ పొందింది. ?అకాడమిక్ పరిశోధనను ఆచరణాత్మక వైద్య నూతన ఆవిష్కరణగా మార్చిన ఈ పరిశోధన ద్వారా మొట్టమొదటి పి.హెచ్.డి'ని కుప్పిరెడ్డి గిరీష్ కుమార్ యూనివర్సిటీ అందజేస్తున్నది. ఈ సందర్భంగా ఛాన్సలర్, డా. ఎం. మోహన్ బాబు, ప్రో-ఛాన్సలర్ విష్ణు మంచు, వైస్-ఛాన్సలర్ డా. వెంకటరమణ, రీసెర్చ్ స్కాలర్ కుప్పిరెడ్డి గిరీష్ కుమార్ ను, గైడ్ గా వ్యవహరించిన రిజిస్ట్రార్ కె. సారథిని అభినందించారు.హా

# నాయుడుపేట పురపోరులో వైకాపా ప్రచార హోరు; తంబిరెడ్డి కుటుంబమే అభివృద్ధికి సరైన నాయకత్వమంటూ ఎంపీ గురుమూర్తి, కిలివేటి ప్రశంసలు

- శ్రీనివాసపురం, బిరదవాడ, జువ్వలపాలెం ప్రాంతాల్లో రాజేశ్వరమ్మ నేతృత్వంలో అంగరంగ వైభవంగా ఇంటింటి ప్రచారం
- జువ్వలపాలెంలో రూ.50 లక్షలతో రోడ్ల నిర్మాణం; వైకాపా హయాంలోనే పట్టణం అభివృద్ధి చెందిందంటూ కిలివేటి
- చైర్‌పర్సన్, కౌన్సిలర్ ఎన్నికల్లో రెండు అమూల్యమైన ఓట్లు ఫ్యాన్ గుర్తుకే; రాజేశ్వరమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపు





ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.

నాయుడుపేట మున్సిపాలిటీ ఎన్నికల సమరంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార హోరుతో దూసుకుపోతోంది. మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి తంబిరెడ్డి రాజేశ్వరమ్మ నేతృత్వంలో సోమవారం ఉదయం 7, 8 వార్డుల పరిధిలోని శ్రీనివాసపురం, బిరదవాడ, జువ్వలపాలెం ప్రాంతాల్లో విస్తృత ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.రాజేశ్వరమ్మతో పాటు ఆమె కుమారులు తంబిరెడ్డి మోహన్‌రెడ్డి, తంబిరెడ్డి సురేశ్‌రెడ్డి, తంబిరెడ్డి హేమకుమార్‌రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో వైకాపా అధికారిక గుర్తు అయిన 'ఫ్యాన్' గుర్తుపై ఓటు వేసి, రాజేశ్వరమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో నాయుడుపేట పట్టణంతో పాటు జువ్వలపాలెం ప్రాంతం ఎంతగానో అభివృద్ధి చెందిందని కొనియాడారు. ప్రత్యేకించి జువ్వలపాలెంలో రూ.50 లక్షల నిధులతో మెరుగైన రోడ్ల నిర్మాణం చేపట్టి, ప్రజల రవాణా ఇబ్బందులను తొలగించామని స్పష్టం చేశారు. కరోనా మహమ్మారి విజృంభించిన కష్టకాలంలో సైతం తమ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలిచి నిత్యావసరాలు, వైద్య సేవలు అందించిందని గుర్తుచేశారు. వృద్ధులు, వికలాంగులకు ప్రతి నెల మొదటి రోజే సంక్షేమ పెన్షన్లు అందిస్తూ పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నామని తెలిపారు. ప్రజలకు నిరంతరం మంచి చేసే వైకాపాకు మళ్లీ పట్టం కట్టాలని, నాయుడుపేట సర్వతోముఖాభివృద్ధికి తంబిరెడ్డి రాజేశ్వరమ్మను చైర్‌పర్సన్‌గా ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు తిరుపతి ఎంపీ గురుమూర్తి సీఎస్ తేజా సెంటర్ నుంచి ప్రచారాన్ని చేపట్టి, అంగడి షాపులు, తినుబండార దుకాణాలు, కాడల వద్ద ప్రతి ఒక్కరినీ కలిసి ఆప్యాయంగా పలకరిస్తూ పాంప్లెట్లు అందజేశారు. తంబిరెడ్డి కుటుంబం ప్రజలకు సేవ చేసే మంచి కుటుంబమని, వారికి అవకాశం ఇస్తే నాయుడుపేట మున్సిపాలిటీలో అభివృద్ధి ఖచ్చితంగా జరుగుతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి బట్టబయలవుతుందని, తంబిరెడ్డి కుటుంబం అధికారంలోకి వస్తే నాయుడుపేటను రాష్ట్రంలోనే నంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతారని భరోసా ఇచ్చారు. తంబిరెడ్డి మోహన్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, సురేష్‌రెడ్డి కుటుంబ సభ్యుల సేవా కార్యకలాపాలను ప్రస్తావిస్తూ, మంచి వారికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలో మౌలిక వసతులు, అన్ని రంగాల్లో అభివృద్ధికి తంబిరెడ్డి కుటుంబం ప్రాధాన్యమిస్తుం దని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మరోసారి తంబిరెడ్డి కుటుంబం ప్రజల పట్ల ఆప్యాయత కలిగిన, సేవా దృష్టి కలిగిన కుటుంబమని పేర్కొన్నారు. వారికి అవకా శం ఇస్తే మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపడతారని, మంచి నాయకత్వానికి ప్రజలు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. చైర్‌పర్సన్, కౌన్సిలర్ ఎన్నికల్లో రెండు అమూ ల్యమైన ఓట్లను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 'ఫ్యాన్' గుర్తుపై వేసి, తంబిరెడ్డి రాజేశ్వరమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కలికి మాధవరెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి, చదలవాడ కుమార్, ఒట్టూరు కిషోర్‌కు మార్ యాదవ్ తదితర నాయకులు, స్థానిక ప్రజలు, మహిళలు, వైకాపా శ్రేణులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు

# రేణిగుంటలో జడ్పీటీసీ ఇద్దరి మధ్య పోటీ.. నాలుగు ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు



ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట మండలంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపై ఆసక్తి నెలకొంది. జడ్పీటీసీ స్థానానికి ఇద్దరు అభ్యర్థులు పోటీలో నిలిచారు. బీజేపీ తరపున జీపాలెం తేజోవతి, వైఎస్సార్‌సీపీ తరపున గంగారి సుజాత బీ-ఫారాలు అందుకోవడంతో వీరిద్దరి మధ్య ప్రధాన పోటీ జరగనుంది. మండలంలోని మొత్తం 21 ఎంపీటీసీ స్థానాలకు గాను కూటమి నాయకులు 17 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన నాలుగు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. రేణిగుంట సెగ్మెంట్-3, సెగ్మెంట్-5తో పాటు సూరప్ప కసం , గుత్తివారిపల్లి ఎంపీటీసీ స్థానాల్లో అభ్యర్థుల మధ్య పోటీ నెలకొంది. దీంతో మండలంలో జడ్పీటీసీ స్థానంతో పాటు నాలుగు ఎంపీటీసీ స్థానాలకు జరగనున్న ఎన్నికల ఫలితాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# భక్తులకు మెరుగైన సౌకర్యాలు, వివిధ విభాగాల పనితీరుపై టీటీడీ ఈవో సమీక్ష



ప్రజా భూమి ప్రతినిధి,తిరుమల

తిరుమల శ్రీవారి వార్షిక, నవరాత్రి బ్రహ్మోత్సవాలను టీటీడీలోని అన్ని విభాగాల అధికా రులు, సిబ్బంది సమష్టి కృషితో విజయ వంతంగా నిర్వహించారని టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర హర్షం వ్యక్తం చేశారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం తోపాటు, స్వామివారి వాహన సేవలు, మూలమూర్తి దర్శనాన్ని సంతృప్తికరంగా అందించడంలో సమన్వయంతో పనిచేసిన ప్రతి ఒక్కరినీ ఆయన హృదయపూర్వకంగా అభినందించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో బ్రహ్మోత్సవాల నిర్వహణ, భక్తులకు కల్పించిన సౌకర్యాలు, వివిధ విభాగాల పనితీరును ఈవో సమీక్షించారు.

**భక్తుల సంతృప్తే మన సేవలకు కొలమానం**

ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల తొలి రోజుల్లో ఎదురైన చిన్నపాటి ఇబ్బందులను గుర్తించి, అవసరమైన సవరణలు చేపడుతూ భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేశారని తెలిపారు. ఆలయంలో, వెలుపల గార్డెన్, ఎలక్ట్రికల్ విభాగాలు ఏర్పాటు చేసిన పుష్పాలంకరణలు, విద్యుత్ దీపాలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయని చెప్పారు. ముఖ్యంగా తిరుపతి నగరంలో ఏర్పాటు చేసిన శోభాయమానమైన విద్యుత్ అలంకరణలు భక్తులకు కనువిందు చేశాయని పేర్కొన్నారు.

**అన్నప్రసాదం నుంచి పారిశుధ్యం వరకు సేవల్లో సమర్థత**

అన్నప్రసాదం విభాగం లక్షలాది మంది భక్తులకు రుచికరమైన, నాణ్యమైన అన్నప్రసాదాలను విస్తృతంగా అందించిందని ఈవో ప్రశంసించారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించారని, ఆరోగ్యశాఖ తిరుమలలో నిరంతర పారిశుధ్య నిర్వహణలో చక్కటి పనితీరు కనబరిచిందని అభినందించారు.

**ఇంజినీరింగ్ పనుల్లో జాప్యం నివారించాలి**

టీటీడీలోని వివిధ విభాగాలకు అవసరమైన పనులను ఇంజినీరింగ్ విభాగం సకాలంలో పూర్తి చేసిందని ఈవో పేర్కొన్నారు. భవిష్యత్తులో సివిల్, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్ తదితర పనుల్లో జాప్యం జరగకుండా ముందస్తు కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. మార్కెటింగ్ విభాగం ముడిసరుకుల కొనుగోలుకు కనీసం 90 రోజుల ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

**శ్రీవారి సేవకులు, విద్యార్థుల సేవలు ప్రశంసనీయం**

శ్రీవారి సేవకులు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థినీ విద్యార్థులు భక్తులకు అందించిన సేవలు అభినందనీయమని ఈవో కొనియాడారు. బ్రహ్మోత్సవాల వాహన సేవలను ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారాల ద్వారా తిరుమలకు రాలేని కోట్లాది మంది భక్తులకు చేరువ చేసిందని తెలిపారు. వచ్చే ఏడాది మరింత ఆకర్షణీయమైన కార్యక్రమాలతో భక్తులను అలరించేలా ప్రసారాల నాణ్యతను, కార్యక్రమాల రూపకల్పనను మెరుగుపరచాలని సూచించారు.

**దేశవ్యాప్త కళా వైభవంతో కనువిందు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు**

నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన వేలాది మంది కళాకారులు వాహన సేవల ముందు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయని ఈవో తెలిపారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కళా వైభవాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలను నిర్వహించిన సంబంధిత విభాగాలను అభినందించారు.

**భవిష్యత్ బ్రహ్మోత్సవాలకు మరింత పటిష్టమైన ప్రణాళికలు**

ఈ సమావేశంలో టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో (విద్య, ఆరోగ్యం) సి. గోపీనాథ్, సీవీఎస్వో మురళీకృష్ణ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ విభాగాల పనితీరును ఈవోకు వివరించారు. అనంతరం వివిధ విభాగాధిపతులు బ్రహ్మోత్సవాల నిర్వహణపై రూపొందించిన నివేదికలను నాలుగు ప్రధాన అంశాల ఆధారంగా సమర్పించారు.

1. శాశ్వతంగా కొనసాగించాల్సిన కార్యక్రమాలు
2. ప్రణాళిక ప్రకారం అమలు కాని కార్యక్రమాలు
3. అనూహ్యంగా ఎదురైన సమస్యలు -- తీసుకున్న దిద్దుబాటు చర్యలు
4. మరింత మెరుగుపరచాల్సిన అంశాలు

ఈ అంశాలపై సమీక్షిస్తూ, విజయవంతమైన కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొన సాగించడం, లోపాలను సరిదిద్దుకోవడం, అనూహ్య సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేలా ముందస్తు కార్యాచరణ రూపొందించడం, భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించడం వంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో టీటీడీలోని అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# రేణిగుంట జడ్పీటీసీ కూటమి అభ్యర్థిగా జి. పాల్యం తేజోవతి ఖరారు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ చేతుల మీదుగా బీ-ఫారం స్వీకరణ. రేణిగుంట మండల జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా జీ. పాల్యం తేజోవతి ఖరారయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ చేతుల మీదుగా ఆమె బీ-ఫారం అందుకున్నారు. కూటమి తరపున తనకు జడ్పీటీసీ అభ్యర్థిగా అవకాశం కల్పించడంపై తేజోవతి సంతోషం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రేణిగుంట మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని, ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు. ప్రజల ఆదరాభిమానాలతో ఎన్నికల్లో విజయం సాధించి మండల అభివృద్ధికి కృషి చేస్తానని తేజోవతి తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులకు బి పారాలు అందించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తిలోని నా నివాసంలో శ్రీకాళహస్తి మండలం ఎంపీటీసీ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేయడం జరిగింది. పార్టీ కోసం క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేసే నాయకులు, కార్యకర్తల సేవలను ఎప్పటికీ మరువబోమని మరోసారి నిరూపితమైంది. పార్టీ కష్టకాలంలో వెన్నెముకలా నిలబడి కష్టపడిన వారికి తగిన గుర్తింపు, పోరాడిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం దక్కేలా చూస్తాము. మండల పరిషత్ ఎన్నికల్లో మనమందరం కలిసికట్టుగా శ్రమించి శ్రీకాళహస్తి మండలంలో అన్నీ ఎంపీటీసీ స్థానాలు కైవసం చేసుకుందాం.



# ఆర్ సి పురం లో 5 ఎంపీటీసీ స్థానాలలో టిడిపి అభ్యర్థులు ఏకగ్రీవం

## 4 ఎంపీటీసీ స్థానాలలో 14 మంది అభ్యర్థులు. పోటీ - టిడిపి= 4, వైసీపీ =4, స్వతంత్ర అభ్యర్థులు= 6 మంది




ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం

మండలంలోని 9 ఎంపీటీసీ స్థానాలలో ఐదు ఎంపిటిసి స్థానాలను టిడిపి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని మండల ఎన్నికల అధికారిణి ఎస్ వసంతాభాయ్ తెలిపారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ అనుపల్లె, సికె పల్లె, నడవలూరు, దేసూరు కండ్రిగ ఎంపిటిసి స్థానాలకు 14 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారని, అందులో టిడిపి =4, వైసీపీ=4, స్వతంత్ర అభ్యర్థులు =6 మంది అభ్యర్థులు ఉన్నారని తెలిపారు. నెత్త కుప్పం= ఈ రాధిక, కుప్పం బాదూరు = కోరా హరిప్రసాద్, సి రామాపురం = కొట్టే నరసింహారెడ్డి, కమ్మ కండ్రిగ = కే నలిని, సొరకాయల పాలెం= కే సునీతా టిడిపి అభ్యర్థులు ఏకగ్రీమయ్యారు. అనుపల్లె ఎంపీటీసీ స్థానానికి టిడిపి= కుమ్మర కౌసల్య, వైసిపి= బి నందిని, స్వతంత్ర అభ్యర్థి జై శారద, సికేపల్లి ఎంపీటీసీ స్థానానికి టిడిపి= ఎం మాధవయ్య, వైసిపి = కె దొరస్వామి, నడవలూరు టిడిపి= కే ధనంజయులు, వైసిపి= కె కర్ణ, స్వతంత్ర అభ్యర్థులుగా కె. కృష్ణయ్య, కె త్రివేణి, దేసూరు కండ్రిగ ఎంపీటీసీ స్థానానికి టిడిపి= ఈ కళావతి, వైసిపి = మునెమ్మ, స్వతంత్ర అభ్యర్థులుగా కె. ముని లక్ష్మి కె. అలేఖ్య, వై రేణుక లు పోటీలు ఉన్నారని ఆమె తెలిపారు. 4 ఎంపీటీసీ స్థానాలలో 14 మంది అభ్యర్థులకు గుర్తులు కూడా కేటాయించడం అయిందని పేర్కొన్నారు. మిగిలిన అభ్యర్థులు తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నట్లు ఆమె వెల్లడించారు. ఏకగ్రీవమైన టిడిపి ఎంపీటీసీ అభ్యర్థులకు ఎంపిక ధ్రువపత్రాలను ( డిక్లరేషన్ పారాలు ) త్వరలో అందజేస్తామన్నారు. ఎన్నికలలో అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమాలను తప్పక పాటించాలని ఆమె సూచించారు. ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజాభూమి

జనరల్ 10

బుధవారం 28 అక్టోబరు 2026

# మహిళా విద్యార్థినులకు 'ఉచిత ఆధార్ ప్రయాణం' శాపమా?

- పద్మావతి కళాశాల వద్ద బస్సులు ఆపని ఆర్టీసీ.. రోడ్లపై గంటల తరబడి పడిగాపులు!
- 'అందరూ ఆధార్ ఫ్రీ టికెట్లే' అంటూ సిబ్బంది చిన్నచూపుతో నిలపకుండా వెళ్తున్న ఆర్టీసీ బస్సులు..
- సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు బస్టాప్‌లోనే ఎదురుచూపులు..
- చంద్రగిరి, తిరుపతి మార్గాల్లో తీవ్ర ఇబ్బందులు..

ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి: (చంద్రగిరి) ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన 'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం' క్షేత్రస్థాయిలో విద్యార్థినుల పాలిట శాపంగా మారుతోందా? ఆధార్ కార్డు చూపిస్తే ప్రయాణం ఉచితమంటూ పాలకులు ఘనంగా ప్రకటనలు గుప్పిస్తున్నా, వాస్తవ పరిస్థితులు మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నాయి. తిరుపతికి అతి సమీపంలో, లక్షలాది మంది విద్యనభ్యసించిన ఎంతో ప్రతిష్ఠాత్మకమైన శ్రీ పద్మావతి మహిళా కళాశాల విద్యార్థినుల పట్ల ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది. బస్టాప్‌లో విద్యార్థినులు ఉన్నారని తెలిసినా బస్సులను ఆపకుండా నిర్లక్ష్యంగా దూసుకెళ్తుండటం నిత్యకృత్యంగా మారింది.

'పాస్' ఉన్నప్పటి గౌరవం కూడా పోయింది – విద్యార్థినుల ఆవేదన:

గతంలో నెలవారీ స్టూడెంట్ బస్సు పాసులు ఉన్నప్పుడు కనీస కొద్దిపాటి గౌరవం దక్కేదని, కానీ ఎప్పుడైతే ఆధార్ కార్డు ఉచిత ప్రయాణం అమల్లోకి వచ్చిందో అప్పటినుంచి ఆర్టీసీ సిబ్బంది తమను పూర్తిగా చులకనగా చూస్తున్నారని విద్యార్థినులు కన్నీటిపర్యంతమవుతున్నారు. "స్టాప్‌లో ఉన్నారంటే అందరూ ఆధార్ కార్డులే.. అంతా ఫ్రీ బ్యాచే" అనే హేళన భావంతో డ్రైవర్లు బస్సులను ఆపడం లేదని మండిపడుతున్నారు. ఉచితం సంగతి పక్కనపెట్టి, చార్జీలు చెల్లించి సాధారణ ప్రయాణికుల్లా వెళ్తామన్నా కూడా బస్సులను కనీసం నిలపకుండా వెళ్లిపోతున్నారని ఆరోపిస్తున్నారు. తరగతులు ముగిసిన తర్వాత పద్మావతి కళాశాల



నుంచి ఇటు చంద్రగిరి మీదుగా, అటు తిరుపతి మీదుగా తమ సొంత గ్రామాలకు, ఇళ్లకు చేరుకోవాలంటే విద్యార్థినులకు రోజూ నరకయాతన తప్పడం లేదు. సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు చీకటి పడేవరకు బస్టాప్‌లోనే గంటల తరబడి వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంది. ఆడపిల్లలు సమయానికి ఇళ్లకు చేరకపోవడంతో అటు తల్లిదండ్రులు సైతం బిక్కుబిక్కుమంటూ ఆందోళన చెందుతున్నారు. మహిళా సాధికారత, సురక్షిత ప్రయాణం అంటూ వేదికలపై ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా మహిళా నాయకురాళ్లు నియోజకవర్గంలో రోజూ ఆడబిడ్డలు పడుతున్న ఈ కష్టాలను ఎందుకు పట్టించుకోవడం లేదని విద్యార్థినులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, ఆర్టీసీ యాజమాన్యం తక్షణమే స్పందించి, కళాశాల ముగిసే వేళల్లో ప్రత్యేక బస్సులు నడపడంతో పాటు, ప్రతి ఆర్టీసీ బస్సు పద్మావతి కళాశాల వద్ద తప్పనిసరిగా ఆగేలా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## బీటెక్ రవి నాయకత్వంలో పులివెందుల మండలంలో ఏకగ్రీవ విజయాలు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి నాయకత్వంలో పులివెందుల మండలంలో ఏకగ్రీవంగా ఎన్నికైన ఎంపీటీసీ సభ్యులు రిటర్నింగ్ అధికారి నుంచి మంగళవారం డిక్లరేషన్లు అందుకున్నారు. ఈ.కొత్తపల్లె నుంచి మాడెం పుష్పనాథ రెడ్డి, యర్రబల్లె-2 నుంచి కడపన శ్యామల దేవి, రాగిమనుపల్లె నుంచి బండి సునీత, యర్రబల్లె-1 నుంచి రాజశేఖర్ పండితి, అచ్చువెల్లి నుంచి షరీఫ్ మహమ్మద్ ఏకగ్రీవంగా ఎన్నికై డిక్లరేషన్లు అందుకున్నారు. బీటెక్ రవి నాయకత్వంలో పులివెందుల మండలంలో ఏకగ్రీవ విజయాలు సాధించడం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.

## నార్పలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరు

### ప్రజలతో మమేకమవుతూ ఇంటింటా ప్రచారం.. ప్రజా సమస్యలపై ఆరా



ప్రజా భూమి నార్పల

నార్పల మండల కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులు స్వాతిలత, నార్పల ప్రసన్నకుమారి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ 3వ అభ్యర్థి స్వాతిలత, 4వ అభ్యర్థి నార్పల ప్రసన్నకుమారి ప్రజలను కలుస్తూ ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో తమకు మద్దతు తెలిపి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో నార్పల శ్రీనివాస్ రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఖాదర్ వలీఖాన్, లోక్‌నాథ్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ప్రచారంలో పాల్గొంటూ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ముందుకు సాగారు.

## జగన్ కంచుకోట పులివెందులలో కూటమి జెండా - సంచలనం సృష్టించిన ఏకగ్రీవ విజయాలు

### సింహాద్రిపురం, తొండూరు జడ్పీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థుల ఏకగ్రీవ ఎన్నిక



ప్రజాభూమి, పులివెందుల: వైఎస్ జగన్ కు కంచుకోటగా పేరొందిన పులివెందుల నియోజకవర్గంలో కూటమి సంచలనం సృష్టించింది. పులివెందుల నియోజక వర్గ పరిధిలోని సింహాద్రిపురం, తొండూరు జడ్పీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికై తమ సత్తా చాటారు.జగన్ సొంత నియోజకవర్గం లోనే కూటమి జెండా ఎగరడంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ ఘన విజయంతో పులివెందులలో కూటమి బలం ఏంటో రుజువైందని నాయకులు అంటున్నారు. ఈ సందర్భంగా మంగళవారం కడప జిల్లా జడ్పీ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సింహాద్రిపురం జడ్పీటీసీ సభ్యుడు మారెడ్డి భరత్ రెడ్డి, తొండూరు జడ్పీటీసీ సభ్యుడు శివ మోహన్ రెడ్డిలు విజయ ధ్రువీకరణ పత్రాలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, పుత్తా నరసింహ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## నిరసన హక్కే.. విధ్వంసానికి లైసెన్స్ కాదు! ప్రజా ఆస్తుల ధ్వంసంపై కఠిన చర్యలు అవసరం రచయిత, బొల్లు రామమోహన్



ప్రజాభూమి పోరుమామిళ్ల : ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికీ ఉంది. అయితే, ఆ హక్కు పేరుతో ప్రజా ఆస్తులను ధ్వంసం చేయడం, రహదారులను దిగ్బంధించడం, సామాన్య ప్రజల జీవితాలను స్తంభింపజేయడం ఎంతమాత్రం సమర్థనీయం కాదు. "అతి సర్వత్ర వర్జయేత్" అన్నట్లుగా, హక్కుల వినియోగానికి కూడా హద్దులు ఉండాలి. ఇటలీ ప్రధాని జార్జియా మెలోని పేరుతో ప్రచారంలో ఉన్న కఠిన నిరసన నియంత్రణ చర్యలు మరోసారి ఈ అంశంపై చర్చకు దారితీస్తున్నాయి. అయితే, ఆమె పేరుతో ప్రచారంలో ఉన్న జరిమానాలు, తల్లిదండ్రులపై ఆర్థిక బాధ్యత విధించే అంశాలకు సంబంధించి అధికారిక ఆధారాలను పరిశీలించడం అవసరం. ప్రచార కథనాలకంటే చట్టబద్ధమైన వాస్తవాలకే ప్రాధాన్యం ఇవ్వాలి. భారతదేశంలోనూ ఆందోళనల సందర్భంగా బస్సులు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ప్రజా ఆస్తులు ధ్వంసమైతే, బాధ్యులను ఆధారాలతో గుర్తించి చట్టప్రకారం నష్టపరిహారం వసూలు చేయాలి. అయితే, తప్పు చేసిన వ్యక్తికే బాధ్యతను నిర్ధారించాలి తప్ప, కుటుంబ సభ్యులను విచక్షణారహితంగా శిక్షించకూడదు. శాంతియుతంగా నిరసన తెలిపేవారిని, హింసకు పాల్పడేవారిని వేర్వేరుగా చూడటం ప్రజాస్వామ్య ధర్మం "తప్పు చేసినవాడు తప్పించుకోకూడదు.. నిర్దోషి శిక్షించబడకూడదు" అన్న న్యాయసూత్రం పాలకులకూ, ప్రజలకూ సమానంగా వర్తించాలి. ప్రభుత్వాలు ప్రజల సమస్యలను వినాలి; ఉద్యమకారులు ప్రజల ఆస్తులను కాపాడాలి; చట్టాన్ని ఉల్లంఘించినవారిపై నిష్పాక్షిక చర్యలు తీసుకోవాలి. ప్రజాస్వామ్యం అంటే బాధ్యతతో కూడిన స్వేచ్ఛ. నిరసన హక్కే కానీ, విధ్వంసానికి లైసెన్స్ కాదు!

– రచయిత, బొల్లు రామమోహన్.

## పాకాల మండల జడ్పిటిసి అభ్యర్థిగా నంగా పద్మజా రెడ్డి ప్రచార జోరు..!



ప్రజా భూమి ప్రతినిధి, పాకాల: (చంద్రగిరి) పాకాల మండలంలో కూటమి జడ్పిటిసి అభ్యర్థి నంగా పద్మజా రెడ్డి మంగళవారం ప్రచార జోరు సాగించారు.మండలంలోని ఇ-పాలగుట్టపల్లి, వల్లివేడు, రమణయ్యగారిపల్లి, వెుుగరాల, దామలచెరువు పంచాయతీలలో పర్యటించి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను,స్థానిక నాయకులను,మహిళలను అభ్యర్థించారు.ఈ సందర్భంగా కూటమి జడ్పిటిసి అభ్యర్థి నంగా పద్మజా రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాలతో పాకాల మండల జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని చెప్పారు.పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని గౌరవిస్తూ,అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తానని పేర్కొన్నారు.తనకు లభించిన అవకాశాన్ని ప్రజలకు మరింత చేరువయ్యేందుకు,వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ,వారి అవసరాలకు ప్రాధాన్యమిస్తూ పనిచేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబోనని,పార్టీ విశ్వాసానికి ఎలాంటి భంగం కలగకుండా నిబద్ధతతో వ్యవహరిస్తానని పేర్కొన్నారు.పాకాల మండల జడ్పిటిసి స్థానాన్ని ఆఖండ మెజారిటీతో గెలిపించుకొని చంద్రగిరి ఎమ్మెల్యే నాని'కి బహుమతిగా ఇవ్వాలని కోరారు.ప్రతి ఒక్కరూ మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించాలని చెప్పారు. తనకు అభ్యర్థిగా అవకాశం కల్పించడంలో సహకరించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డికి,పార్టీ నాయకులు,కార్యకర్తలకు,తనను ఆదరిస్తున్న గ్రామ ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కూటమినాయకులు,కార్యకర్తలు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో యాదవులకు పెద్దపీట: కూటమి తిరుపతి మేయర్ అభ్యర్థి, జేబీ శ్రీనివాస్



ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి

తిరుమల శ్రీవారి మొదటి దర్శనం చేసుకునే యాదవ కుటుంబ సభ్యులను రాజకీయం గా వాడుకోవాలని చూస్తున్నారని, కూటమి ప్రభుత్వం యాదవులకు పెద్దపీట వేస్తుందని తిరుపతి కూటమి మేయర్ అభ్యర్థి జేబీ శ్రీనివాస్ అన్నారు. తిరుపతిలో మంగళవారం యాదవ సంఘం ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను యాదవులతో కలిసి పెరిగాను, యాదవుల ను నేను ఏదో అన్నానని అసత్య ప్రచారం చేస్తున్నారు. ప్రమాణపూర్తిగా నేను ఒక్క మాట కూడా అనలేదు. తిరుపతిలో అబ్బాకొడుకులు మేయర్ గా యాదవ మహిళను పెట్టి ఏ పని చేయనివ్వకుండా రబ్బర్ స్టాంప్ లాగా వాడుకున్నారు. ఇప్పుడు మరో యాదవులను బలి చేయాలని చూస్తున్నారు. కూటమి ప్రభుత్వం 14 మంది యాదవ కుటుంబ సభ్యులకు కార్పొరేటర్లుగా అవకాశం ఇచ్చింది. కూటమి అభ్యర్థులను, మేయర్ గా నాకు అండగా నిలుస్తున్నందుకు నాకు చాల సంతోషంగా ఉంది. ప్రతి ఒక్కరు నవంబర్ 1న ఓటు హక్కుతో సమాధానం చెప్పాలని ప్రార్థించారు. కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, తాతయ్యగుంట ఛైర్మన్ మహేష్ యాదవ్, యాదవ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న భారత ఉపరాష్ట్రపతి

ప్రజా భూమి ప్రతినిధి,తిరుచానూరు

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ మంగళవారం ఉదయం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఉపరాష్ట్రపతికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, జేఈవో డా. ఎ. శరత్, ఎమ్మెల్యే పులివర్తి నాని తదితరులు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణ, మంగళవాయిద్యాల నడుమ సంప్రదాయబద్ధంగా ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. ఉపరాష్ట్రపతి సంప్రదాయ వస్త్రధారణలో ధ్వజస్తంభాన్ని దర్శించుకుని, శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. దర్శనానంతరం ఆశీర్వాద మండపంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలను ఉపరాష్ట్రపతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు రాంమూర్తి, డాలర్స్ దివాకర్ రెడ్డి, సీవీఎస్వో కె.వి. మురళీకృష్ణ, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, విజీవో గిరిధర్, డిప్యూటీ ఈవోలు హరీంద్రనాథ్, సెల్వం, ఏఈవో దేవరాజులు, ఏవీఎస్వోలు శ్రీహరి రావు, జి.చంద్ర, సూపరింటెండెంట్లు మునిచంగల్రాయులు, సురేష్, ఇతర అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.



## డిసెంబరు 6 నుంచి 14వ తేదీ వరకు అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు

- బ్రహ్మోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలి
- టీటీడీ జేఈవో డా.ఎ.శరత్ ఆదేశాలు



ప్రజాభూమి ప్రతినిధి,తిరుచానూరు, తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని టీటీడీ జేఈవో డా. ఎ. శరత్ అధికారులను ఆదేశించారు. డిసెంబరు 5న అంకురార్పణతో ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలు డిసెంబరు 6 నుంచి 14వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం తిరుచానూరులోని ఆలయం, వాహన మండపం, నాలుగు మాడ వీధులు, పార్కింగ్ ప్రాంతాలు, క్యూలైన్లు, పుష్కరిణి, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను ఆయన పరిశీలించారు. బ్రహ్మోత్సవాల్లో భక్తుల రద్దీని సమర్థంగా నియంత్రించేందుకు హోల్డింగ్ పాయింట్లు, క్యూలైన్లు, అన్నప్రసాదం, లడ్డూ, టికెట్ కౌంటర్లను పద్ధతిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా గరుడ వాహనం, గజ వాహనం, పంచమి తీర్థం సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలన్నారు. విజిలెన్స్, ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ విభాగాలు, ఆలయ సిబ్బంది సమన్వయంతో పక్కా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఆలయం, వాహన మండపం, మాడ వీధుల్లో ఆకర్షణీయమైన విద్యుత్, పుష్పాలంకరణలు చేపట్టాలని, వారంలోగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారి దివ్యదర్శనం చేసుకుని ఆమె కృపకు పాత్రులు కావాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీఈ మనోహరం, డిప్యూటీ ఈవోలు హరీంద్రనాథ్, సెల్వం, ఎస్ఈ వేంకటేశ్వర్లు, వీజీవో గిరిధర్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## చంద్రగిరి మండలంలో ఐదు ఎంపీటీసీ ఏకగ్రీవం..!

### 11 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు..

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి మండల పరిధిలోని 16 ఎంపీటీసీ స్థానాల నామినేషన్ల ప్రక్రియపై అధికారులు సమగ్ర పరిశీలన పూర్తి చేశారు. ఎన్నికల నియమావళి, అభ్యర్థులు దాఖలు చేసిన పత్రాల ఆధారంగా తుది నివేదికను రూపొందించారు. నామినేషన్ల ఉపసంహరణ సమయంలో తొలుత వచ్చిన సమాచారంపై కొందరు అభ్యర్థులు ఉన్నతాధికారులను సంప్రదించి తమ విజ్ఞప్తులను సమర్పించారు. దీంతో ఎన్నికల అధికారులు, ఆర్డీవో పర్యవేక్షణలో నిబంధనల ప్రకారం దరఖాస్తులను మరోసారి నిశితంగా పరిశీలించారు. చట్టబద్ధమైన ప్రమాణాలు, నిబంధనలకు లోబడి రికార్డులను సరిచూసిన అనంతరం మొత్తం 16 స్థానాల్లో 5 స్థానాలు మాత్రమే ఏకగ్రీవమైనట్లు అధికారులు స్పష్టం చేశారు.

ఏకగ్రీవమైన ఎంపీటీసీ స్థానాలు: కల్ రోడ్డుపల్లి ఐతేపల్లి కొటాల చిన్న రామాపురం చంద్రగిరి – 2

మిగిలిన 11 ఎంపీటీసీ స్థానాల్లో ఒకటి కంటే ఎక్కువ మంది అభ్యర్థులు బరిలో ఉండటంతో అక్కడ యథావిధిగా ఎన్నికలు నిర్వహించనున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. అధికారుల స్పష్టతతో నామినేషన్ల ప్రక్రియ పూర్తయి, మిగిలిన స్థానాల్లో ఎన్నికల ఏర్పాట్లు వేగవంతమయ్యాయి.

## కర్ణపుడికి , నడిమిదొడ్డి, గడ్డం నాగేపల్లిలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారానికి సన్నాహాలు

### ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రచారం

ప్రజా భూమి నార్పల

నార్పల మండలంలోని కర్ణపుడికి నడిమిదొడ్డి, గడ్డం నాగేపల్లి గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సన్నాహాలు చేశాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి ప్రచారం నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి, మండల కన్వీనర్ ఖాదర్ వలీఖాన్, మాజీ ఎంపీపీ నాగేశ్వరరావు, జడ్పీటీసీ అభ్యర్థి శివానంద రెడ్డి, ఎంపీటీసీ అభ్యర్థి చిగిచెర్ల నాగలక్ష్మితో పాటు ఇతర ఎంపీటీసీ అభ్యర్థులు, గ్రామ పరిశీలకులు, పార్టీ



కార్యవర్గ సభ్యులు, యువజన విభాగం నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొననున్నారు.ప్రచారంలో భాగంగా మూడు గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ పార్టీ విధానాలు, అభ్యర్థుల లక్ష్యాలను వివరిస్తూ మద్దతు కోరనున్నారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేస్తూ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని నాయకులు పిలుపునిస్తున్నారు. కర్ణపుడికి, నడిమిదొడ్డి, గడ్డం నాగేపల్లి గ్రామాల్లో నిర్వహించనున్న ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నార్పల మండల నాయకులు కోరారు.

# ఎల్లవరంలో పోలీసుల విస్తృత తనిఖీలు

- కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్.. ఆరు ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం

అడ్డతీగల

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ఇందులో భాగంగా పోలవరం జిల్లా అడ్డతీగల మండలం ఎల్లవరం గ్రామంలో మంగళవారం తెల్లవారు జామున పోలీసులు విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ (కాసో) నిర్వహించారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల వివరాలను పరిశీలించారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని ఆరు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అడ్డతీగల సీఐ గజేంద్రకుమార్, ఆదేశాల మేరకు ఎస్ఐ బి.వినోద్ తమ సిబ్బందితో కలిసి ఈ ఆపరేషన్ నిర్వహించారు. తెల్లవారుజామున గ్రామానికి చేరుకున్న పోలీసులు పలు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద ప్రాంతాలు, ఇళ్ల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించడంతోపాటు గ్రామంలో రాకపోకలు సాగిస్తున్న వాహనాల రికార్డులను తనిఖీ చేశారు. వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను పరిశీలించి, సరైన పత్రాలు చూపించని ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి**

తనిఖీల అనంతరం పోలీసులు గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అసాంఘిక కార్యకలాపాలు లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

**నిరంతరం పోలీసుల నిఘా**

ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేందుకు పోలీసు శాఖ తరఫున నిరంతరం నిఘా కొనసాగిస్తామని అధికారులు స్పష్టం చేశారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల్లో భద్రతపై నమ్మకం పెంపొందించడంతోపాటు ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత, ఎన్నికల నిర్వహణలో పారదర్శకతకు ఇటువంటి తనిఖీలు దోహదపడతాయని పోలీసు అధికారులు పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు సహకరించాలని కోరారు.

# రాజుపేటలో వైఎస్ఆర్సీపీ ఎంపీటీసీ అభ్యర్థి చిరంజీవి పరిచయ సభ

- గిరిజన, గిరిజనేతరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- పోలవరం నిర్వాసితులకు అండగా నిలుస్తా.. మౌలిక వసతుల కోసం పోరాటం.
- (శ్రీరామగిరి ఎంపీటీసీ అభ్యర్థి సొడే చిరంజీవి)





ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

వి.ఆర్.పురం మండలం రాజుపేట పంచాయతీలో వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. రాము, రాజారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో శ్రీరామగిరి సెగ్మెంట్ ఎంపీటీసీ ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ బలపరిచిన అభ్యర్థి సొడే చిరంజీవిని పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి చిరంజీవి మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించి ఎంపీటీసీగా గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. శ్రీరామగిరి సెగ్మెంట్ ప్రజలు తనకు మద్దతుగా నిలిచి ఫ్యాన్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చిరంజీవి విజ్ఞప్తి చేశారు. గిరిజనులు, గిరిజనేతరులు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. పోలవరం ఆర్ ఽ ఆర్ 18 సం॥లు వారికి ప్యాకేజీ వర్తించే విధంగా నేను మీ అందరితో కలిసి కృషి చేస్తాను. నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రయోజనాలు, పునరావాస సమస్యలు, ఉపాధి, మౌలిక వసతులు తదితర అంశాలపై ప్రజల తరఫున తన గొంతు వినిపిస్తానని తెలిపారు. అదేవిధంగా గిరిజనేతరులకు సంబంధించిన భూముల సమస్యల విషయంలో కూడా న్యాయం జరిగేలా వైఎస్ఆర్సీపీ పార్టీ అండగా ఉంటుందని, తాను కూడా ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని సొడే చిరంజీవి పేర్కొన్నారు. పోలవరం నిర్వాసితుల పునరావాస కాలనీల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం వంటి మౌలిక వసతుల కల్పన కోసం అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారం సాధించే వరకు పోరాడతానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తానని తెలిపారు. శ్రీరామగిరి సెగ్మెంట్ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, తనను ఎంపీటీసీగా గెలిపిస్తే మండల పరిషత్‌లో ప్రజల సమస్యలను బలంగా ప్రస్తావించి నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ సొడే చిరంజీవికి మద్దతుగా నిలిచి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. సమావేశంలో స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎల్లవరంలో పోలీసుల విస్తృత తనిఖీలు

- కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్.. ఆరు ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం

ప్రజా భూమి ప్రతినిధి-అడ్డతీగల

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ఇందులో భాగంగా పోలవరం జిల్లా అడ్డతీగల మండలం ఎల్లవరం గ్రామంలో మంగళవారం తెల్లవారు జామున పోలీసులు విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ (కాసో) నిర్వహించారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల వివరాలను పరిశీలించారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని ఆరు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

అడ్డతీగల సీఐ గజేంద్రకుమార్, ఎస్ఐ బి.వినోద్ తమ సిబ్బందితో కలిసి ఈ ఆపరేషన్ నిర్వహించారు. తెల్లవారుజామున గ్రామానికి చేరుకున్న పోలీసులు పలు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద ప్రాంతాలు, ఇళ్ల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించడంతోపాటు గ్రామంలో రాకపోకలు సాగిస్తున్న వాహనాల రికార్డులను తనిఖీ చేశారు. వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను పరిశీలించి, సరైన పత్రాలు చూపించని ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి**

తనిఖీల అనంతరం పోలీసులు గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల సమయం లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అసాంఘిక కార్యకలాపాలు లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

**నిరంతరం పోలీసుల నిఘా**

ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేందుకు పోలీసు శాఖ తరఫున నిరంతరం నిఘా కొనసాగిస్తామని అధికారులు స్పష్టం చేశారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల్లో భద్రతపై నమ్మకం పెంపొందించడంతోపాటు ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత, ఎన్నికల నిర్వహణలో పారదర్శకతకు ఇటువంటి తనిఖీలు దోహదపడతాయని పోలీసు అధికారులు పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు సహకరించాలని కోరారు.





# గంగవరంలో కూటమి ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులకు బి-ఫారాలు అందజేత



ప్రజాభూమి ప్రతినిధి-గంగవరం

మండలంలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి తరఫున ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఆయా పార్టీల తరఫున బి-ఫారాలు అందజేశారు. అనంతరం అభ్యర్థులు తమకు కేటాయించిన బి-ఫారాలను ఎన్నికల అధికారికి సమర్పించారు గంగవరం మండల జడ్పీటీసీ అభ్యర్థిగా తీగల ప్రభ బి-ఫారం అందజేశారు.అలాగే ఆముదాలబంద ఎంపీటీసీ బీజేపీ అభ్యర్థి లోత సత్యవతి, లక్కొండ జనసేన ఎంపీటీసీ అభ్యర్థి సారపు పావని, మర్రిపాలెం టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి ముర్రం నరసన్న దొర, సూరంపాలెం టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి సారపు భవాని, నెల్లిపూడి టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి అన్నిక నాగేశ్వరరావు, మోహనాపురం టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి బొగ్గుల రాజమ్మ తమ బి-ఫారాలను ఎన్నికల అధికారికి సమర్పించారు కూటమి పార్టీల తరఫున అభ్యర్థులు అధికారికంగా బి-ఫారాలు సమర్పించడంతో మండలంలో ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల పోటీ మరింత ఆసక్తికరంగా మారింది ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు ప్రచారానికి సిద్ధమవుతున్నారు.

## వైసీపీ అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి
# జడ్పీటీసీ బరి నుంచి తప్పుకున్న బాబీ

**పార్టీ ఆదేశాల మేరకు కొనసాగుతా.. వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేస్తా: దిండి నాగ మహేష్ (బాబీ)**

ప్రజాభూమి ప్రతినిధి-గంగవరం



పోలవరం జిల్లా గంగవరం మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి ఎంపికలో పార్టీ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి దిండి వీర వెంకట సత్య నాగ మహేష్(బాబీ) తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు గంగవరం జడ్పీటీసీ స్థానానికి దిండి వీర వెంకట సత్య నాగ మహేష్‌తో పాటు బల్లెం శివదొర కూడా నామినేషన్ దాఖలు చేయగా వైఎస్సార్‌సీపీ అధిష్ఠానం బల్లెం శివదొరకు పార్టీ బీఫామ్ కేటాయించింది మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ఆదేశాల మేరకు దిండి నాగ మహేష్ (బాబీ)తన నామినేషన్‌ను ఉపసంహరించుకుని పార్టీ నిర్ణయాన్ని గౌరవించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్నానని పార్టీ పట్ల తనకు ఉన్న నిబద్ధత ఎప్పటికీ మారదని స్పష్టం చేశారు పార్టీ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయాన్ని శిరసావహిస్తూ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా ముందుకు సాగుతానని తెలిపారు జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం రాకపోయినా పార్టీ కోసం తన వంతు కృషి కొనసాగిస్తానని పేర్కొన్నారు పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేస్తానని వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని దిండి నాగ మహేష్(బాబీ) వెల్లడించారు పదవుల కంటే పార్టీ నిర్ణయానికి, క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇస్తూ బాబీ నామినేషన్ ఉపసంహరించుకోవడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది

# రేఖపల్లి సెగ్మెంట్‌లో సోడే దినేష్‌కు మద్దతుగా వైఎస్ఆర్‌సీపీ ప్రచారం

**గ్రామాల అభివృద్ధి, ముంపు సమస్యల పరిష్కారమే లక్ష్యం**

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

వి.ఆర్.పురం మండలం రేఖపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఉమ్మడివరం గ్రామం రెడ్డి గుంపులో వైఎస్ఆర్‌సీపీ మండల నాయకులు గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. రేఖపల్లి సెగ్మెంట్ ఎంపీటీసీ ఎన్నికల్లో వైసీపీ బలపరిచిన అభ్యర్థి సోడే దినేషను గెలిపించాలని గ్రామస్తులను కోరారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ అభ్యర్థిని సోడే దినేష మాట్లాడుతూ రేఖపల్లి, అన్నవరం, ఉమ్మడివరం గ్రామాలను పోలవరం ముంపు జాబితాలో చేర్చి త్వరగా నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని తెలిపారు. అన్నవరం వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించి, వంతెన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తానన్నారు. అదేవిధంగా పోడు భూములకు పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని, రేఖపల్లి, అన్నవరం, ఉమ్మడివరం, ఎస్సీ కాలనీ గొల్లగూడెం, సుద్దగూడెం గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తనను ఎంపీటీసీగా గెలిపించాలని, తమ అమూల్యమైన ఓటును తనకు వేసి విజయాన్ని అందించాలని సోడే దినేష గ్రామస్తులను కోరారు. సమావేశంలో వైఎస్ఆర్‌సీపీ మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# గంగవరం జడ్పీటీసీ కూటమి అభ్యర్థిగా డాక్టర్ తీగల ప్రభ ఖరారు

**టీడీపీ-బీజేపీ-జనసేన నాయకత్వం నిర్ణయం.. అభ్యర్థి ప్రకటనతో కూటమి శ్రేణుల్లో హర్షాతిరేకాలు**

ప్రజాభూమి ప్రతినిధి-గంగవరం



పోలవరం జిల్లా గంగవరం మండల జడ్పీటీసీ స్థానానికి కూటమి అభ్యర్థిగా మాజీ ఎంపీపీ డాక్ట ర్ తీగల ప్రభ పేరును కూటమి అధిష్ఠానం ఖరారు చేసింది స్థానిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి అభ్యర్థి ఎంపికపై కొనసాగుతున్న ఉత్కంఠకు ఈ ప్రకటనతో తెరప డింది టీడీపీ బీజేపీ జనసేన పార్టీల నాయకత్వం పరస్పర సంప్రదింపుల అనంతరం డాక్టర్ తీగ ల ప్రభ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినట్లు ప్రకటించడంతో కూటమి నాయకులు కార్యకర్తల్లో హర్షం వ్యక్తమైంది గంగవరం జడ్పీటీసీ స్థానాన్ని కూటమి తరఫున ఎవరు దక్కించుకుంటారనే అంశంపై గత కొంతకాలంగా రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగింది అభ్యర్థి ఎంపిక విష యంలో పలువురి పేర్లు తెరపైకి రావడంతో రాజకీయంగా ఉత్కంఠ నెలకొంది ఈ నేపథ్యంలో కూటమి పార్టీల నాయకత్వం సమాలోచనలు జరిపి మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభకు అవకా శం కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది కూటమి అధిష్ఠానం నిర్ణయం వెలువడటంతో స్థానికంగా కూటమి శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది రాబోయే ఎన్నికల్లో సమన్వయంతో ముందుకు సాగి పార్టీ శ్రేణులను ఏకతాటిపైకి తీసుకువచ్చి విజయమే లక్ష్యంగా పనిచేయాలని నాయకులు కార్యకర్తలు భావిస్తున్నారు అభ్యర్థి ఎంపికపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడటంతో గంగవరం మండల రాజకీయాలు మరింత వేడెక్కనున్నాయి కూటమి అభ్యర్థిగా డాక్టర్ తీగల ప్రభ ఎన్నికల బరిలో నిలవడంతో జడ్పీటీసీ పోటీపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి పెరిగింది.

# తుఫాను దెబ్బకు వెలవెలబోయిన అడ్డతీగల వారపు సంత

**-కొనుగోలుదారులు లేక రైతులు, వ్యాపారులకు నిరాశ**



ప్రజా భూమి ప్రతినిధి-అడ్డతీగల

అర్నబ్ తుఫాను ప్రభావంతో మంగళవారం అడ్డతీగల వారపు సంత వెలవెలబోయింది. వర్షం కారణంగా కొనుగోలుదారులు పెద్దగా రాకపోవడంతో మార్కెట్ బోసిపోయింది. పంటలు పండించి కూరగాయలను అమ్మకానికి తీసుకొచ్చిన రైతులు, వ్యాపారులకు తీవ్ర నిరాశ ఎదురైంది.ప్రతి వారం నిర్వహించే ఈ సంతకు అడ్డతీగల మండలంతోపాటు చుట్టుపక్కల మండలాల నుంచి ప్రజలు వచ్చి నిత్యావసర వస్తువులు, కూరగాయలు కొనుగోలు చేస్తుంటారు. అయితే తుఫాను ప్రభావంతో ఈసారి జనసంచారం తగ్గడంతో వ్యాపారాలు మందగించాయి. కొనుగోలుదారులు లేక మార్కెట్ ప్రాంతమంతా ఖాళీగా కనిపించింది. వర్షాల కారణంగా ఆశించిన విక్రయాలు జరగకపోవడంతో రైతులు, వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ముగ్గురు మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యుల లొంగుబాటు

**పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టులు**

**పలు ఎన్‌కౌంటర్లలో పాల్గొన్నట్లు ఎస్పీ వెల్లడి.**




ప్రజాభూమి ప్రతినిధి-చింతూరు

పోలవరం జిల్లా ఎస్పీ కె. చక్రవర్తి ఎదుట ముగ్గురు మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యులు మంగళవారం లొంగిపోయారు. చింతూరు డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ చక్రవర్తి లొంగిపోయిన మావోయిస్టుల వివరాలను వెల్లడించారు. లొంగిపోయిన వారిలో మాడవి కోయింగ్ ఏ రజని, హేమల హెడ్మా ఏ దీపక్, కొవ్వాసి జోగి ఏ గంగి ఉన్నారు. వీరు మావోయిస్టు ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేస్తూ పలు ఎన్‌కౌంటర్లలో పాల్గొన్నట్లు ఎస్పీ తెలిపారు. 2013లో జరిగిన మఠం ఫారెస్ట్, 2014లో సబ్‌ప్లాట్, 2017లో వంగమెల్లి ఎన్‌కౌంటర్లలో వీరు పాల్గొన్నట్లు వెల్లడించారు. అలాగే మావోయిస్టు కార్యక్రమాల్లో భాగంగా కళాజాతరలు నిర్వహించడంతో పాటు తుపాకీ తూటాల అసెంబ్లింగ్‌లో వీరికి నైపుణ్యం ఉన్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. మావోయిస్టు సిద్ధాంతాలకు, ఆచరణకు మధ్య ఉన్న వ్యత్యాసాలు, కుల వివక్ష, కొన్ని వర్గాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం వంటి అంశాలపై విసుగు చెందడంతో పాటు ప్రజల్లో మావోయిస్టుల ఆదరణ తగ్గడం, పోలీసులు గస్తీ పెంచడంతో ప్రాణహాని ఉంటుందనే భయంతో ముగ్గురు లొంగిపోయినట్లు ఎస్పీ తెలిపారు. మావోయిస్టులు హింసాత్మక మార్గాలను విడిచిపెట్టి స్వచ్ఛందంగా జనజీవన స్రవంతిలోకి రావాలని ఎస్పీ కె. చక్రవర్తి పిలుపునిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం తరఫున అందే అన్ని రకాల పునరావాస, సంక్షేమ సదుపాయాలను కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఓఎస్డీ (అడ్మిన్) మంద జావలి ఆల్ఫోన్స, డీఎస్పీ కె. ఉదయ పావని, సీఐ గోపాలకృష్ణ, ఎస్సై సంతోష్ కుమార్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.ం

# వి.ఆర్.పురంలో 23 మంది ఎంపీటీసీ అభ్యర్థులు బరిలో

**42 నామినేషన్లలో 19 ఉపసంహరణ.. 7 స్థానాలకు తుది అభ్యర్థులు ఖరారు.**

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం



వి.ఆర్.పురం మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ 2వ సాధారణ ఎన్నికలు-2026 కు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ పూర్తయింది. మండలంలోని మొత్తం 7 ఎంపీటీసీ స్థానాలకు 42 నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. నామినేషన్ల ఉపసంహ రణకు గడువు మంగళవారం (27.10.2026)తో ముగియడంతో తుది అభ్యర్థుల జాబితా ఖరారైంది. దాఖలైన 42 నామినేషన్లలో 19 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో ప్రస్తుతం మండలంలోని 7 ఎంపీటీసీ స్థానాలకు మొత్తం 23 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. ఉపసంహరణ ప్రక్రియ పూర్తవడంతో ఇక ఎన్నికల ప్రచారం మరింత ఊపందుకోనుంది.

ప్రజాభూమి
జనరల్
బుధవారం, అక్టోబర్ 28, 2026 12

# మరొక భారీ పీడీఎస్ రైస్ వాహనాన్ని పట్టుకున్న వైసీపీ నేత గౌతమ్



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ
విద్యానికేతన్ స్కూల్ ముందు సుమారు 350 కట్టల గల పీడీఎస్ రైస్ అశోక్ లేల్యాండ్ వాహనం ను పట్టుకొని పోలీసులకు అప్పగించిన గౌతమ్స మాచారం అందుకున్న వెంటనే స్పందించిన అవనిగడ్డ పోలీసులకు మరియు సీనియర్ మీడియా ప్రతినిధి అలపర్తి గోపాల కృష్ణా కి ప్రత్యేక ధన్యవాదాలురాత్రి 1:30 గంటలకు విద్యానికేతన్ స్కూల్ ముందు సుమారు 350 కట్టల పీడీఎస్ రైస్ గల అశోక్ లేల్యాండ్ వాహనం నిలిపి ఉందని సమాచారం అందుకున్న గౌతమ్ వెంటనే ఆ వాహనాన్ని పట్టుకొని అవనిగడ్డ పోలీసులకు సమాచారం అందించగా వారు వెంటనే స్పందించి బారీ లోడు తరలిస్తున్న పీడీఎస్ రైస్ వాహనాన్ని సీజ్ చేయటం జరిగింది.సీఐ యువకుమార్ సమాచారం ఇచ్చిన వెంటనే వారు సంబంధిత అవనిగడ్డ ఎస్సై కొప్పిశెట్టి శ్రీనివాస రావు ని పంపగా వారు అక్కడికి చేరుకుని, వాహనాన్ని వారి సిబ్బందితో పరిశీలించి సీజ్ చేసి స్టేషన్ కు తరలించటం జరిగింది, సంఘటను రాత్రి వేళలలో కూడా సమాచారం అందుకున్న వెంటనే మీడియా కవర్ చేసిన సీనియర్ మీడియా ప్రతినిధి అలపర్తి గోపాల కృష్ణ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్లు అప్రమత్తంగా వ్యవహరించాలి

### కృష్ణా జిల్లా సాధారణ పరిశీలకుడు వి. అభిషేక్



ప్రజాభూమి ప్రతినిధి మచిలీపట్నం: కృష్ణా జిల్లాలో నిర్వహిస్తున్న రెండో సాధారణ పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తూ, ఎన్నికల నియమ నిబంధనలను పక్కాగా అమలు చేసేలా పర్యవేక్షించాలని జిల్లా సాధారణ పరిశీలకులు, పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ వి. అభిషేక్ సూచించారు.మంగళవారం మచిలీ పట్నంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని, ఎన్నికల ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టవలసిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఎన్నికల నిర్వహణలో ప్రతి దశను నిబంధనలకు అనుగుణంగా పర్యవేక్షించాలని, ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్లు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తూ, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ఏవైనా సమస్యలు లేదా నిబంధనల ఉల్లంఘనలు గుర్తించినట్లయితే, వాటిని వెంటనే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంతంగా, నిబంధనలకు అనుగుణంగా జరిగేలా మైక్రో అబ్జ ర్వర్లు సమన్వయంతో పనిచేయాలని జిల్లా సాధారణ పరిశీలకులు వి. అభిషేక్ పేర్కొన్నారు.కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ సి రవీంద్రారెడ్డి, స్వర్ణ గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి పద్మ తదితర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశంలో 13 ఆసుపత్రులకు అనుమతులు మంజూరు



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం: కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధ్యక్షతన మంగళవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆసుపత్రుల నుంచి వచ్చిన దరఖాస్తులు, సంబంధిత తనిఖీ నివేదికలను కమిటీ సభ్యులు పరిశీ లించి, నిబంధనలకు అనుగుణంగా అనుమతులు మంజూరు చేశారు. కొత్తగా నమోదు కోసం దరఖాస్తు చేసుకున్న రెండు ఆసుపత్రులకు, అనుమతుల పునరుద్ధరణ కోసం దరఖాస్తు చేసుకున్న ఏడు ఆసుపత్రులకు, అలాగే అనుమతుల్లో మార్పులు (మోడిఫికేషన్) కోరుతూ దరఖాస్తు చేసుకున్న నాలుగు ఆసుపత్రులకు అనుమతులు మంజూరు చేశారు. మొత్తం 13 ఆసుపత్రులకు సంబంధించి దరఖాస్తులు, తనిఖీ నివేదికలను పరిశీలించిన అనంతరం కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది.సమావేశంలో తొమ్మిదవ అదనపు జిల్లా జడ్జి టి. రాజా వెంకటాద్రి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి.ఎల్. దయాకర్, అదనపు పోలీసు సూపరింటెండెంట్ బి. చంద్రశేఖర్, ఎన్‌జీవో సభ్యుడు ఎం. ధర్మతేజ తదితరులు పాల్గొన్నారు.

# అవనిగడ్డ రెండో వార్డులో వికృర్తి జయలక్ష్మి ఎన్నికల ప్రచారం

### కూటమి అభ్యర్థుల విజయానికి మద్దతు కోరిన జడ్పీటీసీ అభ్యర్థిని



అవనిగడ్డ, ప్రజాభూమి ప్రతినిధి
స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అవనిగడ్డ రెండో వార్డులో మంగళవారం ఎన్డీఏ కూటమి బలపరిచిన అవనిగడ్డ మండల తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ అభ్యర్థిని వికృర్తి జయలక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి వార్డులో పర్యటిస్తూ ప్రజలను కలుసుకుని కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ వెళ్లి ఓటర్లను పలకరిస్తూ కూటమి అభ్యర్థుల విజయానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజలతో మమేకమవుతూ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ప్రజల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలి

### తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలపై జిల్లా అధికారులతో కలెక్టర్ డీకే బాలాజి సమీక్ష



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం: అర్ణబ్ తుపాను నేపథ్యంలో ప్రజల ప్రాణనష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అప్రమత్తంగా ఉంటూ పటిష్టమైన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ నుంచి జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ తో కలిసి జిల్లా అధికారులతో పాటు తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, తుపాను ముందస్తు చర్యలు, ప్రజల తరలింపు, పునరావాస కేంద్రాల్లో ఏర్పాట్లు, అత్యవసర సహాయక చర్యలపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయి ఆర్టిజిఎస్ నుంచి అందిన సమాచారం ప్రకారం తుపాను తన దిశను మార్చుకుని దక్షిణ దిశగా కదిలే అవకాశం ఉన్నందున అధికారులు ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా పూర్తి సంసిద్ధతతో ఉండాలని సూచించారు. తుపాను గాలుల తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చర్యలను తక్షణమే చేపట్టాలని స్పష్టం చేశారు.

**లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి**

లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న ప్రాంతాలు, బలహీనమైన కచ్చా ఇళ్లు, రేకుల షెడ్లలో నివసిస్తున్న ప్రజలను గుర్తించి, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణులు, దివ్యాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ప్రజలు తమంతట తాముగా సురక్షిత ప్రాంతాలకు తరలివచ్చేలా అవగాహన కల్పించాలని, ఎవరైనా తరలింపునకు నిరాకరిస్తే పోలీసు అధికారుల సహకారంతో వారికి తుఫాను ప్రమాద తీవ్రతను వివరించి, వారి ప్రాణ రక్షణ దృష్ట్యా పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఈరోజు సాయంత్రంలోగా ప్రమాదకర ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించే ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.పునరావాస కేంద్రాల ఏర్పాటులో ఏమాత్రం లోపాలు లేకుండా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాల్లో పరిశుభ్రమైన తాగునీరు, ఆహారం, మరుగుదొడ్లు, విద్యుత్, పారిశుధ్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడంతో పాటు అత్యవసర మందులు, వైద్య సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు.పునరావాస కేంద్రాల ఎంపికలో భవనాల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, పాతబడిన భవనాలు, బలహీనమైన నిర్మాణాలు, ప్రమాదకర స్థితిలో ఉన్న భవనాలను ఆశ్రయ కేంద్రాలుగా ఉపయోగించకూడదని స్పష్టం చేశారు. పటిష్టమైన ఆర్‌సీసీ భవనాలను మాత్రమే ప్రాధాన్యతతో ఎంపిక చేసి, వాటి భద్రతను పరిశీలించిన అనంతరం ప్రజలకు ఆశ్రయం కల్పించాలని అధికారులకు సూచించారు. వరద నీరు ప్రవహించే లోతట్టు రహదారులు, కల్వర్టులు, వాగులు, నీరు ఉధృతంగా పారే మార్గాలను ముందుగానే గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాలకు ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేసి, హెచ్చరిక బోర్డులు ఉంచాలని సూచించారు.ప్రజలు నీటి ప్రవాహాలను దాటి వెళ్లకుండా పోలీసు సిబ్బందిని నియమించి రాకపోకలను నియంత్రించాలని, అవసరమైన చోట్ల రహదారులను తాత్కాలికంగా మూసివేయాలని తెలిపారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ ప్రజలు ప్రమాదకర మార్గాల్లో ప్రయాణించకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**హోర్డింగులు తొలగించాలి – విద్యుత్, రహదారుల పునరుద్ధరణకు యంత్రాలు సిద్ధం చేయాలి**

తుపాను గాలుల తీవ్రత దృష్ట్యా మున్సిపాలిటీలు, పట్టణ ప్రాంతాల్లో ప్రమాదకరంగా ఉన్న హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఇతర తాత్కాలిక నిర్మాణాలను ముందుగానే తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. గాలుల కారణంగా చెట్లు కూలడం, విద్యుత్ స్తంభాలు దెబ్బతినడం, రహదారులు నిరోధించబడే ప్రమాదం ఉన్నందున సంబంధిత శాఖలు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.మండలాల పరిధిలో అందుబాటులో ఉన్న పవర్ సా యంత్రాలు, జేసీబీలు, ఇతర అత్యవసర పరికరాలను గుర్తించి, అవసరం ఎక్కువగా ఉండే గ్రామాలకు ముందుగానే తరలించి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. చెట్లు కూలిపోవడం, విద్యుత్ స్తంభాలు పడిపోయినప్పుడు, రహదారులకు అంతరాయం ఏర్పడినప్పుడు వాటిని తొలగించి రాకపోకలను పునరుద్ధరించేందుకు వీలుగా యంత్రాలు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు.

విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ, దెబ్బతిన్న విద్యుత్ లైన్లు, స్తంభాల వల్ల ప్రజలకు ప్రమాదం జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అత్యవసర మరమ్మతులు, రహదారుల పునరుద్ధరణ, సహాయక చర్యలకు అవసరమైన సిబ్బంది, వాహనాలు, పరికరాల లభ్యతను నిర్ధారించుకోవాలని తెలిపారు.ప్రజల ప్రాణరక్షణే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన లక్ష్యమని, తుపాను ప్రభావం తగ్గే వరకు అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండి, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా సమష్టిగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి కె శ్రీధర్ రెడ్డి, జిల్లా ఇతర అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ సంయమనం పాటించాలి

### ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
### గుడివాడ డీఎస్పీ పాల శ్రీనివాస్ హెచ్చరిక





కూచిపూడి, ప్రజాభూమి ప్రతినిధి
త్వరలో జరగనున్న స్థానిక సం స్థల ఎన్నికల నేపథ్యంలో ఎలాం టి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇందులో భాగంగా గుడివాడ డీఎస్పీ పాల శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో మొవ్వ, కోసూరు, ఖాజా గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ పాల శ్రీని వాస్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియ మావళి అమలులో ఉన్నందున ప్రజలందరూ సంయ మనం పాటించాలని సూచించారు. ఎన్నికల సమ యంలో చిన్నచిన్న వివాదాలను కూడా పెద్దవిగా చేసుకుంటూ, క్షణికావేశంలో గ్రూపులుగా ఏర్పడి ఘర్షణలకు దిగడం, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం వంటి చర్యలకు దూరంగా ఉండాలని హితవు పలికారు.ఎన్నికల సమయంలో నిబంధనలను ఉల్లంఘించి గొడవలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సందర్భంగా నమోదయ్యే కేసుల వల్ల భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, తరచూ బైండోవర్ చర్యలకు గురికావడం వల్ల ముఖ్యంగా యువత భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు.గ్రామాల్లో ఏవైనా సమస్యలు, వివాదాలు తలెత్తినప్పుడు చట్టాన్ని చేతుల్లోకి తీసుకో కుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పామర్రు సీఐ సీహెచ్ నాగప్రసాద్‌తో పాటు కూచిపూడి, పామర్రు, పెదపారుపూడి ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షంలోనూ మంత్రి కొల్లు ప్రచారం



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం
ఆర్నాబ్ తుఫాను ప్రభావంతో వర్షం కురుస్తున్నప్పటికీ మచిలీపట్నం మం డలం ఎంపిటిసి అభ్య ర్థి కాగిత వెంకటేశ్వరరావు విజయమే లక్ష్యంగా కూట మి నాయకులు ప్రచారాన్ని కొనసాగించారు. ప్రతికూల వాతావరణాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల్లోకి వెళ్లి కూటమి అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్య క్రమంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకుడు కొనకళ్ల జగన్నాధరావు, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గోపు సత్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కోడూరు మండలంలో కూటమి ఎన్నికల ప్రచార జోరు

### జడ్పీటీసీ అభ్యర్థిని బొలిశెట్టి అరుణశ్రీ, ఎంపీటీసీ అభ్యర్థిని పొనమాల లక్ష్మి విజయానికి విస్తృత ప్రచారం



అవనిగడ్డ. కోడూరు, ప్రజాభూమి ప్రతినిధి
స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కోడూరు మండలంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. మండల పరిధిలోని ఐబిపేట, ఎర్రరెడ్డిపాలెం గ్రామాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ప్రచారం నిర్వహించి జడ్పీటీసీ అభ్యర్థిని బొలిశెట్టి అరుణశ్రీ, కోడూరు–4 ఎంపీటీసీ అభ్యర్థిని పొనమాల లక్ష్మి విజయాన్ని కాంక్షిస్తూ ప్రజలను ఓట్లు అభ్యర్థించారు.ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కూటమి ఐక్యతను చాటారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.

ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు.కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగుతూ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. గ్రామాల్లో ప్రజలను నేరుగా కలుసుకుంటూ తమ అభ్యర్థులకు మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నారు.



కూటమి ఐక్యత, కార్యకర్తల సమష్టి కృషితో ఎన్నికల్లో విజయం సాధించాలనే లక్ష్యంతో కోడూరు మండలంలో ప్రచార కార్యక్రమాలను విస్తృతం చేస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిష్టాత్మక విజయాలు సాధించాలి

### జనసేన జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



అవనిగడ్డ, ప్రజాభూమి ప్రతినిధి
స్థానిక సంస్థల ఎన్నికల్లో జన సేన పార్టీ అభ్యర్థులు ప్రతి ష్టాత్మక విజయాలు సాధిం చాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకాం క్షించారు. మంగళ వారం అవని గడ్డలోని తన కార్యాల యంలో నియోజకవర్గ పరిధిలోని జనసేన పార్టీ జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులకు ఆయన బీ-ఫారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయకర్త మండలి వెంకట్రామ్ పాల్గొన్నారు.ఘంటసాల మండల జనసేన అభ్యర్థి దోవారి పవిత్ర, మోపిదేవి మండల అభ్యర్థి మురాల సీతలకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, మండలి వెంకట్రామ్ బీ-ఫారాలు అందించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేస్తున్న జనసేన అభ్యర్థులకు బీ-ఫారాలు పంపిణీ చేశారు.

**మండలాల వారీగా బీ-ఫారాలు అందుకున్న అభ్యర్థులు**

అవనిగడ్డ మండలం: అవనిగడ్డ–3 ఎంపీటీసీకి గుడివాక శేషుబాబు, అవనిగడ్డ–5కు మత్తి రాజీవ్, అవనిగడ్డ–6కు కమ్మిలి మారిబాబు, అవనిగడ్డ–7కు బొప్పన సంధ్యారాణి, వేకనూరుకు తుంగల శ్రీలక్ష్మి, అశ్వారావుపాలెంకు బచ్చు వీ.ఎన్.వీ.ఎల్. ప్రసన్నకుమారి, దక్షిణ చిరువోలులంకకు పంద్రాజు నాగ వెంకట లంకమ్మ ప్రసాదులు బీ-ఫారాలు అందుకున్నారు.

కోడూరు మండలం: వీ.కొత్తపాలెంకు రెడ్రౌతు వెంకట నాగ కృష్ణబాబు, విశ్వనాథపల్లికి కొప్పనాతి వెంకటేశ్వరరావు, పిట్టల్లంకకు కనగాల వెంకటేశ్వరరావు, కోడూరు–1కు కొండవీటి సునీత, మందపాకలకు గాదే కృష్ణబాబు, లింగారెడ్డిపాలెంకు దాసరి ఏసుకుమారి, రామకృష్ణాపురానికి దేవన బోయిన బసవయ్య బీ-ఫారాలు అందుకున్నారు.

చల్లపల్లి మండలం: చల్లపల్లి–3కు అద్దేపల్లి జయలక్ష్మి సాయికుమారి, చల్లపల్లి–4కు బొందలపాటి శ్యాంసుందరి, మాజేరుకు కాగిత రమేష్, లక్ష్మీపురం–2కు లంక లలిత, లక్ష్మీపురం–3కు కొల్లూరు కరుణ, లక్ష్మీపురం–4కు సుధాని సంపద లక్ష్మి, పాగోలుకు భోగాది నాగశాంతి, మంగళాపురానికి నల్లమోతు వీరయ్య బీ-ఫారాలు అందుకున్నారు.

ఘంటసాల మండలం: శ్రీకాకుళం ఎంపీటీసీకి పెదపూడి ప్రియాంక, పాపవినాశనానికి మునిపల్లి సీత, యండకుదురుకు ఆకుల మరియమ్మ బీ-ఫారాలు అందుకున్నారు.

నాగాయలంక మండలం: భావదేవరపల్లికి మండలి స్వర్ణ, నంగేగడ్డకు ధూళిపూడి కుమారి, టీ.కొత్తపాలెంకు లేబాక వెంకటేశ్వరరావు, రేమాలవారిపాలెంకు అంబటి శ్రీరాధ, నాగాయలంక–2కు వర్రె కృష్ణప్రియ, నాచుగుంటకు సైకం నాగజ్యోతి, ఎదురుమొండికి నాయుడు వెంకటేశ్వరరావు బీ-ఫారాలు అందుకున్నారు.

మోపిదేవి మండలం: కోసూరువారిపాలెంకు గొర్రెపాటి పావని బాల, మెరకనపల్లికి రెడ్రౌతు వెంకటేశ్వరరావు, కే.కొత్తపాలెంకు కైతేపల్లి విజయలక్ష్మి, పెదకళ్లేపల్లి–1కు అర్జ వెంకట చలపతిరావు బీ-ఫారాలు అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎన్నికల్లో సమష్టిగా పనిచేసి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు.

# నిత్యాసర వస్తువుల పంపిణీకి త్వరితగతి చర్యలు



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం: కృష్ణా జిల్లా కలెక్టర్ (పౌరసరఫరాలు) వారి ఆదేశాల మేరకు, 'అర్నాడ్' తుఫాను నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిత్యావసర సరుకుల పంపిణీలో నిరంతరాయంగా కొనసాగించేందుకు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి, కృష్ణా జిల్లా, టి. శివ రామ ప్రసాద్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కృష్ణా జిల్లాలో నవంబర్ నెలకు సంబంధించి స్టేజ్-I కింద 7,600 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని, స్టేజ్-II ద్వారా జిల్లాలోని మొత్తం 1059చౌకధరల దుకాణాల డీలర్ల మొత్తానికి బియ్యంనవంబర్ నెలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని జిల్లాలోని 5,26,666 రేషన్ కార్డుదారులకు పంపిణీ చేసేందుకు చర్యలు ఇప్పటికే చేపట్టి నట్లు పేర్కొన్నారు. పంపిణీ చేయవలసిన నిత్యావసర సరుకులను తుఫాను నేపథ్యంలో ముందవస్తుగానే పంపిన చేయుట జరుగుతున్నది, ఈ రోజు వరకు 46,180 అర్హులైన రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేయుట జరిగినది. బియ్యం పంపిణీ సజావుగా జరిగేలా చర్యలు తెసుకోవాలని, సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. అదేవిధంగా, మండల మరియు గ్రామ స్థా యి అధికారులకు కూడా బియ్యం పంపిణీ సజావుగా జరిగేలాగా చర్యలు తెసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. రేషన్ బియ్యం పంపిణీలో ఎలాంటి జాప్యం జరగకుండా, చౌకధరల దుకాణాల ద్వారా లబ్ధిదారులకు సకాలంలో సరుకులు అందేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎల్‌పిజి గ్యాస్ డీలర్లు, పెట్రోల్ బంకుల యజమానులు మరియు నిర్వాహకులు గ్యాస్ సిలిండర్లు, పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాల సరఫరాలో కొరత ఏర్పడకుండా తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్ర యించడం, అక్రమ నిల్వలు చేయడం వంటి చర్యలకు పాల్పడరాదని స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన ఇంధనాలు నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు నిత్యావసర సరుకులు, రేషన్ బియ్యం మరియు ఇంధనాల సరఫరామరియు పంపిణీలో వినియోగధరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, తుఫాను పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని కృష్ణా జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Sri Lakshmi Offset Printers, R.S. No.268/2;D.No. 8/180,Surampalli Village, Gannavaram Mandalam, Krishna district, Andhra Pradesh and Published from D.NO. 32-26-85/6, MSR Street Marutinagar, Eluru Road, Vijayawada-520004,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

ప్రజాభూమి



# వైఎస్సార్‌సీపీకి గట్టి ఎదురుదెబ్బ

ప్రజాభూమి ప్రతినిధి నూజివీడు

నూజివీడు మంత్రివర్యుల క్యాంపు కార్యాలయంలో ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామానికి చెందిన మాజీ గ్రామ సర్పంచ్ జె. కృష్ణమూర్తి మరియు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పి. రాంబాబు, జె. రాంబాబు, పి.వెంకటనారాయణ తదితరులు కలిసి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సుమారు 40 కుటుంబాలకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి మంత్రి పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూకూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామాలు చేసి తెలుగుదేశం పార్టీలో చేరడం శుభపరిణామం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి,



సంక్షేమంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో చూపిస్తున్న చిత్తశుద్ధి, నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి టీడీపీలో చేరుతున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, పార్టీని నమ్ముకుని వచ్చిన నాయకులను, కార్యకర్తలను సముచిత రీతిలో గౌరవించి అండగా ఉంటామని మంత్రి భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా కృష్ణమూర్తి, రాంబాబు తదితరులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి మంత్రివర్యులు కొలుసు పార్థసారథి సమక్షంలో టీడీపీలో చేరడం చాలా ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యం.. ప్రజాసేవే ధ్యేయం : మంత్రి తండ్రి సత్యం

- **కూటమి అభ్యర్థులకు బీఫారాలు అందజేత**

ప్రజాభూమి ప్రతినిధి, కాజులూరు

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజల మద్దతుతో ముందుకు సాగాలని కూటమి పార్టీ అభ్యర్థులకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ పిలుపునిచ్చారు. రామచంద్రపురం నియోజకవర్గంలోని కాజులూరు, కె. గంగవరం మండలాల్లో ఎన్నికల బరిలో నిలిచిన కూటమి ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులకు వారి చేతుల మీదుగా బీఫారాలు అందజేశారు. ప్రజల విశ్వాసాన్ని చూరగొంటూ, కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి గ్రామంలో ప్రజలను నేరుగా కలుసుకుని, వారి సమస్యలను తెలుసుకుంటూ ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

**ప్రజల ఆశలు నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: సత్యం**



ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అభ్యర్థులకు సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి, అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండున్నరేళ్ల కాలంలో అన్ని వర్గాలకు, అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేస్తూ అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే ప్రజా ప్రభుత్వంగా గుర్తింపు పొందిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పనితీరును, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించి, ప్రతి ఓటరును ఆత్మీయంగా కలుసుకుంటూ విజయం సాధించేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**అభివృద్ధిని చూసి కూటమి అభ్యర్థులను ఆదరించండి – అక్కల రిశ్వంత్ రాయ్**

ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ప్రజలు బలపరచాలని విజ్ఞప్తి చేశారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో జరిగిన నష్టాలను, ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను బేరీజు వేసుకుని ప్రజలు తమ అమూల్యమైన ఓటును కూటమి అభ్యర్థులకు వేయాలని కోరారు.గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- **ఓటర్లకు మున్సిపల్ కమిషనర్ రాజు**

ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం

రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఎన్నికల నోటిఫికేషన్ మరియు మార్గదర్శకాల మేరకు, రామచంద్రపురం పురపాలక సంఘం పరిధిలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈనెల 28 తేది బుధవారం నుండి 31 వ తేదీ వరకూ రామచంద్రపురం పురపాలక సంఘ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ రాజు తెలియజేశారు.ఈమేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రామచంద్రపురం పురపాలక సంఘ పరిధిలోని మొత్తం 32 వార్డులకు సంబంధించిన అర్హులైన ఓటర్లు మాత్రమే ఈ పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవలసి ఉంటుందని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును



వినియోగించుకునే ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వంచే నియమించబడిన ఎన్నికల అధికారులు మరియు వారి బృందం విధులు నిర్వహించనున్నారని తెలిపారు.ఎన్నికల ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరు తన ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంతో ముఖ్యమైనదని.,కావున పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి అర్హత కలిగిన సంబంధిత ఓటర్లు రామచంద్రపురం పురపాలక సంఘ కార్యాలయానికి హాజరై ఎన్నికల అధికారులు సూచించిన విధానాన్ని అనుసరిస్తూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.. అలాగే, పోస్టల్ బ్యాలెట్ ఓటింగుకి సంబంధించి ఎన్నికల అధికారులు జారీ చేసే సూచనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

# తుఫాన్ సమయాలలో జాగ్రత్తలు అధికారులు చెప్పడానికైనా?

- **గ్రామాల్లో సిబ్బంది ఆచరించాల్సిన అవసరం లేదా**

ప్రజాభూమి ప్రతినిధి పెదపాడు.



విద్యుత్ ప్రజలకు వారి నిత్య జీవితంలో ఎంతలా ఉపయోగపడుతుందో, తగిన జాగ్రత్తలు పాటించకపోతే ప్రమాదాలు కూడా అంతే స్థాయిలో ఉంటాయి. తుఫాన్ సమయాలలో ఉన్నత స్థాయి అధికారులు విద్యుత్ సిబ్బందికి, వినియోగదారులకు విద్యుత్ ఎలా ఉపయోగించాలి, ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు పాటించాల్సిన చర్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఉంటారు, కానీ మండల స్థాయిలో ఉన్న సిబ్బంది ఏ మాత్రం పట్టనట్టుగా వ్యవహారం చేయడంతో అనేక సందర్భాల్లో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగిన సందర్భాలు లేకపోలేదు. గ్రామీణ ప్రాంతాల్లో అనేక చోట విద్యుత్ స్తంభాల చుట్టూ పిచ్చి మొక్కలతో నిండి ఉంటాయి. కొన్నిచోట్ల ఆ ప్రాంతాల్లో ఉన్న చెట్ల కొమ్మలు విద్యుత్తు వైర్ల మధ్యలో నుంచి పెరిగి ప్రమాదాలకు నిలయంగా అనేక ప్రాంతాల్లో దర్శనమిస్తున్నాయి. మండల స్థాయిలో అధికారులు తరచూ వర్షాకాలం రానున్న సమయాల్లో చెట్లను తొలగించిన అవి పనులు పూర్తిస్థాయిలో నిర్వహించామన్న దాఖలాలు శూన్యం. ప్రస్తుత తుఫాన్ సందర్భంగా ఏలూరు జిల్లా పెదపాడు మండలం వసంతవాడ గ్రామంలో విద్యుత్ వ్యవస్థ చాలా దయనీయంగా ఉంది. సిబ్బంది విధి నిర్వహణలో లోపం గ్రామంలో అనేక ప్రాంతాల్లో దర్శనమిస్తుంది. విద్యుత్ స్తంభాలకు మించి చెట్లు పెరిగిన ప్రాంతాలు ఉన్నాయి. కొన్నిచోట్ల స్తంభానికి ఉన్న వీధిలైటు వెలిగిన బయటికి కనపడనంతగా పిచ్చి మొక్కల వలయం స్తంభాన్ని కమ్మేసింది. గ్రామంలో ఉన్న విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అక్కడ కాన వస్తుంది. ప్రస్తుత తుఫాను సమయంలో ఇటువంటి ప్రాంతాల్లో ప్రమాదాలు సంభవిస్తే అందుకు బాధ్యులు ఎవరు? గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యుత్ సిబ్బంది ఏ స్థాయిలో విధులు నిర్వహిస్తున్నారు అన్న విషయాలను మండల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తే కొన్ని లోపాలు బయటపడే అవకాశం గ్రామాల్లో ఉంటుంది. అటువంటి అప్పుడు తగిన ముందస్తు చర్యలు చేపడితే విద్యుత్తు వల్ల జరిగే ధన, ప్రాణ నష్టాలను నివారించవచ్చును. మండల స్థాయి ఉన్న విద్యుత్ అధికారులు పర్యవేక్షణ లోపం ఉన్నట్లయితే గ్రామాల్లో తరచు ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. తాజాగా పెదపాడు మండలంలో విద్యుత్ ప్రమాదాలు తరచూ జరుగుతూనే ఉన్నాయి. అందులో ప్రాణ నష్టం జరిగిన సందర్భాలు ఉన్నాయి. తీవ్ర గాయాల పాలైన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా మండల స్థాయి విద్యుత్ అధికారులు ఎప్పటికప్పుడు కాలాలు గుణంగా పరిస్థితులను చక్కదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# సీనియర్ న్యాయవాది కరుణాకర్ రెడ్డి కన్నుమూత

- **50 ఏళ్ల న్యాయవాద వృత్తిలో చెరగని ముద్ర – న్యాయవాదుల తీవ్ర సంతాపం**

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల న్యాయవాద లోకానికి తీరని లోటు. పులివెందుల సీనియర్ న్యాయవాది, అందరి శ్రేయోభిలాషి, పులివెందుల బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి మంగళవారం తెల్లవారుజామున స్వర్గస్తులయ్యారు.న్యాయవాద వృత్తిలో దాదాపు 50 ఏళ్ల పాటు సుదీర్ఘంగా సేవలందించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు, మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. పులివెందుల బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా, పులివెందుల కోర్టు ఏజీపీగా, ఏపీపీగా ఆయన విశేష సేవలందించారు. గొప్ప కుటుంబంలో జన్మించిన ఆయన ఎంతో మంది జూనియర్ న్యాయవాదులకు మార్గదర్శిగా నిలిచారు. ఆయన మృతి పట్ల పులివెందుల బార్ అసోసియేషన్ న్యాయవాదులు తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు.

# గెలుపే ధ్యేయంగా కష్టపడి పనిచేసి ప్రజలు మెచ్చేలా సేవలు అందించాలి

ప్రజాభూమి ప్రతినిధి నూజివీడు

నూజివీడు మంత్రివర్యులు క్యాంపు కార్యాలయంలో మంగళవారం నూజివీడు నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూటమిపార్టీ బలపరిచిన జడ్పిటిసిలు, ఎంపీటీసీలుగా పోటీచేస్తున్న అభ్యర్థులకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి 'బి-ఫారాలు' అందజేశారు. ఈ సంధర్భంగా పోటీచేస్తున్న కూటమిపార్టీ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపి, ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఘనవిజయం సాధించి తిరిగి ప్రజలకు సేవలు అందించుటకు రావాలని నిండు మనస్సుతో ఆశీర్వదించారు.?ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ అధికారం అంటే అహంకారం కాదని ప్రజలకు సేవలుచేసే సువర్ణఅవకాశంగా భావించి ప్రజలకు సేవలు అందించుటలో అహర్నిశలు కృషిచేయ్యాలన్నారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, ప్రజాసంక్షేమ పథకాలు ప్రజల్లోకి ప్రతి ఒక్కరికీ తెలియచెప్పి, ప్రతిగడపకు విస్తృతంగా ప్రచారం చెయ్యాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రతిగ్రామంలో కూటమినాయకులు, కార్యకర్తలు, పోటీచేస్తున్న అభ్యర్థులు సమన్వయంతో పనిచేసి గెలుపునకు శక్తివంచన లేకుండా కృషిచెయ్యాలని పిలుపునిచ్చారు.?పంతాలు పట్టింపులకు పోయి కూటమి పార్టీకి చెడ్డపేరు తేవద్దని హితవుపలికారు. ప్రజలతో మమేకమై వారి




సమస్యలు పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండాలని, స్థానిక సంస్థల్లో కూటమి అభ్యర్థులు గెలవడం ద్వారా గ్రామాలు అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆయన స్పష్టం చేశారు.బాధ్యతాయుతమైన నాయకులుగా నిలిచి విజయాలు సాధించి కూటమిపార్టీ జెండాలు ఎగురవేయ్యాలని అభ్యర్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ అగ్రి మిషన్వైస్-చైర్మన్,నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు మర్రిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బిఫారాలు తీసుకున్న జడ్పిటిసిలు, యంపిటిసీలు అభ్యర్థులు వారి కుటుంబ సభ్యులు, పట్టణ ప్రముఖులు, కూటమిపార్టీ నాయకులు, నాలుగుమండలాలు కార్యకర్తలు మరియు అభ్యర్థులు వారి మద్దతు దారులు,పార్టీఅభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారీ వర్షంలోను పాలకొల్లు కూటమి జెడ్పిటిసి అభ్యర్థి ఉషారాణి ప్రచారం

ప్రజాభూమి ప్రతి నిధి,పాలకొల్లు

స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఆర్నాబ్ తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పాలకొల్లు మండలం కూటమి జెడ్పిటిసి అభ్యర్థి మేడిది ఉషారాణి, జాన్ రాజు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండలంలోని ఆగరు, వెలివెల గ్రామాల్లో ఎంపీటీసీ అభ్యర్థులు కొయ్యే రామారావు, తోకల మంగ వేణి లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వ రెండేళ్లలో మంత్రి నిమ్మల రామానాయుడు గ్రామంలో కోట్లాది రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను, అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ తమకు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలంటూ అభ్యర్థిస్తున్నారు. ప్రచారంలో కోటి రాంబాబు, శ్రీనివాస్ పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# ఆర్నాబ్ తుఫాన్ ప్రభావంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాభూమి ప్రతినిధి, కాజులూరు

ఆర్నాబ్ తుఫాను ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున కాజులూరు మండల పరిధిలోగల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కాజులూరు మండల ప్రత్యేక అధికారి సూచించారు. ఈమేరకు కాజులూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జె. రాంబాబు, తాహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ ,గొల్లపాలెం ఎస్సై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందస్తుగా ప్రజలకు అవగాహన కల్పించే అవసరమైనచోట్ల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరారు. క్షేత్రస్థాయిలో పర్యటించి, తాటాకు గుడిసెల్లో నివసిస్తున్న ప్రజలకు ఆర్నాబ్ తుఫాను ప్రభావం, దాని తీవ్రత గురించి తెలియజేయాలని తుఫాను ప్రభావం దృష్ట్యా ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ప్రజలు స్వచ్ఛందంగా సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా పూరి గుడిసెల్లో నివసించే కుటుంబాలను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించేలా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు పునరావాస కేంద్రాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, ఆహారం, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర మౌలిక సదుపాయాలను నిరంతరం అందుబాటులో ఉంచాలని



అన్నారు. భారత వాతావరణ శాఖ జారీ చేసే సూచనలు, హెచ్చరికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తుఫాను ప్రభావం సుమారు 48 గంటలపాటు జిల్లాపై ఉండే అవకాశం ఉన్నందున స్థానికంగా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రమాదకర ప్రాంతాల్లో నివసించే ప్రజలను అవసరమైన మేరకు ఖాళీగా ఉన్న పాఠశాల భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర సురక్షిత భవనాలకు తరలించి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. తుఫాను పరిస్థితులకు సంబంధించిన సమాచారాన్ని మనమిత్ర, ఆవేర్ యాప్‌ల ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రజలకు అవసరమైన సూచనలు అందించాలని అధికారులు తెలిపారు.

## కర్ణపుడికి, నడిమిదొడ్డి, గడ్డం నాగేపల్లిలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారానికి సన్నాహాలు

- **ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రచారం**

ప్రజా భూమి నార్పల



నార్పల మండలంలోని కర్ణపుడికి నడిమిదొడ్డి, గడ్డం నాగేపల్లి గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సన్నాహాలు చేశాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి ప్రచారం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి, మండల కన్వీనర్ ఖాదర్ వలీఖాన్, మాజీ ఎంపీపీ నాగేశ్వరరావు, జడ్పీటీసీ అభ్యర్థి శివానంద రెడ్డి, ఎంపీటీసీ అభ్యర్థి చిగిచెర్ల నాగలక్ష్మితో పాటు ఇతర ఎంపీటీసీ అభ్యర్థులు, గ్రామ పరిశీలకులు, పార్టీ కార్యవర్గ సభ్యులు, యువజన విభాగం నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొననున్నారు. ప్రచారంలో భాగంగా మూడు గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ పార్టీ విధానాలు, అభ్యర్థుల లక్ష్యాలను వివరిస్తూ మద్దతు కోరనున్నారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేస్తూ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని నాయకులు పిలుపునిస్తున్నారు. కర్ణపుడికి, నడిమిదొడ్డి, గడ్డం నాగేపల్లి గ్రామాల్లో నిర్వహించనున్న ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం

ప్రజాభూమి

జనరల్ 14

బుధవారం 28 అక్టోబర్ 2026

# చాట్రాయి మండలం ఎంపీటీసీ అభ్యర్థులు వీరే

ప్రజాభూమి ప్రతినిధి చాట్రాయి

చాట్రాయి సవరం రామలక్ష్మి జనసేన అంబటి వెంకట నాగలక్ష్మి వైసీపీ. చనుబండ తీర్ధాల అద్భుతరావు టిడిపి బన్నె రాంబాబు వైసిపి. చీపురుగూడెం గొల్లమందల నారాయణరావు వైసీపీ రేగుల వెంకటేశ్వరరావు టిడిపి టిడీపీ. చిత్తపూరు క లపాల జ్యోతి సిపిఐ ఎంఎల్లేబరేషన్ చల్లగుల్ల పద్మావతి టిడిపి బేతిన అమ్మాజీ వైసిపి. జనార్ధన వరం అంబోజి పెద్ద సీతయ్య టిడిపి తిరువీధి పెద్దన్న వైసిపి. చిన్నంపేట కొమ్ము సుజాన్ రావుటిడిపి కారుమంచి దావీదు వైసిపి. కృష్ణారావు పాలెం కల్లేపల్లి జ్యోతి టిడిపి మల్లు విజయలక్ష్మి వైసిపి. బూరుగు గూడెం వంగల నాగరాణి వైసిపి భూభత్తుల నాగ స్వరూప టిడిపి. కొత్తగూడెం అంగడాల వరలక్ష్మి వైసిపి మహదేవ భాస్కర లక్ష్మి టీడీపీ. కోటపాడు మల్లెల్లి శ్రీనివాసరావు వైసీపీ మోదుగుమూడి రమేష్ టిడిపి నరసింహరావు పాలెం కోటా పూజిత టిడిపి కోటా విజయమ్మ వైసిపి. మర్ల పాలెం గంధాని సత్యనారాయణ టిడిపి పర్వతనేని వెంకటేశ్వరరావు వైసీపీ. పోలవరం రాజులపాటి జ్యోతి వైసిపి చల్లగుండ రాజ్యలక్ష్మి టిడిపి పానుగంటి రజని స్వతంత్ర అభ్యర్థి. పోతనపల్లి తుమ్మలపల్లి పాపారావు జనసేన మోతినేని స్వాతి వైసిపి తుమ్మ గూడెం కొల్లి సత్యవతి టిడిపి మూడే యశోద వైసిపి. చాట్రాయి మండలంలో మొత్తం 15 ఎంపీటీసీ స్థానాలు ఉండగా 32 మంది వివిధ పార్టీల స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నా రనీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనురాధ తెలిపారు.

# ఎంపీటీసీ ఎన్నికల బరిలో 40 మంది అభ్యర్థులు

- 45 మంది నామినేషన్ల ఉపసంహరణ.. పోటీలో నిలిచిన పార్టీల అభ్యర్థులు

ప్రజాభూమిప్రతినిధి, ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలంలో ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసింది. ఈ సందర్భంగా మొత్తం 45 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల అధికారి ఈ.బి. విలియమ్స్ తెలిపారు. ఉపసంహరణ ప్రక్రియ అనంతరం మండలంలో ఎంపీటీసీ ఎన్నికల బరిలో మొత్తం 40 మంది అభ్యర్థులు నిలిచినట్లు ఆయన వెల్లడించారు.



వీరిలో తెలుగుదేశం పార్టీ తరపున 15 మంది, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున 18 మంది, జనసేన పార్టీ తరపున ముగ్గురు, కాంగ్రెస్ పార్టీ తరపున ఒకరు, స్వతంత్ర అభ్యర్థులుగా ముగ్గురు పోటీలో ఉన్నట్లు వివరించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సమావేశం నిర్వహించారు. నామినేషన్ల ఉపసంహరణతో అభ్యర్థుల తుది పోటీ స్పష్టమవడంతో ఆయా పార్టీల నాయకులు, అభ్యర్థులు ఎన్నికల ప్రచారంపై దృష్టి సారించనున్నారు. మండలంలోని వివిధ ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఓటర్ల మద్దతు కూడగట్టేందుకు తమ ప్రయత్నాలను ముమ్మరం చేయనున్నారు.

# జిల్లావ్యాప్తంగా 166 పునరావాస కేంద్రాలు..

- పరిస్థితులకు అనుగుణంగా మరిన్ని కేంద్రాలు
- అన్ని కేంద్రాల్లోనూ అవసరమైన వసతుల కల్పనకు చర్యలు
- సీఎం సూచలనకు అనుగుణంగా ప్రణాళికాయుత ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:

ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తూ విపత్కర పరిస్థితుల్లో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం కలెక్టరేట్‌లోని అర్నబ్ తుపాను కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి పరిస్థితిని సమీక్షించి సమన్వయ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు 166 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 29, తిరువూరు డివిజన్‌లో 77, నందిగామ డివిజన్‌లో 44, విజయవాడ డివిజన్‌లో 16 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరిస్థితుల తీవ్రత, ప్రజల అవసరాలకు అనుగుణంగా అవసరమైతే మరిన్ని పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

పునరావాస కేంద్రాల్లో ప్రజలకు తాగునీరు, ఆహారం, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సేవలు తదితర అవసరమైన వసతులతో సన్నద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు, దివ్యాంగుల అవసరాలపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు సూచించారు. వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే వైద్య సహాయం అందించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలకు ముందస్తు సమాచారం అందించడం, అప్రమత్తం చేయడం, అవసరమైన సహాయక చర్యలు చేపట్టడంలో అన్ని శాఖల అధికారులు నిమగ్నమయ్యార న్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజల నుంచి అందే సమాచారంపై తక్షణమే స్పందించేందుకు ప్రత్యేక బృందాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. తుపాను ప్రభావంతో పెనుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత

- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు (ఈవీఎం), వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత కల్పించడం జరిగిందని.. అయినప్పటికీ నిరంతర పర్యవేక్షణతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సాధారణ నెలవారీ తనిఖీల్లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ల గోదామును పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరుతో పాటు అగ్నిమాపక విద్యుత్ పరికరాలను పరిశీలించి అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనూ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు సూచించారు. ఈవీఎం, వీవీప్యాట్ల గోదాము తనిఖీలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహంతో పాటు ఏదుపాటి రామయ్య (తెదేపా), మురళీకృష్ణ (ఐఎన్సీ), జడగం శ్రీనివాసరావు (జనసేన పార్టీ), సురేష్ (సీపీఎం) తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం

ఓట్ బచావో దేశ్ బచావో కార్యక్రమం కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ పట్టాభి భవన్ నందు ఏఐసీసీ పిలుపుమేరకు ఓట్ బచావో దేశ్ బచావో కార్యక్రమం ఇన్చార్జిగా నియమితులైన తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ గారు ఈరోజు మచిలీపట్నం కాంగ్రెస్ ఆఫీస్ నందు మీడియా మిత్రుల సమావేశం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హరికుమార్ రాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు సయ్యద్ అజ్మతుల్లా హుసైనీ మాట్లాడుతూ భారతదేశంలో ఓట్ల చోరీ జరుగుతుంది దీనికి ప్రధాన సూత్రధారులు ముగ్గురు మోడీ అమిత్ షా ఎలక్షన్ కమిషనర్ చైర్మన్ జ్ఞానేశ్వర్ వీరు ముగ్గురు భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు వారికి అనుకూలమైన ఓట్లు ఉంచి ప్రతిపక్ష నాయకుల ఓట్లను చోరీ చేస్తున్నారు దీని ద్వారా భారత రాజ్యాంగం ప్రమాదంలో పడే అవకాశం ఉంది.

ఈ విషయాన్ని ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ అనేక సందర్భాలలో తెలిపారు అయినా ఎన్నికల కమిషనర్ నిమ్మకు నీరు పెట్టినట్టుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ పాకల పాటి హరికుమార్ రాజు మాట్లాడుతూ నూతనంగా పోటీ చేస్తున్న జడ్పిటిసి సభ్యులు మరియు ఎంపీటీసీ సభ్యులు మున్సిపల్ కార్పొరేటర్లు వారు గ్రామా స్థాయి లో విస్తృతంగా పర్యటించి జరగబోవు ఎన్నికల్లో విజయం సాధించాలని అదేవిధంగా 2029 నాటికి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఇది ఒక ఎక్సర్సైజ్ లాంటిదని భావించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఏఐసీసీ పరిశీలకులు సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సిటీ




అధ్యక్షులు అబ్దుల్ మతిన్ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆఫీసు అడ్మిన్ కొడమంచిలి చంద్రశేఖర్ పిసిసి మెంబర్ నల్లబోలు కుమారి మరియు వివిధ నియోజకవర్గాల ఇన్చార్జులు వెలిసాలా సుబ్రహ్మణ్యం మచిలీపట్నం మేయర్ అభ్యర్థి రహీఘున్నిసా, స్టేట్ మైనారిటీ సెల్ చిన్న బాజీ మరియు జడ్పిటిసి సభ్యులు కార్పొరేట్ అభ్యర్థులు వివిధ సంఘాల నాయకులు మరియు మైనారిటీ నాయకులు మహమ్మద్ దాదా సాహెబ్ కిసాన్ సెల్ నాయకులు గరికిపాటి శంకర్ ఎస్సీ సెల్ నాయకులు ఎన్ కుమార్ లింగాల సుధాకర్ రావు, జనార్దన్, జెన్యావుల లీల కృష్ణ అమ్మాజీ చిలుకోటి ప్రసాద్ వర్మ రౌతు రాంబాబు పి జ్యోతి జన్ను వెంకటేశ్వరరావు తమల ఝాన్సీ రాణి మొదలగు వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రానున్న తుఫాను ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధం

ప్రజాభూమి బ్యూరో ఏలూరు జిల్లా

జిల్లాలో 'అర్నబ్' తుఫాన్ తీవ్రత, సహాయక చర్యలపై జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్, జిల్లా జాయింట్ డా.ఎం.జె. అభిషేక్ గౌడతో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చర్చించారు. కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మంగళవారం వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన ప్రాంతాల మ్యాప్ లను పరిశీలించి, ఏ ఏ ప్రాంతంలో తుఫాన్ తీవ్రత అధికంగా ఉంటుంది, భారీ వర్షాలు కురిసే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, కేంద్ర, రాష్ట్ర విపత్తు నివారణ దళాలు సిద్ధం చేయడం, ఎక్కడా ఎటువంటి నష్టాలు



సంభవించకుండా తీసుకోవలసిన .ముందస్తు జాగ్రత్త చర్యలు, సహాయక చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. భారీ వర్షాల కారణంగా వాగులు, చెరువులు కాల్వలకు గండ్లు పడకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యలు, సమస్యాత్మక ప్రాంతాలలో పోలీసు సిబ్బందిని సహాయక కార్యక్రమాలలో పాలుపంచుకోవడం, అత్యవసర శాఖల సిబ్బందిని మండల కేంద్రాలలో సిద్ధంగా ఉంచడం, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవలసిన చర్యలపై ఎస్పీ తో కలెక్టర్ చర్చించారు. జిల్లా కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ నుండి జిల్లాలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, అధికారులను మండల, గ్రామ స్థాయిలలో సహాయక చర్యలకు సమాయత్తం చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, అసిస్టెంట్ కలెక్టర్ సిహెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, ప్రభృతులు పాల్గొన్నారు.



# నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా భద్రతా చర్యలు

ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలు, నూజివీడు డీఎస్పీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ సూచనల మేరకు నూజివీడు పట్టణ వలయాధికారి నాగేంద్ర కుమార్ పర్యవేక్షణలో నూజివీడు పట్టణం, అజరయ్యపేట, నెహ్రూపేట, బాపునగర్, కొత్తపేట, గాంధీనగర్, స్టేషన్ తోట తదితర సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. పట్టణ ఎస్సైలు లక్ష్మణ్ బాబు, నాగేశ్వరరావుతో పాటు ముసునూరు ఎస్సై చిరంజీవి, చాట్రాయి ఎస్సై డి. రామకృష్ణ, నూజివీడు గ్రామీణ ఎస్సై జ్యోతిబాస్, ఆగిరిపల్లి ఎస్సై వి. సురేష్ సిబ్బందితో కలిసి ప్రజలకు భద్రతపై భరోసా కల్పించారు. ఓటర్లు ఎలాంటి భయం, ఒత్తిడి, ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని, ఎన్నికల సమయంలో ఘర్షణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికలకు సంబంధించి బెదిరింపులు లేదా సమస్యలు ఎదురైతే అత్యవసర నంబరు 112 లేదా 8559351100కు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.

# ముక్కోంటి సేవలో శ్రీ దత్త విజయేంద్ర తీర్థ స్వామీజీ, అవధూత దత్త పీఠం మైసూర్



ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్

శ్రీ దత్త విజయేంద్ర తీర్థ స్వామీజీ ఈరోజు శ్రీకాళహస్తిలోని శ్రీ జ్ఞానప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థానము వారు స్వామి వారిని ఘనస్వాగతం పలికి ఆహ్వానించి దర్శనం ఏర్పాట్లు కల్పించారు ఈ సందర్భంగా దేవస్థానం ఈఓ బి.కె. వెంకటేశులు ఆదేశాల మేరకు ప్రోటోకాల్ ఏఈఓ లోకేష్ బాబు, ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఆలయ ఇన్‌స్పెక్టర్ వెంకటస్వామి, పర్యవేక్షకులు హరి, ఏపీఆర్వో రవి తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు వద్దు

- హైవేలపై వాహనాల రాకపోకలపై నిషేధం
- కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్

ప్రజాభూమి ప్రతినిధి,కాకినాడ



అర్నాబ్ తుఫాను ప్రభావం దృష్ట్యా ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించేందుకు అత్యవసరమైతే తప్ప ప్రజలు ప్రయాణాలు చేయవద్దని కాకినాడ జిల్లా జి. బిందు మాధవ్, సూచించారు. తుఫాను ప్రభావంతో బలమైన గాలులు, భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసుల సూచనలు పాటించాలని కోరారు. తుఫాను పరిస్థితుల నేపథ్యంలో భద్రతా చర్యల్లో భాగంగా హైవేలపై వాహనాల రాకపోకలపై నిషేధం విధించినట్లు తెలిపారు. అయితే నిత్యావసర సరుకులను సరఫరా చేసే వాహనాలకు మినహాయింపు ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు అనవసరంగా బయటకు రావద్దని, అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం కోసం క్రింది నంబర్లకు కాల్ చేయవచ్చు.

**కంట్రోల్ రూమ్ నంబర్లు:** – జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్: 9494933233
జిల్లా స్పెషల్ బ్రాంచ్ కంట్రోల్ రూమ్: 9490619298
కాకినాడ ఎస్‌డీపీవో కార్యాలయం: 9440796505
పెద్దాపురం ఎస్‌డీపీవో కార్యాలయం: 9440796508
అత్యవసర పోలీసు సేవలు: 112

## ఎన్నికల నియమావళి పక్కాగా
# అమలయ్యేలా చూడాలని స్పష్టీకరణ

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతను జిల్లా యంత్రాంగం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ ఎన్నికలకు సంబంధించి స్థానిక లయోలా కాలేజీలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాల ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ మరియు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ధ్యాన్‌చంద్ర హెచ్.ఎం., ఇతర అధికార యంత్రాంగం కలెక్టర్‌కు ఏర్పాట్ల వివరాలను సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు కలెక్టర్ కీలక మార్గదర్శకాలు, ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ పెట్టెలు / ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్టమైన మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 24 గంటల పాటు నిరంతరాయంగా సీసీటీవీ (జజుఎ) కెమెరాల నిఘా ఉండేలా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. లెక్కింపు ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా జరిగేలా టేబుళ్ల అమరిక, బారికేడింగ్ పనులను నిబంధనల ప్రకారం చేపట్టాలని సూచించారు. కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్లు, మీడియా ప్రతినిధులకు వేర్వేరుగా మార్గాలు, అవసరమైన మౌలిక సదుపాయాలు, విద్యుత్, నిరంతర విద్యుత్ సరఫరాకు జనరేటర్లు, తాగునీరు, ప్రాథమిక వైద్య సదుపాయాలు సిద్ధం చేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని విభాగాల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని మున్సిపల్ కమిషనర్ ధ్యాన్‌చంద్ర హెచ్.ఎం.ను ఆదేశించారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు.

## అడ్డతీగలలో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**తుఫాను, భారీ వర్షాల నేపథ్యంలో సిబ్బందికి విధులు**

**తహసీల్దార్ తేజస్విని వెల్లడి**

ప్రజాభూమి ప్రతినిధి–అడ్డతీగల

తుఫాను, భారీ వర్షాల నేపథ్యంలో అడ్డతీగల తహసీల్దార్ కార్యాలయంలో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ తేజస్విని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కంట్రోల్ రూమ్ నిర్వహణకు సిబ్బందిని రెండు షిఫ్టుల్లో నియమించినట్లు పేర్కొన్నారు.

**సిబ్బంది విధుల వివరాలు**



**అక్టోబర్ 28, 2026**

ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు: కె. ఆనంద కుమారి, ఓఎస్ – 8919664405 సాయంత్రం 6 నుంచి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు: డి. అప్పారావు, వీఆర్ఏ, దొరమామిడి – 9441249225

**అక్టోబర్ 29, 2026**

ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు: ఎం. భాను ప్రకాష్, జూనియర్ అసిస్టెంట్ – 8985252783,సాయంత్రం 6 నుంచి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు: వి. రామారావు, వీఆర్ఏ, దబ్బపాలెం – 9494408938,మండలంలో ఎక్కడైనా ప్రమాదాలు సంభవించినా, వర్షాలు, వరదల వల్ల సమస్యలు తలెత్తినా వెంటనే కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని తహసీల్దార్ సూచించారు. గ్రామ రెవెన్యూ అధికారులు తమ గ్రామాల్లో అందుబాటులో ఉంటూ పరిస్థితులను పర్యవేక్షించాలని, అత్యవసర సమాచారాన్ని ఎప్పటికప్పుడు తహసీల్దార్‌కు తెలియజేయాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సహాయం అందించేందుకు రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆమె స్పష్టం చేశారు.

## ఖాతాదారులకు మెరుగైన బ్యాంకింగ్ సేవలే లక్ష్యం

**ప్రభుత్వ బీమా పెన్షన్ పథకాలపై అవగాహన ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ వెంకటరమణ**



ప్రజాభూమి ప్రతినిధి–గంగవరం

ఖాతాదారులకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించడంతో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎస్‌బీఐ గంగవరం బ్రాంచ్ మేనేజర్ వెంకటరమణ తెలిపారు మంగళవారం గంగవరం మండలంలోని స్థానిక వై జంక్షన్‌లో ఉన్న సీఎస్‌పీ (కస్టమర్ సర్వీస్ పాయింట్) కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా కేంద్రంలో ఖాతాదారులకు అందుతున్న బ్యాంకింగ్ సేవలను పరిశీలించి సేవల నాణ్యతపై సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలను అందించాలని సూచించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఖాతాదారుడు కేంద్ర ప్రభుత్వ బీమా పెన్షన్ పథకాల గురించి తెలుసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ముఖ్యంగా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకాలలో అర్హులైన ఖాతాదారులు చేరాలని సూచించారు అలాగే వృద్ధాప్యంలో ఆర్థిక భద్రతకు ఉపయోగపడే అటల్ పెన్షన్ యోజనపై కూడా ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన వారు పథకంలో భాగస్వాములు అయ్యేలా చూడాలని తెలిపారు బ్యాంకింగ్ సేవలతో పాటు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రజలకు చేరవేయడంలో సీఎస్‌పీ కేంద్రాలు కీలక పాత్ర పోషించాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సీఎస్‌పీ సిబ్బంది రమేష్,శంకర్,మనీషా తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది కరుణాకర్ రెడ్డి కన్నుమూత

**50 ఏళ్ల న్యాయవాద వృత్తిలో చెరగని ముద్ర – న్యాయవాదుల తీవ్ర సంతాపం**



ప్రజాభూమి ప్రతినిధి–పులివెందుల

పులివెందుల న్యాయవాద లోకానికి తీరని లోటు. పులివెందుల సీనియర్ న్యాయవాది, అందరి శ్రేయోభిలాషి, పులివెందుల బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి మంగళవారం తెల్లవారుజామున స్వర్గస్తులయ్యారు.న్యాయవాద వృత్తిలో దాదాపు 50 ఏళ్ల పాటు సుదీర్ఘంగా సేవలందించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు, మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. పులివెందుల బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా, పులివెందుల కోర్టు ఏజీపీగా, ఏపీపీగా ఆయన విశేష సేవలందించారు. గొప్ప కుటుంబంలో జన్మించిన ఆయన ఎంతో మంది జూనియర్ న్యాయవాదులకు మార్గదర్శిగా నిలిచారు.

ఆయన మృతి పట్ల పులివెందుల బార్ అసోసియేషన్ న్యాయవాదులు తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి ఆయన మృతికి తీవ్ర సంతాపం తెలిపి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.

### ముక్కోంటి సేవలో శ్రీ దత్త విజయేంద్ర తీర్థ స్వామీజీ ,అవధూత దత్త పీఠం మైసూర్



ప్రజా భూమి ప్రతినిధి–శ్రీ కాళహస్తి టౌన్

శ్రీ దత్త విజయేంద్ర తీర్థ స్వామీజీ ఈరోజు శ్రీకాళహస్తిలోని శ్రీ జ్ఞానప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థానము వారు స్వామి వారిని ఘనస్వాగతం పలికి ఆహ్వానించి దర్శనం ఏర్పాట్లు కల్పించారు.ఈ సందర్భంగా దేవస్థానం ఈఓ బి.కె. వెంకటేశులు ఆదేశాల మేరకు ప్రోటోకాల్ ఏఈఓ లోకేష్ బాబు, ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఆలయ ఇన్‌స్పెక్టర్ వెంకటస్వామి, పర్యవేక్షకులు హరి, ఏపీఆర్వో రవి తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిపై మౌనం వద్దు.. ఫిర్యాదు చేయండి

- **ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతాం**
- **జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్**

ప్రజా భూమి ప్రతినిధి–రంపచోడవరం

ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించి, అవినీతి రహిత సమాజ నిర్మాణానికి ప్రజల భాగస్వామ్యం కీలకమని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ అన్నారు. అవినీతి వల్ల ప్రజా సేవలకు విఘాతం కలగడమే కాకుండా, ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల విశ్వాసం దెబ్బతింటుందని పేర్కొన్నారు. అవినీతిని అరికట్టడం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, ప్రజలు కూడా చైతన్యవంతులై తమ వంతు బాధ్యతగా అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్–2026 సందర్భంగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ), రాజమహేంద్రవరం రేంజ్ రూపొందించిన అవగాహన పోస్టర్‌ను కలెక్టర్ మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం అడిగినా, అధికార దుర్వినియోగానికి పాల్పడినా ప్రజలు భయపడకుండా ఏసీబీకి సమాచారం అందించాలని సూచించారు. అవినీతిపై ఫిర్యాదు చేయడం ద్వారా ప్రజా ధనాన్ని కాపాడటంతో పాటు, ప్రభుత్వ సేవలు అర్హులైన వారికి న్యాయంగా అందేలా చేయవచ్చని తెలిపారు. ప్రభుత్వ సేవల కోసం లంచం అడిగే వారిపై, అవినీతికి పాల్పడే అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ఏసీబీకి సమాచారం అందించాలని ఏసీబీ అధికారులు కోరారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్లు




తెలిసినా సంబంధిత అధికారులకు తెలియజేయవచ్చని ఏసీబీ అడిషనల్ ఎస్పీ ఎస్. భవ్య కిషోర్ తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. తూర్పు గోదావరి, కాకినాడ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, పోలవరం జిల్లాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**ఫిర్యాదుల కోసం ఏసీబీని సంప్రదించండి**

ఏసీబీ టోల్‌ఫ్రీ నంబరు 1064కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. పోలవరం జిల్లా ఇన్‌స్పెక్టర్ కె. గోవిందరాజు (9491305601) రాజమహేంద్రవరం ఏసీబీ కార్యాలయ ఫోన్ నంబరు 0883–2467833, ఈ–మెయిల్ acb@ap.gov.in. ఏసీబీ అడిషనల్ ఎస్పీ ఎస్. భవ్య కిషోర్‌ను 9440446102 నంబరులో సంప్రదించవచ్చు. తూర్పుగోదావరి జిల్లా ఇన్‌స్పెక్టర్ ఎన్.వి. భాస్కరరావు (9440446161), కాకినాడ జిల్లా ఇన్‌స్పెక్టర్ డి. వాసు కృష్ణ (8332971041),డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్‌స్పెక్టర్ వై. సతీష్ (9440446163), లను ఖచ్చితంగా సంప్రదించవచ్చు. ఏసీబీ ప్రధాన కార్యాలయం, విజయవాడ ఫోన్ నంబర్లు 0866–2428770, 9440440057.ఈ కార్యక్రమంలో ఏసీబీ ఇన్‌స్పెక్టర్ కె. గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం జిల్లాలో ఎన్నికల సిబ్బంది కేటాయింపులకు తొలి ర్యాండమైజేషన్ పూర్తి

- **రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రక్రియ నిర్వహణ**
- **నామినేషన్ దాఖలు చేసిన రోజు నుంచే అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల పరిగణన**

ప్రజాభూమి ప్రతినిధి–రంపచోడవరం

పోలవరం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బంది కేటాయింపులకు సంబంధించి తొలి ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.దినేష్ కుమార్, పోలవరం జిల్లా ఎన్నికల ఎక్స్పెండిచర్ పరిశీలకులు సల్వం మంగళవారం స్థానిక ఐటీడీఏ లో జిల్లా కలెక్టర్ ఛాంబర్లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఎన్నికల విధులకు సిబ్బందిని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా కేటాయించే లక్ష్యంతో ఈ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి , నలుగురు ఇతర పోలింగ్ అధికారులు కలిపి మొత్తం ఆరుగురు సిబ్బందిని నియమించనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎన్నికల విధుల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని గుర్తించి, మండలాల వారీగా అందుబాటులో ఉన్న సిబ్బంది వివరాలను పరిశీలించి కేటాయింపులు చేపడతామని తెలిపారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పోలింగ్ సిబ్బంది కేటాయింపుల్లో భాగంగా అదనంగా 20 శాతం సిబ్బందిని రిజర్వ్‌గా అందుబాటులో ఉంచనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఏ సిబ్బంది ఏ పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వహించాలనే తుది కేటాయింపులు పోలింగ్‌కు ముందు రోజు కాకుండా, నవంబర్ 2వ తేదీన చేపట్టే డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియలో నిర్ధారించనున్నట్లు వివరించారు. ఎన్నికల విధులకు సంబంధించిన కేటాయింపుల



ప్రక్రియ నిబంధనల ప్రకారం నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలవరం జిల్లాలోని 368 పోలింగ్ కేంద్రాలకు 368 రిటర్నింగ్ అధికారులను ఒక ఏపీఓను అదేవిధంగా నలుగురు ఏపీఓలను ప్రతి పోలింగ్ కేంద్రాలలో నియమించడం జరుగుతుందని అదేవిధంగా కొంత మంది ఎన్నికల సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా రిజర్వుడు సిబ్బంది కూడా అందుబాటులో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని నామినేషన్ దాఖలు చేసిన తేదీ నుంచే పరిగణనలోకి తీసుకుంటామని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు సల్వం తెలిపారు. అభ్యర్థులు ఎన్నికల ప్రచారానికి చేసే ఖర్చుల వివరాలను నిబంధనల ప్రకారం నమోదు చేసుకోవాలని, ఎన్నికల వ్యయానికి సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల వ్యయంపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు.

రాజకీయ ప్రతినిధులు, ఎన్నికల అధికారులు సిబ్బంది, ఓటర్లు స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించే విధంగా తోడ్పాటును అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పి. శ్రీనివాసరావు, కొమ్మిశెట్టి బాలకృష్ణ, కిరణ్, కె. రామకృష్ణ దొర, బొరగ సంకుర్ దొర, జిల్లా రెవెన్యూ అధికారి శివరావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు సత్యనారాయణమూర్తి, ఎస్‌డీసీ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఆర్నాబ్ తుపానుపై అప్రమత్తంగా ఉండాలి

- **జిల్లాలో ఇప్పటివరకు ప్రాణనష్టం లేదు**
- **సాయంత్రం 4 గంటల వరకు 3.15 మి.మీ. సగటు వర్షపాతం నమోదు**
- **అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు యంత్రాలు, సహాయక బృందాలు సిద్ధం**
- **జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్**

ప్రజా భూమి ప్రతినిధి–రంపచోడవరం

ఆర్నాబ్ తుపాను హెచ్చరికల నేపథ్యంలో పోలవరం జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం 4 గంటల నాటికి జిల్లాలో పరిస్థితులు, ముందస్తు చర్యలు, అత్యవసర వనరుల సంసిద్ధతపై సమీక్షించి నివేదిక విడుదల చేశారు. జిల్లాలో సగటున 3.15 మి.మీ. వర్షపాతం నమోదైందని, ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని వెల్లడించారు.జిల్లాలో తుపాను ప్రభావిత గ్రామాలు లేవని, ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాల్సిన అవసరం ఏర్పడలేదని తెలిపారు. రహదారుల దిగ్బంధనాలు, కల్వర్టులకు నష్టం, ఇళ్లకు నష్టం, విద్యుత్ స్తంభాలు దెబ్బతినడం వంటి ఘటనలు ఇప్పటివరకు నమోదు కాలేదన్నారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలు చేపట్టేందుకు అవసరమైన యంత్రాలు, బృందాలను సిద్ధంగా ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. నివేదిక ప్రకారం 17 జేసీబీలు, 11 టిప్పర్లు, 10 పవర్ సాస్ అందుబాటులో ఉన్నాయి.

చెట్ల తొలగింపునకు 13 బృందాలను సిద్ధం చేశారు. అదనంగా 15 పవర్ సాస్ మోహరింపునకు సిద్ధంగా ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా 150 సహాయక శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లాలో 2,505 మంది గర్భిణులు, 2,452 మంది పాలిచ్చే తల్లుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా తక్షణమే స్పందించాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలని కలెక్టర్ కోరారు.

## రాజవొమ్మంగిలో ఎంపీటీసీ పోరు ఖరారు

**11 స్థానాలకు 31 మంది అభ్యర్థులు.. ఉపసంహరణల తర్వాత స్పష్టమైన రాజకీయ చిత్రం**



ప్రజా భూమి ప్రతినిధి–రాజవొమ్మంగి

రాజవొమ్మంగి మండలంలో ఎంపీటీసీ ఎన్నికల పోరు కీలక దశకు చేరింది. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగియడంతో 11 ఎంపీటీసీ స్థానాలకు 31 మంది అభ్యర్థులు బరిలో మిగిలారు. దీంతో ఏ గ్రామంలో ఎవరికి ప్రజాదరణ ఉంది, ఏ పార్టీ అభ్యర్థికి స్థానికంగా అనుకూలత ఉందన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.బరిలో నిలిచిన వారిలో టీడీపీ నుంచి 10 మంది, వైఎస్సార్‌సీపీ నుంచి 11 మంది, జనసేన నుంచి ఐదుగురు ఉన్నారు. మిగిలిన అభ్యర్థులు ఇతర పార్టీలకు చెందినవారు, స్వతంత్రులుగా పోటీలో ఉన్నారు.నామినేషన్ల దశలో కనిపించిన రాజకీయ సమీకరణాలు, ఉపసంహరణల అనంతరం అభ్యర్థుల మధ్య నెలకొన్న పోటీ ఇప్పుడు ఓటర్ల తీర్పుపై ఆసక్తిని పెంచుతోంది. పార్టీ గుర్తు ఒక్కటే విజయాన్ని నిర్ణయించదు.. అభ్యర్థి స్థానికంగా ప్రజలకు ఎంత చేరువగా ఉన్నారు, వారి సమస్యలపై ఎంతవరకు స్పందించారు అన్న అంశాలు కూడా కీలకం కానున్నాయి. చివరకు ఓటరు ఎవరికి పట్టం కడతారన్నది ఎన్నికల ఫలితాల్లో తేలనుంది.

# కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యం

**7 ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో సమన్వయంతో ప్రచారం.. టీడీపీ, జనసేన, బీజేపీ నేతల ప్రకటన**

ప్రజాభూమి, ప్రతినిధి–వి.ఆర్.పురం

వి.ఆర్.పురం మండలంలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా పనిచేస్తామని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు తెలిపారు. మండలంలోని మొత్తం 7 ఎంపీటీసీ స్థానాలతో పాటు జడ్పీటీసీ స్థానంలోనూ కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు స్థానిక సమస్యల పరిష్కారానికి కూటమి



అభ్యర్థులను గెలిపించడం ఎంతో అవసరమన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రతి గ్రామంలోనూ కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తామని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాల్లో ప్రజలను కలిసి కూటమి అభ్యర్థులకు మద్దతు కోరనున్నట్లు తెలిపారు. గతంలో పరిష్కారం కాని స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. కూటమి శ్రేణుల మధ్య ఎలాంటి విభేదాలకు తావులేకుండా అందరూ ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త అభ్యర్థుల విజయాన్ని బాధ్యతగా తీసుకుని ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సూచించారు. గ్రామ స్థాయిలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే కూటమి అభ్యర్థుల విజయాన్ని సునాయాసంగా సాధించవచ్చని ధీమా వ్యక్తం చేశారు.

# అడ్డతీగలలో ఎంపీటీసీ అభ్యర్థుల తుది జాబితా విడుదల

## 11 స్థానాల్లో ప్రధాన పార్టీల అభ్యర్థుల పోటీ.. పలుచోట్ల స్వతంత్రులు

ప్రజా భూమి ప్రతినిధి–అడ్డతీగల

పోలవరం జిల్లా అడ్డతీగల మండలంలోని ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితాను రిటర్నింగ్ అధికారి కె.రమణ వెల్లడించారు. మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాలకు వివిధ రాజకీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నారు.

**ఎంపీటీసీ స్థానాల వారీగా అభ్యర్థుల వివరాలు**

1. అడ్డతీగల–1: జనసేన – చోళ్ల కృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ – చింతపల్లి దుర్గ రఘునాథ్.
2. అడ్డతీగల–2: టీడీపీ – ఎడ్ల శ్రీదేవి, వైఎస్సార్‌సీపీ – రత్నం వడ్లమూరి, కాంగ్రెస్ – దంగేటి సరోజిని.
3. బొడ్లంక: వైఎస్సార్‌సీపీ – నక్క వీర్రాజు (మోహన్), బీజేపీ – కోసూరి సత్యవతి, భారత కమ్యూనిస్టు పార్టీ – తమదాల కృష్ణారెడ్డి.
4. ధాన్యంపాలెం: వైఎస్సార్‌సీపీ – మడకం కామేశ్వరి, టీడీపీ – భాగ్యలక్ష్మి మడకం.
5. వేటమామిడి: టీడీపీ – జార్త వెంకటరమణరెడ్డి, వైఎస్సార్‌సీపీ – కొట్టం నూకరత్నం.
6. డి.రామవరం: టీడీపీ – వంతల సూర్య నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ – పల్లాల జీవన్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థి – మామిడి శ్రీనివాసరెడ్డి.
7. దొరమామిడి: టీడీపీ – గోకురుబోయిన అరుణ, వైఎస్సార్‌సీపీ – పడాల వెంకటరమణ.
8. తిమ్మాపురం: టీడీపీ – కోసూరి హంసలేఖ, వైఎస్సార్‌సీపీ – పప్పుల సీత, స్వతంత్ర అభ్యర్థి – చదల లక్ష్మి.
9. వీరవరం: టీడీపీ – సింగంశెట్టి ఆదిలక్ష్మి, వైఎస్సార్‌సీపీ – పరిషిక లక్ష్మీకాంతం.
10. గొంతువానిపాలెం: టీడీపీ – పాటి సోమరాజు, వైఎస్సార్‌సీపీ – మాడెం గంగోత్రి, స్వతంత్ర అభ్యర్థి – మాడెం రాజులమ్మ.
11. సోమన్నపాలెం: టీడీపీ – చెక్క వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ – కోసూరి శ్రీరాములు, స్వతంత్ర అభ్యర్థి – జాగిరి



అప్పలరాజు.ఎంపీటీసీ అభ్యర్థుల తుది జాబితాను రిటర్నింగ్ అధికారి కె.రమణ ప్రకటించారు. ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలవడంతో మండలంలో ఎన్నికల పోటీ ఆసక్తికరంగా మారనుంది.